
A-PDF Merger DEMO : Purchase from www.A-P



P. S. R. BOOK CENTRE
Q. NO. B1 52
HUDA
BOOK NO. 207
CHANDANAGAR, HYD.

సంధ్యాదేవి మెల్లగా, వయ్యారంగా వస్తోంది. ఆమె ఆలస్యానికి కోపగించినట్లు ఎర్రబారిన ముఖంతో భాస్కరుడు పశ్చిమాద్రిన దాక్కున్నాడు.

మేడపై భాగములో నిల్చున్న శ్రీనివాస్, క్రింది భాగములో నిల్చున్న శారద హృదయాలు ఆనందం, ఉద్వేగం ముప్పిరికొనగా నిరీక్షిస్తున్నారు. ఇద్దరి చూపులు బాట కనిపించినంతవరకు వెళ్ళాయి. కారుజాడ కనిపించలేదు. ఏటినుండి నీళ్ళు తెచ్చే స్త్రీలు, పశువులను మరలించే పశువుల కాపరులు కనిపించారు.

వస్తున్నది విశాల, ఆమె కూతురు రేణు. విశాల శారదకు ప్రాణమిత్రురాలయితే, రేణు శ్రీనివాస్‌కు ప్రాణము. ప్రతి సంవత్సరము సెలవుల్లో రేణు శ్రీనివాస్ ఇంటికి రావటం పరిపాటి. రేణు మూడుసంవత్సరాలనుండి పెద్దమామతో ఢిల్లీలో ఉంటుంది. సెలవులు రాగానే తల్లి, అమ్మమ్మ దగ్గరకి రావటం, ఆ సమయంలో యెండలుపడక శ్రీనివాస్ తల్లితండ్రులతో ఊటీ వెళ్ళటంతో కలుసుకోవటం పడలేదు.

అప్పుడు కౌమార్యదశ. ఇప్పుడు ఇద్దరూ యౌవనంలోకి అడుగుపెట్టారు. నిరీక్షణాలో ఇంత తియ్యదనముంటుందా! అనుకున్నాడు శ్రీనివాస్.

భర్త బలవంతముమీద, పాతికవేలు ఖర్చుచేసి ఊర్లో వ్యవసాయము మొదలుపెట్టారు. పెద్దలు కట్టించిన మేడ బాగుచేయించి, సంవత్సరమునుండి ఉంటున్నారు. పట్టణవాసజీవితం వేగంగా గడిచిపోయేది. పల్లెలో కాలం స్తంభించినట్టు విసుగ్గా ఉంది. అందుకే విశాల వస్తుందంటే ప్రాణంలేచివచ్చినట్టు ఉంది శారదకు.

వేసవిలో దినమంతా ఉక్కగానే ఉంటుంది. సాయంత్రముపూట గాలి, దుమారం రేగుతుంది. ఒకోసారి వడగళ్ళు పడుతున్నాయి. ఒక్కసారి గాలి విజృంభించింది. శారద చీర దగ్గరగా చేసుకుని కొంచెము వెనక్కు జరిగింది.

"సత్తులూ! ఒరేయ్" శారద వెనక్కు తిరిగి పిలిచింది. అప్పుడే బావిదగ్గర స్నానముచేసిన సత్యం ఒళ్లు తుడుచుకుంటూ వచ్చాడు.

"ఏమిటి పెద్దమ్మా?"

"మేడమీద వాసు గాలిలో నిల్చున్నాడు. స్వెటర్ తీసుకెళ్ళి ఇవ్వరా."

"మంచిది పెద్దమ్మా" సత్యం తువాలు భుజాలచుట్టూ కప్పుకుని పైకి వెళ్ళాడు స్వెటర్‌తో.

"ఒరేయ్ అన్నయ్యా!"



"ఓ..." వెనక్కు తిరిగాడు వాసు. శ్రీనివాస్‌ను అందరూ ముద్దుగా వాసు అని పిలుస్తారు.

"ఒరేయ్ ఫూల్! స్వెటర్ యెందుకురా ఈ ఉక్కలో?"

"ఆ మాట పెద్దమ్మ నడగరా" అన్నాడు స్వెటర్ బల్లమీద వేస్తూ గోడదగ్గరున్న మోడాలాగి శ్రీనివాస్‌ను కూర్చోమన్నట్టు సైగచేశాడు. వాసు మోడాపై కూర్చుని సత్యంవంక చూచాడు. చీకు చింతా లేనట్టు హాయిగా ఉంటాడు. ఏ పనికయినా సిద్ధమే. క్రితంరోజు పత్తిబస్తాలు ఇంటికి వచ్చాయి. పెద్దజీతగాడు నాగయ్యనడుము పట్టిందట. గంటలో బస్తాలన్నీ సునాయాసంగా గదిలోకి చేర్చాడు.

"ఒరేయ్! ఇంతంత బరువుపనులు చేస్తావుకదా, విటమిన్లు, టాబ్లెట్లు తీసుకుంటావా?" వాసు ప్రశ్నించాడు. "ఏమిటీ?" మొదట తెల్లబోయాడు. వెంటనే నవ్వాడు పక్కున.

"యెందుకురా ఆ నవ్వు?"

"మరి నీ మాటలకు నవ్వక ఏం చేయమంటావురా? మా జబ్బులను గూర్చి ఆలోచించే తీరిక అమ్మకుండదు. అవి మాకు భయపడి దూరంగానే ఉంటాయి." శ్రీనివాస్ ఆశ్చర్యంగా చూచాడు. తనకు ఒకటి తరువాత రెండుసార్లు తుమ్ములువస్తే తల్లి శారద, అత్త సుశీల కాలు కాలినట్టు తిరిగేవారు.

"నాకు ఆకలివేస్తోందిరా" సత్యం త్వరగా మేడ దిగాడు.

రమణమూర్తి శారదల ముద్దులతనయుడు శ్రీనివాస్. పెళ్ళయి ఆరేళ్ళయినా పిల్లలు పుట్టలేదని, చిన్నీ ఆడబడుచు సుశీలను తమకూతురుగా చూసుకున్నారు. ఆమె మెడిసన్ చదువుతూ, తమ మేడమ్‌తో శారదకు పరీక్షలు చేయించి, కొన్నాళ్లు మందులు ఇప్పించాక శ్రీనివాస్ పుట్టాడు. ఏడుకొండలవాడి తరువాత కనిపించే దైవము సుశీలే శారదకంటికి. సుశీల తన వైద్యప్రావీణ్యమంతా చూపి శ్రీనివాసుకు వైద్యం చేసేది. చిన్నప్పటి నుండీ ఈ విధంగా, ప్రతివిషయములో శ్రద్ధ వహించటముతో శ్రీనివాస్ అతి సుకుమారుడుగానూ, మందులులేనిది జీవించలేనట్టుగానూ మారిపోయాడు. సుశీలత్త వస్తుందంటే అతనికి తగని భయము. ఆమె సూదంటురాయివంటి కళ్లు ఏదో ఓ జబ్బును వెతికిపట్టుకుంటాయి. వర్షం, ఎండా, చలీ అన్నీ హానిచేస్తాయంటుంది సుశీల. ఆలోచిస్తూ క్రిందికి దిగాడు. ఆయాసం వచ్చింది. కొద్దిసేపు మెట్లదగ్గర ఆగి దమ్ముతీసుకుని వంటింట్లోకి వెళ్లాడు.

సత్యం క్రింద బాసింపట్టు వేసుకుని కూర్చున్నాడు. వంటావిడ వేసిన నిమ్మకాయంత గోంగూర పచ్చడి కలిపి ముద్దలుచేసి తింటున్నాడు.

"చారు వంచనా బాబూ!" సుబ్బి అడిగింది.

"ఊఁ!" అన్నాడు తల యెత్తకనే. ఆమె పోసిన



చారులో అన్నంపిసికి రెండు నిమిషాల్లో కంచము ఖాళీ చేశాడు. మరో గుప్పెడన్నం పెట్టుకుని, మజ్జిగ పోసుకున్నాడు. అప్పుడు తలెత్తి చూచాడు సత్యం.

"నువ్వెప్పుడొచ్చావురా అన్నయ్యా!"

"ఇప్పుడే" అన్నాడు. వంటచేసే అరుగుమీద పాయసం, వేపుడుకూరలు, పప్పూ, ఘుమ, ఘుమలాడుతున్నాయి. అవన్నీ అతిథులకు కాబోలు! అనుకున్నాడు.

"అన్నయ్యా! తొమ్మిదిన్నరకు మంచి డ్రామా ఉందిరా. రేడియో పెట్టి నన్ను పిలువు."

"మంచిదిరా."

"వాసూ! నువ్వెక్కడున్నావా? నీకోసము పైకి వెళ్లాను." శారద వచ్చింది.

"సత్తులూ! డ్రామాలు, సినిమాలు రైతులకు కాదురా. పొలందగ్గర నూర్పిడిపనులున్నాయి. కాస్త అక్కడే పడుకుందూ!" అన్నది అజ్ఞాపిస్తున్నట్టు.

"అలాగే పెద్దమ్మా" చెయ్యి కడుక్కుని లేస్తూ.

"కంచములో చెయ్యి కడగొద్దని యెన్నిసార్లుచెప్పినా వినవు. నిన్నని ఏం లాభంలే. అదంతా సరస్వతి పెంపకము" అన్నది విసుగ్గా. సత్యము అవేమీ విననట్టే వెళ్ళిపోయాడు.

"వాసూ! బి. కాంప్లెక్స్ టాబ్లెట్లు వేసుకున్నావా? ఈ పూట ఎవళ్ళు వస్తారని హడావుడిలో నిన్ను అశ్రద్ధ

చేశాను" అన్నది ప్రేమగా. అలాంటప్పుడు ఇరవై మూడేళ్ళ వాసు మూడేళ్ళ కుర్రాడిలా అయిపోయాడు.

"అమ్మా! ఆకలిగా ఉందే."

"మరి నీ రేణుకోసము ఆగవూ?" మురిపెంగా నవ్వింది.

"బండి లేటేమో" తల్లిని తప్పించుకుని బయటి గుమ్మంలోకి వెళ్ళాడు. ప్రకృతి నల్లముసుగు వేసుకున్నట్టు, ఆ ముసుగు పమిటిపై జరీబుటీలున్నట్టు నక్షత్రాలు కనిపించాయి.

"మీ నాన్న రమణమూర్తిగారు పేకాటలో పడిపోయి ఉంటారు. ఆటలో కూర్చుంటే అసలు ఇల్లు గుర్తురాదు." విసుక్కుంటూ కొడుకు వెనుకే వచ్చింది.

"వచ్చారా మనవాళ్ళు?" సిగరెట్టు పారేసి లోపలికి వచ్చాడు రమణమూర్తి. "నేను అనుకుంటూనే వస్తున్నాను. అక్షింతలు వేస్తుంది ఇంటావిడని."

"బండి లేటో ఏమిటో. ఇంకా రాలేదు." శారద జవాబు ఇచ్చింది.

"వాళ్లు వచ్చేవరకు ఆత్మారాముడు ఆగేలా లేడు. వడ్డిస్తావా శారదా?" రమణమూర్తి సరాసరి వాష్ బేసిన్ దగ్గరకు వెళ్ళాడు.

"ఏం మీ స్నేహితుడు మేపలేదూ?"

"ఎక్కడయ్యా ఊరు వెళ్ళింది." అన్నాడు. ఆ ఊరిలో



చెప్పుకోతగిన షావుకార్లు ఇద్దరే; రమణమూర్తి- రామస్వామి. ఇక్కడో ప్రత్యేకత ఉంది. ప్రతిఊళ్ళో ఇద్దరు ధనవంతులు ప్రత్యర్థులుగా ఉంటారు. కాని వీరు ప్రాణస్నేహితులు. ఓ ప్రఖ్యాత కవి అన్నాడు. మజ్జిద్ మందిరము చెయ్యలేని పని మధుశాల చేస్తుందట. అందరినీ కాసేపు కులమతభేదాలు మరిపిస్తుందట. అలాగే వీరిద్దరి స్నేహము పేకాట స్నేహము అంటారు గిట్టనివారు. ఊరి సర్పంచ్ రామస్వామి, వ్యాపారదక్షత కలవాడు రమణమూర్తి. ఒకరికొకరు చేదోడువాదోడుగా ఉంటారు. శారద భర్తను నిందించే సందర్భమొక్కటే- పేకాటనుండి ఆలస్యంగా వచ్చినప్పుడు.

కొడుకునుకూడా పిలిచి వడ్డించసాగింది శారద.

## 2

విశాల ఆలోచనలు కారుతోపాటు ముందుకుసాగుతున్నాయి. ఏనాటిబంధమో శారదది, తనది. బాల్యస్నేహితులన్నది వాస్తవమే కాని, ఆ స్నేహము యింత పటిష్ఠం అవుతుందని యెవరూ అనుకోలేదు. ఇంటివారందరి ఇష్టానికి వ్యతిరేకంగా అందకాడని మేనత్తకొడుకు బావను పెళ్ళిచేసుకుంది విశాల. ఆనందమోహన్ సార్థక నామధేయుడు. అతను వ్యసనలోలుడు. విశాల మంచిగా ఓపికవున్నంతవరకు నచ్చచెప్పింది. వినలేదు. రేణు పుట్టినాక కూడా అతనిలో మార్పువస్తుందని ఆశించింది. ఆస్తి హారతి

కర్పూరంలా హరింపచేస్తూ, తన సుఖం తప్ప ఇతరులను గూర్చి ఆలోచించే పనిలేదని కచ్చితంగాచెప్పాడు. రేసులు, నైట్‌క్లబ్బులు నడపడంతో అడపాదడపా పోలీసులు ఇల్లు రైడ్ చేసేవారు. శారీరకసంబంధం ఏనాడో తెగిపోయింది. ఆ పరిస్థితులలో విడాకులిచ్చి, గుట్టుగా పిల్లను పెంచుకుందామనుకుంటే - చుట్టూవున్న సంఘముగూర్చి భయపడింది. రేణు ఆడపిల్ల. మొగుడు వదిలినదాని కూతురు అంటూ అందరూ అవహేళనచేస్తారేమోనన్న బాధ. కాని అతనితో నరకం యెలా భరించాలో తెలియటలేదు. కొన్నిసార్లు బాగా డబ్బున్న పెద్దమనుష్యుల్ని ఇంటికి తెచ్చి, వాళ్ళతో స్వేచ్ఛగా తిరిగినంతమాత్రాన పాతివ్రత్యానికి భంగము కలుగదు అన్నట్టు మాట్లాడేవాడు.

విశాల పరిస్థితులువివరిస్తూ శారదకు ఉత్తరం రాసింది. శారద రమణమూర్తి వెళ్ళి విడాకులకు దరఖాస్తు పెట్టించారు ఖర్చంతా తనే భరించాడు మూర్తి. "శారదా! నా రేణుభవిష్యత్తు ఏమిటే..." విశాలకన్నీటితో అడిగింది, కోర్టుద్వారా విడాకులు పొందిన రోజు. "రేణులాంటి బంగారుతల్లికి ఉజ్జ్వలమైన భవిష్యత్తే ఉంటుంది. రేణు నా కోడలు, మా వాసుకు భార్య సరేనా?" స్నేహితురాలికన్నీరు ఒత్తింది. రమణమూర్తికూడా ధైర్యం చెప్పాడు. అప్పుడు రేణుకు ఏడేళ్ళూ, వాసుకు పదకొండేళ్ళు. రేణు తండ్రిపోలిక. చాలా అందకత్తె. శారద మాట తప్పక ప్రతీసెలవులకు రేణును పిలిపించుకొని, మేనకోడలులా చూచేది.



విశాల తండ్రిపోవటంతో పొలాలు కౌలుకిచ్చి, అందరూ విశాల పెద్దన్న ఆనందరావు దగ్గరకు వెళ్ళిపోయారు, మూడుసంవత్సరాల క్రితం. ప్రతి సెలవులకు, హైద్రాబాద్ వచ్చి, గోపాలపురము వెళ్ళాలని అనుకుంటే కుదరనే లేదు. ఒకసారి వదినకు జబ్బు, రెండోసారి రేణు తోటివారితో కలిసి కాశ్మీర్ వెళ్ళింది. మూడోసంవత్సరం విశాలకే ఒంట్లో బాగాలేదు.

"అమ్మా!"

రేణు పిలుపుకు ఉలికిపడింది విశాల. ఏమిటన్నట్టు చూచింది.

"ఈ పల్లెటూర్లో ఏం తోస్తుంది?"

"ఊరెళ్ళాక నువ్వూ, శ్రీనివాస్ మాటల్లోపడితే మనుష్యుల్ని గుర్తుంచుకుంటారా?"

"ఛో, నువ్వు మరీను" అన్నది నవ్వుతూ. ఆమెకళ్ళ ముందు సన్నగా, పొడుగ్గా ఉన్న యువకుడు మెదిలి మాయము అయ్యాడు.

"వాసు ఊళ్ళో ఏం ఉద్యోగము చేస్తాడమ్మా?"

"నాకేం తెలుసు? వెళ్ళి అడుగు" అన్నది విశాల.

"ఆంటీ ఓసారిఉత్తరంలో రాయలేదు వాసును ఐ. ఏ. ఎస్.కు పంపుతానని!"

"ఉష్..." డ్రైవరువంక చూపింది. "వాళ్ళకేం తక్కువ? వాసు ఒక్కగానొక్క పిల్లవాడు."

"ఏమో... వాసు స్టేషన్‌కు రాకూడదూ?"

"వచ్చేవారేనండీ! నేను బయలుదేరేటప్పుడు మబ్బులు పట్టాయి. వర్షం వస్తుందేమోనని అమ్మగారి భయము" డ్రైవరు జవాబు చెప్పాడు.

"ఏం వర్షం వస్తే? మీ చిన్నయ్య మొలకెత్తుతాడా?" నవ్వింది రేణు. తన చిన్నప్పటి సంఘటన కళ్ళ ముందు మెదిలింది- అప్పుడు రమణమూర్తి హైద్రాబాద్‌లో వుండేవారు. పెద్దవారంతా బజారుకెళ్లారు. వాసు రేణు క్యారమ్స్ ఆడుకుంటున్నారు. వర్షం వచ్చింది. రేణుకు వర్షంలో తడుస్తూ, గంతులు వెయ్యటం మహాసరదా. గంతులువేస్తూ వెళ్ళింది వర్షంలోకి.

"రా, వాసూ! నువ్వూ ఆడుకుందువుగాని."

"అమ్మో! జలుబుచేస్తుంది."

"ఏం చెయ్యదు. నేను మా ఊళ్ళో యెప్పుడూ ఆడుకుంటాను" అన్నది.

"ఉహూఁ! అమ్మ తిడుతుంది."

"ఛ, ఫో, నీకేం రాదు" తొమ్మిదేళ్ళ రేణు ఈసడింపు వాసును సవాలుచేసింది. ఉక్రోషంగా వచ్చి చేరాడు. అంతే యిద్దరూ సర్వం మరిచిపోయి ఆడారు. "వాసూ!" గొడుగు కార్లోంచి బయటికి పెట్టి, దిగుతున్న శారదను చూచి ఇద్దరూ ఉలిక్కిపడ్డారు. వెంటనే లోపలికి పరుగులు పెట్టారు.



శారద చేసిన హడావుడి ఇంతా అంతా కాదు. వాసు హడలిపోయాడు.

"రేణుయే- పిలిచింది" అన్నాడు.

"నువ్వు మరోసారి వర్షంలో తడిస్తే తన్ని తగిలేస్తాను" రేణును బెదిరించి, కొడుకు బట్టలువిప్పి వళ్ళు తుడిచి, పొగవేసింది. పసుపు మాడుమీంద అద్దింది. అది సరిపోదని డాక్టర్‌కు ఫోన్ చేసింది.

"ఏమిటే శారదా! నీ చాదస్తం?" అన్నయ్యా పిల్లలూ, రేణూ రోజూ తడుస్తూనే వుంటారు వర్షాకాలంలో! విశాల తేలికగా కొట్టిపారేసింది.

"నీకు తెలియదే వాళ్ళంతా అలవాటుపడ్డారు."

"వాసునూ అలవాటుపడనియ్యవే. ప్రకృతినుండి కాపాడడం మనతరమా?"

"ఊఁ!" ఆ ప్రసంగము ఇష్టంలేనట్టు, లేచివెళ్ళిపోయింది. రేణు గౌను మార్చుకుని తల్లిదగ్గరకు తలతుడవమని వచ్చింది.

ఇప్పటికీ కొన్నివిషయాలు అర్థంకాలేదు. వాసు స్నానము చేస్తుంటే కిటికీలు, తలుపులు గట్టిగా మూసి, గాలి జొరకుండా చేస్తుంది. స్నానముచేసే నీళ్ళల్లో డెటాల్ వేస్తుంది. సుశీలవుంటే మరీ హడావుడిచేస్తారు. ఆ వాతావరణము తమాషాగా అనిపించేది రేణుకు. కొంచెము ఎక్కువ తిన్నా దినమంతా హైరాన పడిపోయేది శారద.

"అజీర్తి చేస్తుందో ఏమో?"

కాస్త తక్కువ తింటే, దిగులుగా కొడుకుచుట్టూ తిరిగేది. ఏదో టానిక్కులు త్రాగించేది. సుశీలను పిలిపించి ఓపికగా, ఆ రోజు వాసు ఏమేమి చేశాడో చెప్పేది.

"అలా గెంతనియ్యకు వదినా! అలసట వస్తుంది. స్లైయిట్ వాక్‌కు తీసుకుపోవాలి." ఆవిడ చెప్పేది.

ఆటలాపి చిత్రంగా చూచేది రేణు. తనూ, శ్యామయ్యకొడుకులూ, కూతుళ్ళూ యెలా గెంతేవారని. వర్షంను మింగేద్దామన్నంత కోపము వచ్చేది.

గంతు "రేణూ!"

"ఆఁ! ఏమిటమ్మా?" అన్నది గతస్మృతులనుండి తేరుకుని.

"ఇంకా చిన్నపిల్లవు కాదు. జాగ్రత్తగా మాట్లాడాలమ్మా" గుసగుసగా చెప్పింది. "శారద తకు యెంతో రుణపడ్డాము."

"అలాగే" అన్నది తల్లి భయముచూచి నవ్వుతూ.

"పాడుబండి, రెండుగంటలు లేటు. అత్తయ్య ఎంత యెదురుచూస్తుందో" నొచ్చుకుంది విశాల. కారు తిన్నగా వచ్చి రమణమూర్తిఇంటిముం దాగింది. తలుపుతీసుకుని దిగుతుండగానే, శారద వచ్చింది.

"ఓయమ్మో! రేణుయేనా? బాబుకంటే పొడవయింది" ఆప్యాయంగా రేణుభుజాలు తట్టింది.



"ప్రయాణము కులాసాగా జరిగిందా అమ్మాయ్?" రమణమూర్తి చేతులుతుడుచుకుంటూ వచ్చాడు.

"నమస్తే" జవాబుగా చేతులు జోడించింది రేణు.

"ఏం ప్రయాణమో అన్నయ్యా. స్టేషన్ అవుటర్ సిగ్నల్‌దగ్గర రెండుగంటలాగింది బండి. విసుగువచ్చిందనుకో" విశాల జవాబిచ్చింది.

"నేను అనుకుంటూనే ఉన్నాను. ఇది బండి మహాత్యమేనని. ఒరేయ్ సత్తులూ."

"సత్తుల్ని పొలముపంపావుకదే."

"అవునండీ! డ్రైవరూ ఆ సామాన్లు లోపలపెట్టరండే" లోపలికి దారితీసింది శారద. రేణు ఆశ్చర్యంగా చూచింది.

"ఆంటీ! పల్లెలోకూడా ఇంత మంచిఇళ్ళుంటాయా? ఐ వండర్!"

"మనము కట్టుకోవటంలో ఉంటుందమ్మా. స్నానము చేస్తావా, కాసేపు విశ్రాంతి తీసుకుంటావా?"

"ఏదో చేద్దాం. మరి వాసు కనిపించడేం?"

"అరగంట అవుతుందేమో పైకి వెళ్లాడు. రేపు ఉదయం మాట్లాడుకోవచ్చులే."

"సికొడుకు భలేవాడు, ఆంటీ! బుజ్జాయిలా అప్పుడే నిదురేమిటి? నేను వెళ్ళి లేపనా?"

"వద్దు. రేణూ! వాడికి నిదురమాత్ర యిచ్చాను."

"వ్హాట్ !" రేణు వొగిరిపడింది.

"ప్రొద్దుటినుండి ఒకటే ఎక్సైట్ మెంట్. నాల్గు సార్లు క్రిందికి పైకి తిరిగాడు. అలసిపోయాడు. ఇందాక భోజనానికి కూర్చున్నప్పుడు ఒకటే చెమట పట్టింది. అందుకే పాలు యిచ్చి, పడుకోబెట్టాను."

"ఏమిటీ? పాలుయిచ్చి పడుకోబెట్టావా !" రేణు ఫక్కున నవ్వింది.

"రేణూ !" విశాలకంఠము తీక్ష్ణంగా ఉంది.

"మరేమిటమ్మా! అమ్మ!" ఇంకా నవ్వుతూనే ఉంది.

రేణుభావం అర్థంఅయినట్టు రమణమూర్తికూడా నవ్వాడు.

"నీ పొగరు నేను అణుస్తానుండు" నవ్వుతూ శారద రేణుచెవి పట్టుకుంది.

"ఆంటీ! వదిలేయి. ఇక నవ్వనుగా" బుంగమూతి పెట్టుకుంది రేణు.

"బి. ఏ. పరీక్ష రాసినా నీ అల్లరి తగ్గలేదు" సంబరంగా నవ్వింది శారద.

"బి. ఏ. పరీక్ష రాసినా మీ అబ్బాయికి ముద్దుచెయ్యటంలేదేం! ఏం మామయ్యా ?"

"నువ్వు చెప్పింది అక్షరాలా నిజము తల్లీ !"

"చూడవే విశాలా! రేపు మామ, కోడలు ఏకమయి నన్ను కాల్చుకుతినేలా వున్నారు."



"నీ కోడలికి త్వరగా ఏదో ఒకటి పెట్టకపోతే అది నిజంగా మనల్ని కాల్చుకు తింటుందే."

అందరూ నవ్వుకున్నారు. స్నానాలు, భోజనాలు ముగిశాయి. రేణుకేదో అసంతృప్తిగా ఉంది. మెల్లగా మేడ యెక్కింది. వెతుక్కోకుండానే వాసుగది కనిపించింది. డిమ్ లైటుకాంతిలో నిశ్చింతగా నిదురపోతున్నాడు. వెళ్ళి భుజాలు పట్టి లేపి 'నేను వచ్చా'నని చెబుదాం అనుకుంది. కాని శారదచేసే హడావుడి గుర్తుకువచ్చి ఊరుకుంది. తను మూడేళ్ళక్రితం చూచినప్పుడెలాఉన్నాడో ఇప్పుడూ అలాగే ఉన్నాడు. కాస్త నీడపట్టునే ఉండటంమూలాన వళ్ళుచేసి, ఛాయ తేలాడు.

రేణు మెల్లగా అతని నుదురు తాకింది. మామయ్య చిన్నకొడుకు బుజ్జాయిని తాకినట్టే అనిపించింది. నెమ్మదిగా బయటకు వచ్చింది.

## 3

రేణు లేచి హార్లిక్స్ త్రాగింది. బద్ధకస్థులంటే ఆ పిల్లకు చికాకు. ఢిల్లీలో అయిదింటికే లేచి మామయ్యతో వాక్ కు వెళ్ళివచ్చేది. తన అన్నపిల్లలపట్ల యెక్కడ ఆకర్షణ పెంచుకుంటుందోనని విశాలభయము. ఆమెకు వదినసంగతి పూర్తిగా తెలుసు. వాళ్ళందరినీ అన్న, అక్క అనే పిలిపించేది. ఉత్సాహంగా ఉండే రేణు అంటే అతనికి ప్రత్యేకమయిన అభిమానము.

"నీళ్లు కాగాయి. స్నానము చేస్తావా రేణూ?"

"ఐ వండర్! ఈ వేసవిలో వేడినీళ్ళేమిటి ఆంటీ! రాత్రి అంటే అలసి వచ్చాము.

"నీకు తెలియదే. ఇక్కడ బావిలో నీరు ఆకులు చెత్తాపడి క్రిములు, కీటకాలు పుట్టుకొస్తాయి. నీరు చల్లారిన తరువాత చెయ్యమ్మా."

"అయితే మామయ్య చెప్పినట్టు తాజాగాలి, స్వచ్ఛమైన నీరు, కల్తీలేని ఆహారము దొరకవన్నమాట." కళ్ళు తిప్పుతూ అడిగింది. అబ్బా! యెంత అందమైన కనుదోయి వాసు అదృష్టవంతుడు." అనుకుంది శారద.

"ఆంటీ! ఇక్కడ ఏమయినా ఆటలు ఆడొచ్చా!"

"పెరట్లో ఖాళీ స్థలం ఉందికదా! అక్కడ షటిల్ కాక్ ఆడుకోండి."

"అయితే ఆ స్థలం చూస్తాను." పరుగున పెరట్లోకి పోబోయింది. అదే సమయాన పాలచెంబు పట్టుకుని లోపలకు వస్తున్నాడు సత్యం. రేణు అవతలివైపునుండి మనిషి వస్తాడని ఆశించలేదు. ఫలితం, అతనికి డాష్ ఇచ్చింది. "అయ్యో!" అన్న సత్యం కేకతో పాటే, అతని చేతిలోని పాలచెంబు ధన్‌మంది.

రేణుకళ్లు ఆశ్చర్యంతో పెద్దవయ్యాయి. పొడవు, పొడవుకు తగ్గ లావు, అన్నింటినీ మించిన ఒత్తయిన జుట్టు, కట్ బనియన్‌తో పంచె యెగ చెక్కిన యువకుడు రేణు



హృదయాన్ని మీటనొక్కాడు. సత్యం అదే స్థితిలో ఉన్నాడు. యెవరీ అపరంజి బొమ్మ అనుకున్నాడు.

"అయ్యయ్యో! నీకీ మధ్య పొగరెక్కిందిరా. ...త్రిగా ఒళ్ళు తెలియటం లేదు. వాసుకిచ్చే పాలన్నీ నేలపాలు చేశావు." శారదమ్మ వచ్చి హూంకరించింది. పాలు నేలపాలయ్యాయనే బాధకంటె సత్యం రేణును చూచిన చూపులు ఆమెకు కోపం తెప్పించాయి. అతనేం మాట్లాడక గుడ్డతీసుకుని పాలుతుడవ సాగేడు.

"కాస్త ఒళ్ళు దగ్గరుంచుకో." శారదమ్మ తిట్లు విన్నది రేణు.

"నాకరుకు యెంత ఠీవినిచ్చాడా భగవంతుడు?" అనుకుని పెరట్లోకి వెళ్ళింది. శారద వెనుకే వెళ్ళింది.

"ఇక్కడ శుభ్రం చేయించుతాను. మీ మామయ్యకు ఇష్టమే. ఆడదామంటూ నన్ను రాపాడుతారు." శారదచెప్పే మాటలే వినిపించటంలేదు రేణుకు.

"ఆంటీ! బాబుకు వేరేపాలు తెప్పిస్తావా?"

"అవునే. ప్రత్యేకంగా ఆవును కొన్నాను. దాన్నిక్కడే కట్టేస్తాను. ఆ సత్యంగాడు, కుళ్ళుమోతు వెధవ." రేణు తిరిగి చూచింది.

"మీ మామయ్య లేచినట్టున్నారు. కాఫీ ఇచ్చి వస్తాను."

"మామయ్యకేం అలసట? యెనిమిదిన్నరకు లేస్తారు."

"అలసటకాదే తల్లీ. పారాయణం. రాత్రంతా పేకాట. ఈ సంసారం నీ చేతులలో పెట్టి నిశ్చింతగా ఉంటాను. నాజూకయిన కొడుకు, పారాయణం అలవడ్డ తండ్రి- యెలా దిద్దుకుంటావో."

"శారదా!"

"అదుగో కేకలు. మీరొచ్చారని తొందరగా లేచా రింకా." అనుకుంటూ వెళ్ళిపోయింది.

రేణు అటుతిరిగేసరికి అవును విప్పి, కూ(రాడితో) ఏమో చెపుతున్న సత్యం కనిపించాడు.

"ఏయ్..."

"నన్నేనాండీ?"

"నిన్నే. పారతీసుకురా" అన్నది.

అతను పారతీసుకువచ్చాడు. చెదిరిన జుట్టుతో, నలిగిన బట్టలతో యెంతో అందంగా కనిపించింది రేణు.

"ఏమిటలా చూస్తున్నావ్?"

"ఏంలేదు" అన్నాడు. "గడ్డి చెక్కాలా?"

"అవును. ఇలా-" యెక్కడినుండి యెక్కడివరకు చెక్కాలో చెప్పింది. గబగబ చెక్కుతున్న సత్యానికి ఆమె పాదాలు కనిపించాయి.

"భగవంతుడు కొందరిని యెందుకో ప్రత్యేకమైన శ్రద్ధతో చేస్తాడు" అనుకోబోయి, పైకి అనేసి, నాలుక కరుచుకున్నాడు.



"ఏయ్, ఏమన్నావు? పళ్ళు జాగ్రత్త! ఈడియెట్ రోగ్, నాన్‌సెన్స్" విసుక్కుంది. సత్యం తలెత్తిచూచాడు.

"నిన్నేమీ అనలేదుగాని చెయ్యరా పని" అన్నది. అతను యెందుకో నవ్వబోయి ఆపుకున్నాడు.

"హాయ్-రేణూ!"

"రేణు వెనక్కు తిరిగింది. వాసు కనిపించాడు. ఆనందంగా వెళ్ళి అతని చేతులు పట్టుకుంది.

"హాయ్-వాసూ!" అన్నది. చిరకాలం తరువాత కలుసుకున్న మిత్రులు మాటలు కరువయినట్లు నిల్చున్నారు. రేణు ఏవేవో సుందరస్వప్నాలు చూడసాగింది.

"లోపలికి వెడదాం రా, రేణూ! యెండదెబ్బకొడితే కష్టం."

రేణు సుందరస్వప్నం కూలిపోయినట్లు అన్పించింది. తలతిప్పి చూచింది. తను చూపించిన స్థలంలో సగంచెక్కాడు. ఒళ్ళు చెమటలు కక్కుతుంది.

"ఉండు వాసూ! షటల్ కాక్ కోసము నేల బాగు చేయిస్తున్నాను. ఏయ్ అబ్బాయ్! అక్కడ గడ్డి యింకా ఉంది."

"గడ్డి కాదండీ, ఏదో పిచ్చిమొక్క వేళ్ళు బలంగా నాటుకుపోయాయి. త్రొవ్వేస్తాను" అన్నాడు చెమటలు తుడ్చుకుంటూ.

"ఒరేయ్ సత్తూ!" వాసు అరిచాడు. అతను ఏం చెప్పొద్దన్నట్లు వారించాడు కళ్ళతోనే.

"వాసూ! మీరు సత్తూ అంటారుగాని, మనిషి ఉక్కు-కడ్డీ. పని బంగారము" అన్నది, ఉత్సాహంగా. "ఇదిగో అబ్బాయ్ పనిపూర్తిచేసి నన్ను పిలువు."

సత్యం పార పట్టుకునే ఆమెవంక చూచాడు. ఆ చూపులలోని ఆరాధన ఆమెకేం కొత్తకాదు. కాలేజ్ కుర్రాళ్ళు చాలాసార్లు చూచారు, కాని యితని చూపులో మనుష్యుల్ని ఆకట్టుకునే ప్రత్యేకమైన ఆకర్షణ ఉంది. ఎంత ఆకర్షణ అయినా నౌకరు నౌకరే! రేణుకు చప్రునకోపం వచ్చేసింది.

"ఏమి టలా గుడ్లు మిటకరిస్తావ్? ఫూల్!" ఇంకా ఏమో అనబోయింది. వెనుకనుండివచ్చి చటుక్కున ఆమె నోరుమూశాడు వాసు.

"రేణూ! సత్యం మెవరనుకున్నావు?"

అతనిచేయి తీసివేసింది. వాసును, సత్యాన్ని మార్చి చూసింది.

"మీ నౌకరు కాదా?"

"ఓ! రేణూ! అతను మా పిన్నికొడుకు."

"ఆఁ! అయితే అతను నీకు అన్ననా?"

"చిన్న సవరణ. వాడు అన్నకాదు, నాకుతమ్ముడు."

"మరి నౌకరులా..." ఆగిపోయింది.

"నీకు వాడు నౌకర్లా కనిపించాడా? వాడు బి. ఏ. పాసయి, ఉద్యోగాన్వేషణలో ఉన్నాడు. అది దొరికేవరకు మా వ్యవసాయము చూడమన్నారు నాన్న."



"వ్హాట్! బి. ఏ. పాసయ్యాడా? మైగాడ్! అతనికి ఇంగ్లీషు రాదనుకుని-" రేణు మాట్లాడలేకపోయింది.

"తిట్టావా?"

"ఇంకా నెమ్మదిగా అడుగుతావేం? ఒట్టి బుద్ధావతారం. జవాబు చెప్పడేం?" రేణుకు చికాకుగా ఉంది. అతను ఏదో పోజుపెట్టి తనను దోషిలా నిలబెట్టాడు. ఏం మనిషి!

"సత్తూ...." వాసు కేక వేశాడు.

"వస్తున్నాను...." పార దూరంగా పెట్టి వచ్చాడు.

"ఒరేయ్! ఏమిట్రా నీ పొగరు! రేణుకు పనివాడివనే భ్రమ కల్గించావెందుకు?"

"నేనా? వాసును, రేణును మార్చి మార్చిచూశాడు సత్యం.

"అతను కల్గించాడని అన్నానా వాసూ! నేనే అలా భ్రమపడ్డాను. క్షమించండి." అన్నది బాధగా.

"పరవాలేదు." తేలికగా తీసుకున్నాడు సత్యం.

"మీలాంటి వారు ఈ ప్రపంచములో యెలా బ్రతుకుతారండీ. ఇలా బుద్ధావతారంలా ఉంటే అందరూ ఆటలు పట్టించరూ!"

"ఫరవా లేదండీ. మా అన్నయ్యలాంటివారికి నౌకరుగా ఉంటే నష్టం ఏంలేదు. మీలాంటి వారు ఆటలు పట్టించినా ఆనందంగా భరించవచ్చు."

సత్యంమాట పూర్తి కాకపూర్వమే శారద వచ్చింది అక్కడకు.

"వాసూ! ప్రొటినెక్స్ త్రాగవుర్రా. రావే రేణూ ఫలహారము చేద్దువుగాని."

"ఒరేయ్ సత్తూ! నీవింకా ఇక్కడే ఉన్నావా. నీకేదో రిపేర్ వచ్చిందట."

"వీరు నేల చదును చెయ్యమంటే–" రేణువంక చూసి గబ, గబ వెళ్ళిపోయాడు.

"ఈరోజునుంచు వాడు మాతోపాటు ఫలహారము చేస్తా వాడు కదమ్మా." గారాలు పోయాడు వాసు.

"వాసూ! నీకు ఏం తెలియదు. వాడు నీ అ నూచుకునే పని అశ్రద్ధ చేస్తున్నాడు. ప్రొద్దునే చెంబు పాలు నేలపాలు చేశాడు" అన్నది తీక్ష్ణంగా.

"పద రేణూ!" వాసు రేణుచేయిపట్టుకుని ముందుకు నడిచాడు. వాళ్ళిద్దరూ అలా వెళుతుంటే శారదమ్మ కళ్ళి చేసుకుని చూచింది.

డెటాల్ వేసిన నీళ్ళు బక్కెట్ నిండా ఉన్నాయి గుమ్మము దగ్గర. అయోమయంగా చూచింది.

"ఇవెందుకు?"

"యెందుకేమిటే నెర్రిముఖమా? మీరిందా నిల్చున్నచోటు వాడకంలో లేదు. యెన్ని క్రిమి కీటకాలు ఉన్నాయో!" శారద జవాబు ఇచ్చింది.



"మైగాడ్! అత్తగారూ! ఆరోగ్య సూత్రాలు అంటూ ఓ కథ రాస్తాను." అన్నది రేణు కాళ్ళుకడుక్కుంటూ.

"ఆపనేదో త్వరగా చెయ్యమ్మా." అన్నాడు రమణమూర్తి.

అందరూ ఫలహారము చేశారు. శారద, విశాల కబుర్లు యెంతకూ తెమలటం లేదు. వాసుకు యెందుకో అసంతృప్తిగా ఉంది. తల్లి తనను మరిచిపోయిందేమో, అనుకో సాగేడు. రేణు స్నానముచేసి వచ్చింది.

"వాసూ! అలా పైకి వెళ్ళి కబుర్లు చెప్పుకుందాము పద," అన్నది. వాసు ఆమెను అనుసరించాడు. పైకి వెళ్లాక అతనామె కెదురు సోఫాలో కూర్చున్నాడు.

"వాసూ!" రేణుకు యెన్నో చెప్పాలని ఉంది. అతన్ని గూర్చి తన ఆలోచనలను యెలా పరుగులెత్తేవో, తయని ఊహాలు యెలా పరవళ్ళు త్రొక్కేవో చెప్పాలని ఉంది. కాని మాట పైకి రాలేదు.

"పిలిచావా రేణూ?"

"ఊఁ!"

"ఢిల్లీ బాగుందా, మా ఊరు బాగుంటుందా?"

రేణు అతన్ని చిత్రంగా చూచింది. తమిద్దరి మధ్య జరిగే సంభాషణ ఇంత పొడిగా, జీవరహితంగా ఉంటుందా!

"వాసూ! నన్ను గురించి యెప్పుడయినా ఆలోచించే వాడివా?"

"నేను మరిచి పోదామన్నా అమ్మ మరువనిస్తుం దేమిటి?" ఆ జవాబు రేణుకు నచ్చలేదు. అమ్మకోసం తనను ప్రేమిస్తాడా?

"అది కాదు, వాసూ!" యెలా అడగాలో తెలియ లేదు. 'ఉండు. ఇప్పుడే వస్తాను.' వాసు పరుగుపెట్టినట్లు వెళ్ళాడు గదిలోకి. రేణు కుతూహలంగా వెళ్ళింది, వెనుకాలే. బాత్‌రూమ్ ముందున్న తూకపు యంత్రముపై నిల్చున్నాడు వాసు, తన బరువు యెదురుగా ఉన్న చార్ట్‌పై నోట్ చేశాడు.

"ఏమిటి వాసూ?"

"ప్రతి సోమవారము నా బరువు తూచాలి. మరిచి పోయాను. సాయంత్రం సుశీలత్త వచ్చిందంటే, ఇక అమ్మ ప్రాణాలు తీస్తుంది." అన్నాడు.

"అదేం? నీకు జబ్బుగా ఉందా?"

"జబ్బేం లేదు. అత్త డాక్టరు కదా! కాస్త శ్రద్ధ యెక్కువ." అన్నాడు.

"శ్రద్ధా!" రేణుకు కంపరంగా ఉంది. "నాకిలాంటి శ్రద్ధ అంటే ఎలర్జీ వాసూ!"

"జలసీగా ఉందా?" వాసు గర్వంగా నవ్వాడు.

వారి మాటల్లోనే శారదమ్మ పైకి వచ్చింది.



"ఫలహారము తరువాత తీసుకునే టానిక్కు తీసుకున్నావా వాసూ?"

"లేదమ్మా." దోషిలా, తలవంచాడు.

"ఇదమ్మా వరస. ఒక్కపూట అశ్రద్ధచేస్తే కంతము మీదికి తెస్తాడు" టానిక్ తెచ్చి ఇచ్చింది. "కేరమ్స్ ఆడుకోండి" అన్నది.

"ఆంటీ! కారమ్స్ ఆడితే మీ అబ్బాయి అలసి పోడూ?"

"బావుందే, వెళ్ళొస్తాము!" నవ్వి ఆవిడ వెళ్ళిపోయింది. ఆ వాతావరణము రేణుకు విచిత్రంగా, అసహజంగా కనిపించింది. అన్యమనస్కంగా కేరమ్స్ ఆడసాగింది. ఆమెదృష్టి స్ట్రయికర్‌ను గురిచూస్తున్న వాసు వేళ్ళపైనే ఉండిపోయింది. అవి అతి నాజూకుగా, మృదువుగా ఉన్నాయి. అతన్ని ఆపాదమస్తకము పరికించింది. అతి మృదువుగా ముట్టుకుంటే కందిపోతుందేమో అన్నట్లుంది అతని శరీరము.

R. BOOK CENTRE
NO. 52
HUDA
BOOK NO

"రేణూ! సాయంత్రము మాతోటకెళ్దామా?"

"ఊహూఁ!" అన్నది.

"అదేమిటి? ఒంట్లో బావుండలేదా?" ఆత్రంగా అడిగాడు.

"ఏంలేదు. కాస్త తలనొప్పి" అన్నది, కళ్లుమూసుకు. ఆరోగ్యంగా, బలంగా, మిసమిసలాడుతూ ఉన్న వ్యక్తి తెల్లని పళ్ళతో, నల్లని జుట్టుతో, కాస్త మొరటుగా వురు

సత్యం నింపుకున్న ఆకారం కళ్ళముందు మెదిలి మాయము అయింది.

"ఏమిటే రేణూ?" ఖంగారుగా వచ్చింది శారద.

"బడలిక కావచ్చులేవే" విశాల అన్నది, కా గర్వంగా, ఆనందంగా. తనకు లభించని ఆదరాభిమానాలు అత్తవారింట తన కూతురికి లభిస్తున్నాయి. యింతకంటే ఏం కావాలి?

రేణు విసుగ్గా కళ్ళు విప్పింది. ఆదుర్దాగా చూస్తున్న శారదమ్మను చూస్తే జాలివేసింది.

"ఏం లేదు ఆంటీ! మీ కొడుకు ఇంతపిరికి వాడేమిటి? అలసటగా ఉంది అన్నాను" అన్నది లేచి నవ్వుతూ.

"మాత్ర వేసుకుంటావా?"

"నాకీ మాత్రలు, మందులు అలవాటులేవు, ఆంటీ! ఒకగంట పడుకుంటే మామూలుగా అవుతుంది" అన్నది భయపడుతూ.

"ఓయమ్మో! నీ కోడలికి జ్వరంవస్తే మాకు పరీక్షా సమయమే శారదా! మందు మింగుతుందా?" విశాల గారాబంగా కూతురిబుగ్గలు పుణికింది.

"మరిక లసన రెస్టు తీసుకోనివ్వు." అందరినీ బయటికి పంపి తలుపులు చేరవేసింది శారద. హమ్మయ్య అనుకుంది రేణు. ఆమె పడకను అంటిపెట్టుకుని ఉండాలంటే పెద్ద పనిష్మెంట్. రేణును చూస్తుంటే గలగలపారే సెలయేరు-



చెంగున దూకే లేడికూనలు గుర్తుకువస్తాయి. కళ్ళుమూసుకుంది.

"భగవంతుడు కొందరిని ప్రత్యేకమైన శ్రద్ధతో మలుస్తాడు" కళ్ళు విప్పింది. ఎవరూ లేరు. బలవంతంగా కళ్ళుమూసుకుంది. ఆమె కళ్ళముందు ఏవేవో దృశ్యాలు కదలసాగేయి.

## 4

రామస్వామిపొలందున్ని వచ్చి, ట్రాక్టర్ షెడ్‌లో పెట్టివచ్చాడు సత్యం. ఆకలి దంచుతుంది. కాని యింటికి వెళ్ళాలని అనిపించటంలేదు అంతస్థు మరిచిపోయి అందాల భామ వెంట పరుగెత్తే మనసు- అంతస్థు గుర్తుకుతెచ్చుకుని అనుక్షణం అవహేళనచేసే పెత్తల్లి అతన్ని ఇంటికి పోవద్దని హెచ్చరించినట్లు అనిపించాయి. బావిలోకిదిగే ఓపిక లేక, ఇంజన్ నీరుపడే హౌసులో స్నానముచేసివచ్చి గుడిసెలో దూరాడు. వర్షాకాలంలో ఎండాకాలంలో రక్షణకోసం వేసుకున్న పాక అది దాంట్లో గడ్డిపరుచుకుని, దానిపై జంపఖాన, దిండు వేసుకున్నాడు.

సత్యంతల్లి సరస్వతి కార్యవాది. పనిని ప్రేమించే వ్యక్తి. అందుకే చిన్నప్పుడు శారదకు, సరస్వతికి నిమిషము పడేదికాదు. సరస్వతికి నలుగురు పిల్లలు. వారిని అజాగ్రత్తగా చూస్తుంది అనేది శారద. పిల్లలు ప్రకృతికిదూరంగా పెరిగితే ఎందుకు పనికివస్తారని వాదించేది సరస్వతి. వారి

భేదాభిప్రాయాలు అలా వుండగానే శారద తమ్ముని పెళ్లి
యిద్దరూ తమతమ పిల్లలతో ఊరు వెళ్ళారు. శారద వ్యా
రస్థుని భార్య. నగలు, బట్టలు, హోదా ఉన్నవని, ఆ
కొడుకును అందరూ అపురూపంగా చూచేవారే. సరస్వ
మామూలు లెక్చరరు భార్య. అందునా నలుగురు పిల్లల
వారిగురించి పట్టించుకునేవారు లేరు. శారదచేసే హడావు
కొన్నిసార్లు అన్నదమ్ములు విసుక్కునేవారుకూడా, శా
పైకి ఏంఅనేవారు కాదు. సత్యం చిన్నవాడయినా, షా
నుండి కూరలు తేవటం, అవసరమైతే అత్తలకు చిన్నచిన్న
పనులు చేస్తూ తన తమ్ములను, చెల్లిని ఆడించేవాడు.

ఓ రోజు బావి చప్టాపైన పిల్లలందరికి స్నానమ
చేయిస్తోంది సరస్వతి. దూరంగా కుర్చీలో కూర్చున్న
వాసు కెందుకో పిన్ని అలాచేయటం నచ్చలేదు. అక్కడి
వచ్చిన తల్లితో పిన్నినిగూర్చి చెప్పాడు. "పిన్ని చాల
డర్టీకదమ్మా. అలా బావిపై స్నానం చేయిస్తారా?"
అన్నాడు అమాయకంగా.

"నిజమేరా" నవ్వుతూ కొడుకును ముద్దుపెట్టుకుంది
సరస్వతి ఓసారి తలెత్తిచూచి, మళ్ళీ పిల్లల ఒళ్లు తుడ
టంలో నిమగ్నమయిపోయింది.

మధ్యాహ్నము జామకాయలు అమ్మే కుర్రాడు
సైకిల్‌కి గంపకట్టుకుని వచ్చాడు. పిల్లలు గోలగా అరుస్తూ
సరస్వతిచుట్టూ చేరారు. అందరికీ పైసలు ఇచ్చింది. తలా
ఒకటి కొనుక్కుని, సంతోషంగా కొరికి తింటున్నారు
సత్యం, వాసులు ఒకేచోట నిల్చున్నారు. ఇంట్లోనుండి



వచ్చిన శారద కంపరంగా చూచింది. వాసు చేతిలో కాయ
లాగి దూరంగా గిరాటువేసింది.

"యెవరు కొనిచ్చారు?"

"పిన్ని" భయపడుతూ చెప్పాడు.

"పిల్లాడిని ఏంచేయాలనే జామకాయ కొనిపెట్టావు?"
శారద అడిగింది.

"మా పిల్లలంతా తినటంలేదా అక్కయ్యా! వాడేం
అయిపోడులే" సరస్వతి జవాబు ఇచ్చింది. దాంతో మాట
మాట పెరిగింది. ఇద్దరూ పోట్లాడుకున్నారు. 'నా పిల్ల
వాడ్ని చూస్తే ఓర్చలేక' అంటూ ప్రయాణం అయింది
శారద. అందరూ సరస్వతిని తిట్టారు. ఇదంతా లీలగా
జ్ఞాపకం ఉంది సత్యానికి. ఆ తరువాత వారెప్పుడూ కలుసు
కోలేదు. పిల్లలవిషయమువస్తే తల్లి యెప్పుడూ అనేది.
'బంగారంలాంటి పుత్రుడు వాసు. అతిగారాబంతో వాడిని
యెందుకు పనికిరాకుండా చేస్తుంది అక్కయ్య.' అనటం
సత్యానికి బాగా గుర్తు.

విధి బలీయం అంటే ఇదే కాబోలు. సత్యం బి. ఏ.
పరీక్షలు రాసి యింటికి వచ్చేసరికి తండ్రికి టి. బి. అన్నా
రట వైద్యులు. తలపై పిడుగుపడింది. అన్నింటిని అతి తేలి
కగా తీసుకునేది సరస్వతి.

"సత్తూ! నాన్నగారికి పూర్తిగా విశ్రాంతి కావాలి.
నువ్వు ఏదయినా పనిచూసుకోవాలిరా" అన్నది.

"నాలాంటి బి. ఏ. లు కొల్లలుగా ఉన్నారమ్మా నాకు ఉద్యోగం దొరకటం మాటలా?"

"ఈ సమయములో అభిమానము పనికిరాదు సత్తూ! పెదనాన్నగారికి మంచి పలుకుబడి ఉంది. వెళ్ళి అడగరా" అన్నది బ్రతిమాలుతూ. ఇంటిపరిస్థితి తెలిసిన సత్యం తర్కించలేదు.

సత్యం అభిమానంవదిలి తను వచ్చినపని చెప్పాడు రమణమూర్తితో. అతను సానుభూతి చూపాడు, వారి పరిస్థితికి.

"మంచిదిరా. ఏఉద్యోగమయినా వెంటనే దొరకదు. అంతవరకు మా పొలాలు అజమాయిషీ చెయ్యి. ఊర్కే కాదు. నెలకు కొంత డబ్బు ఇస్తాను."

"అలాగే పెదనాన్నా" అన్నాడు కృతజ్ఞతాపూర్వకంగా. అతని సంతోషం అట్టే నిలువలేదు. శారద చేసిన గొడవ ఇంతా అంతా కాదు.

"వాడు టి. బి. ఉన్న ఇంటినుండి వచ్చి మనింట్లో ఉంటాడా? ఇంకా నయము వాసు పట్నమునుండిరాలేదు" భర్తపై విరుచుకుపడింది.

"టి. బి రావచ్చుననే అనుమానముతో విశ్రాంతి కావాలన్నారట! అనతిల వాడున్నాడు. కాస్త గొడవ చెయ్యక. ఇవ్వాళ రేపు టి. బి. కామన్ అయిపోయింది" అన్నాడు. సత్యానికి ఊరు పారిపోదాము అనిపించింది, కాని



పరిస్థితులు అతని అభిమానాన్ని అణచివేశాయి. కర్తవ్యం గుర్తుకువచ్చి, మనసు దృఢంగా చేసుకున్నాడు.

"ఆ ట్రాక్టరుకూడా వాడు చూసుకుంటాడు ఈలోగా ఓ జీతగాడికి నేర్పిస్తాడు-" ఆ తరువాత సంగతులు వినక దూరంగా వెళ్ళి నిల్చున్నాడు. యెంత విచిత్రం! డబ్బు రక్తసంబంధాలనుకూడా దూరంచేస్తుంది. స్వంత పెద్దమ్మ, గోరుముద్దలు తినిపించిన పెద్దమ్మ- యెంతగా మారిపోయింది.

ఆ తరువాత తన పరిధిలోనే ఉన్నాడు సత్యం. ఎన్నిసార్లు వారు బల్లమీద భోజనము చెయ్యమన్నా వినలేదు. రమణమూర్తి ఇచ్చే నూటయాభై రూపాయలు తల్లికి పంపిస్తున్నాడు. అది కొంతసాయము చేస్తుంది ఇల్లు గడవటానికి.

ఆలోచనలోనే నిదురపట్టింది సత్యానికి. బయట కలకలం వినిపించి లేచాడు. నీరసంగా అనిపించింది వెంటనే లేవటానికి.

"యెన్నడూ పడుకోడమ్మా. మరి ఒంట్లో బాగా లేదో ఏమో!" నాగయ్య అంటున్నాడు.

"మీరంతా నాలిముచ్చు వెధవలు. వ్యవసాయదారుడు పడుకునే సమయమా?" శారదకంఠము వినిపించింది. విశాల ముందు తన ఆధిక్యత, సమర్థత చాటుకోవా అని ఆమె తాపత్రయము.

"పోనీలే ఆంటీ! మనమంతా పడుకోలేదూ?" రేణు చిరాకుగా అంది.

"విన్నావుటే మనమ్మాయి సోషలిజమ్."

తప్పదన్నట్టు లేచి, కర్రకు తగిలించిన తుండు భుజాలచుట్టూ కప్పుకుని బయటికి వచ్చాడు సత్యం. రమణమూర్తితప్ప అందరూ ఉన్నారు.

"కబురు చెయ్యొద్దట్రా అన్నయ్యా! ట్రాక్టర్ తెచ్చేవాడిని" అన్నాడు, బలవంతంగా రేణు మీదనుండి కళ్ళు తిప్పుతూ. నేవీబ్లూ పై తెల్లని పూలున్న చీరెలో అందంగా ఉంది.

"రేణు, నడిచిందాక ఊరుకుందా?" అన్నాడు వాసు. సగము నిష్ఠూరంగా, సగము సంతోషంగా.

"గుడ్! మిమ్మల్ని అభినందించాలి" అన్నాడు.

"దాన్ని తీరికగా అభినందించు. ఆ రామస్వామి పొలం పూర్తిగా దున్నెయ్యాలి రేపటివరకు. రేపు 'మటుపల్లి' వెళ్లాలి దున్నటానికి."

"పెదనాన్నగారంతా చెప్పారు. రామస్వామిగారి పొలం పూర్తిచేసి వచ్చాను. రండి, రావిచెట్టుక్రింద కూర్చుందురుగాని" అందరూ వెళ్ళారు. శారద, విశాల నులక మంచము మీద కూర్చున్నారు వాసు చెట్టుమొదట్లో ఉన్న నలపరాయిపై కూర్చున్నాడు. రేణు పసిపిల్లలా అటూ ఇటూ తిరుగుతూ లేగదూడలవెంట పరుగెత్తసాగింది.

"ఏమిటే చిన్నపిల్లలా?" విశాల బెదిరించింది.

"ముసలమ్మలా కూర్చోవాలా?" అన్నది, దూరం వెడుతూ. సత్యం పట్టు వేసుకు వచ్చాడు.



"చెట్టుమీద మామిడికాయలు పండాయేమో చూచి వస్తాను పెద్దమ్మా!"

"తొందరగా రా. చీకటిపడకపూర్వమే పోవాలి." సత్యాన్ని పంపి, శారద తమ పొలాల వివరాలు విశాలతో చెప్పింది, 'వాటిని యెంత కష్టపడి కాపాడుకుంటుందో కూడా చెప్పింది.

"ఆంటీ! దొంగను పట్టుకొన్నాను." రేణు నవ్వుతూ వస్తుంది. వెనకాలే సత్యం [illegible] వస్తున్నాడు.

"ఎవరే దొంగ?"

"మీ సత్తులు. మామిడిపళ్ళు తింటుంటే పట్టుకున్నాను" సత్యంవంక చూచి పకపక నవ్వింది. అతను ఒక్కొక్క పండు జాగ్రత్తగా కొరుకుతున్నాడు.

"మరి భూస్వాముల దురదృష్టము అంతేనే తల్లీ! మొదట జీతగాళ్ళు తిన్నాక మిగిలిన సరుకే మనకు చేరుతుంది" అన్నది.

"పెద్దమ్మా!" దెబ్బతిన్నట్టు చూచాడు, వెంటనే మామూలుగా అయ్యాడు.

"మధ్యాహ్నము అన్నం తినలేదు పెద్దమ్మా. పక్షి కొరికినపండు చూడగానే ఆకలి వేసింది—"

ఆ మాట శారద విన్నదో లేదోగాని, రేణు విన్నది. ఆమె హృదయము కదిలిపోయింది. సత్యంవంకే చూడసాగింది. అతను కడిగిన పళ్ళు, చాకు శారదముందుంచి వెళ్ళిపోయాడు.

BOOK CENTRE HUDA BOOK NO

పండుముక్క చేత్తోపట్టుకున్న రేణుముందు ఎ
బారిన ముఖంతో నిల్చున్న సత్యంముఖం కనిపించింది
తనేనా, అంత దారుణంగా పరిహాసము ఆడింది. యింక
రెండుముక్కలు చేత్తోపట్టుకుని, నలుమూలలా చూచింది
ట్రాక్టర్ షెడ్డుదగ్గర నిల్చున్నాడు సత్యం. అక్కడి
వెళ్ళింది.

"అయామ్ సారీ!"

సత్యం వెనక్కితిరిగి చూచాడు. రేణు నిల్చుంది.

"యెందుకు ?"

"మిమ్మల్ని తమాషా చేయాలని దొంగ అన్నాను"

"తప్పేంలేదే. యజమానులకంటె ముందు తినట
జీతగాళ్ళ తప్పేకదా!"

"ఛీ! నీకు విశ్వాసంలేదు" అన్నది. "నిన్న నా
రన్నందుకు వాసు యెంత బాధపడ్డాడని!"

"అలాగా! అయితే థాంక్స్ చెప్పండి. అక్కడినుం
పశువులపాకవైపు వెళ్ళిపోయాడు. రేణు చేతిలోని పండ
ముక్కలవంక జాలిగా చూచుకుంది. ఆ పళ్ళు అతనికిచ్చే
సన్ని వేశం అందంగా చిత్రించుకుంటూ వచ్చింది. అదంతా
ఊహాగానే మిగిలిపోయింది. రేణు వెళ్ళిపోయింది.

సత్యం వెనుకనుండి రేణు ఆకారాన్ని చూస్తూ
సర్వం మరిచిపోయాడు. రెండునిమిషాల కెవరో వెన్నుతట్టి
నట్టు ఉలిక్కిపడ్డాడు. రేణు వాసుకాబోయే ఇల్లాలు. తనక
పడిన అవుతుంది. తన మానసిక దౌర్బల్యాన్ని తిట్టుకుంటూ



ఊళ్ళోకి బయలుదేరాడు. తల్లి ఉత్తరమూ ఇచ్చాడు - ఎదు
రుగా వస్తున్న 'షేర్ సాబ్.' అది చూచాక అతనికి చెప్ప
లేని ఆనందము కలిగింది. తండ్రి జూన్‌లో మళ్ళీ కాలేజీ
డ్యూటీలో జాయిన్ అవుతాడట. పెద్దచెల్లెలు జానకికి
సంబంధాలు చూస్తున్నారట. తండ్రి ఇన్సూరెన్సు పాలసీ
మెచ్యూర్ అయినస్తుందట. చిన్నచెల్లెలు లలితపెళ్ళి నువ్వే
చేయాలి అంటూ వ్రాసింది. అది చూచి ఇందాకటి చికాకు,
ఆకలి మరిచిపోయాడు.

"బహుత్ షుక్రియా షేర్ సాబ్!"

"ఖత్ తెచ్చినందుకే? పాగల్ బచ్చా!" నవ్వుతూ వెళ్ళి
పోయాడు షేర్ సాబ్. రామస్వామిదగ్గర నౌకరు. అప్పులు
వసూలుచేస్తాడు. అతని ఆకారాన్ని చూస్తే జడుసుకుంటారు
గాని, హృదయము చాలా మంచిది.

# 5

రేణు విసుగ్గా లేచింది హాల్లోంచి. తమకంటికినచ్చిన
చీరో, నగో, షాపుకెళ్ళి కొనుక్కురావటం అలవాటు.
శారద రెండుగంటలనుండి ఓ నెక్లెసు డిజైన్‌వేసి చూపి
స్తుంది కంసాలి వీరాచారికి.

"నాదగ్గరున్న డిజైన్ యెవరిదగ్గర ఉండరాదు.
మళ్ళీ రామస్వామిగారింట చేసేవు"

"అయ్యా" అతివినయంగా. శ్రద్ధగా వింటున్నాడు
వీరాచారి.

"రేణూ!" రమణమూర్తి పిలిచాడు.

"ఏం మామయ్యా?"

"నీకు టీ చేయటం వస్తే ఒకకప్పు చేసి ఇవ్వమ్మా. మీ అత్తవ్యవహారము తేలదు" అన్నాడు. రేణు టీ చేసి తెచ్చింది. అతను బావుందని మెచ్చుకున్నాడు.

"విసుగ్గా ఉంటే వాసూ, నువ్వూ వెళ్ళి తిరిగిరండమ్మా. ఆ వీరాచారి వ్యవహారము తెములదులే. అతి వినయము చూపించి రెండుమూడురకాల నగలకు ఆర్డరు పట్టుకెళ్ళి పోతాడు. ఆ తరువాత మనల్ని తిప్పుతాడు. 'ఈ వారం', 'వచ్చేవారం', మెరుగుపెట్టడమే తరువాయి అంటాడు. ఆ తరువాత నగలుచేసేవాడి అమ్మో, అమ్మమ్మో చస్తుంది. అప్పుడు మీ అత్త వెళ్ళి చచ్చినా నీకివ్వను అంటూ చెంపలు వేసుకుంటుంది, తిడుతుంది, ఏడుస్తుంది."

"బావుంది మామయ్యా." రేణు పక్కున నవ్వింది.

"నువ్వంటావుగా చూస్తుండు... చివరకు సంవత్సరానికో, రెండు సంవత్సరాలకో నగ ఇల్లు చేరుతుంది. మీ అత్త మొదట వేసుకున్న ఒట్లు మరిచి పోతుంది. మళ్ళీ ఆర్డరు ఇస్తుంది."

ఇద్దరూ పకా, పకా నవ్వుకున్నారు. వాసు మేడదిగాడు.

"ఏమిటి నాన్నా?"

"ఏం లేదురా. మీ అమ్మ, వీరాచారి వ్యవహారము కోడలికి చెబుతున్నాను." అన్నాడు.

"వాసూ, అలా తిరిగి వద్దామా?"

"ఈ ఊళ్లో షికారు కెళ్లే స్థలాలు ఏమున్నాయి?"



"మన పొలాలవైపు" అన్నది. ఇద్దరూ బయలుదేరారు. దారి పొడుగునా ఒక్కమాట మాట్లాడలేదు రేణు.

"ఏమిటి రేణూ, అంత మౌనంగా ఉన్నావు?"

"ఒకరి దగ్గరున్న వస్తువు మరొకరి దగ్గర ఉండ కూడదని ఏ శాస్త్రంలో రాసి ఉంది వాసూ?"

"మా అమ్మలాంటి వారి శాస్త్రంలో." వాసు నవ్వాడు.

"అమ్మకు అన్నీ ప్రత్యేకంగా ఉండాలన్న పట్టుదల ఉంటుంది రేణూ. నేను గొప్ప చెప్పుకోవటం కాదు, కానినాకు జమీందార్ల సంబంధాలు వస్తున్నాయి. అయినా అమ్మ నిరాకరిస్తుంది. ఎందుకో తెలుసా?"

"ఊహూఁ!...." అన్నది.

"వాళ్ళ అమ్మాయిలలో ఏ ప్రత్యేకత లేదు. నీది ప్రత్యేకమైన అందమట..." అన్నాడు.

"అట.... నేనా? నిజం కాదా?" అన్నది. ఉడుక్కుంటూ.

"రేణూ....!" అతని ప్రేమంతా పిలుపులోనే వినిపించింది. మెల్లగా, దగ్గరగా జరిగాడు.

"రమణమూర్తి గారి కాబోయే కోడలట....!" ఆ మాటవిని ఉలిక్కిపడి దూరం జరిగాడు.

"చాలా అందకత్తె....!" మరొకరు అన్నారు.

"శ్రీనివాసబాబు అదృష్టవంతుడు."

ఈ సారి కళ్ళు చిలికిస్తూ వెక్కిరించింది రేణు. వాసు ముఖం గంభీరంగా పెట్టాడు. పొలాల దగ్గరకు రాగానే రేణు పరుగులు తీయసాగింది. ఆమెను అందుకోవాలని ధైర్యం చేసిన వాసు ఫర్లాంగ్ దూరం పరుగెత్తగానే ఒగర్చసాగేడు. ఒళ్ళంతా సెగలు రేగినట్టు అన్పించి ఓ రాయి చూచుకుని కూర్చున్నాడు. ఒకటే చెమట. రేణు వెనక్కు తిరిగి చూచి, మళ్ళీ వచ్చింది.

"అదేమిటలా కూర్చున్నావు?"

"ఆయాసంగా వుంది రేణూ...!"

రేణు పక, పకా నవ్వింది. వాసుకు ఆమెను చూస్తే అసూయగా ఉంది. అభిమానంగా లేచి అనుసరించాడు.

"వాసూ! ఇంకా చదువుతావా? ఏదయినా పని చేస్తావా?"

"పనా!!"

"అదేం, అంతలా ఆశ్చర్యపోతున్నావు? పుట్టిన ప్రతి వ్యక్తి ఏదో! ఓ పని చేయాలి కదా!"

"అహ....! ఇంకా ఆలోచించలేదు." అన్నాడు.

"అత్తయ్య ఐ. ఏ. ఎస్. కు వెడతావని రాసింది. ఎం. ఏ. అయ్యేసరికే ఏజ్ బార్ అవుతుంది."

"అవును." అన్నాడు అతను ఇలాంటి ప్రశ్న వస్తుందనిగాని, తనకు పని చేయాల్సిన అవసరమున్నదని గాని యెప్పుడూ అనుకోలేదు.

"మరి, వ్యాపారం చేస్తావా?"



"నేను వ్యాపారం చెయ్యటమా!" ఈ సారి అతను నవ్వాడు.

"వ్యాపారమంటే యెన్ని మోసాలు, వేషాలు ఉంటాయి! అవి తలచుకుంటేనే తలనొప్పి వస్తుంది."

"మరి వ్యవసాయము చేస్తావా?"

"వ్యవసాయమా?"

"అన్నిటికీ అలా ఆశ్చర్యపోతావేం? అమ్మకొంగు పట్టుకు తిరుగుతావా?" ఈ సారి నిజంగా రేణుకు కోపం వచ్చింది. పనేం చెయ్యకపోయినా బ్రతికే స్థోమత ఉంది. ఉన్నా మొగవాడు చేతులుముడుచుకుని కూర్చోవటమా! ఈ కాలంలో ఆడపిల్లలే కూర్చోవటంలేదు. ఇద్దరూ నీటి బావివద్దకు వెళ్లారు.

"వాసూ! వండర్ ఫుల్ ...!" అప్పటి వరకు ముభావంగా ఉన్న సంగతి మరిచిపోయింది. పసిపిల్లలా సంబరపడింది రేణు. ఏమిటోనని అటు చూచాడు. నాగయ్య పదేళ్ల కూతురు పోతబావిలో ఈదుతుంది వీళ్లను చూచి బుడుంగున మునిగింది.

"అరేరే... ఓ అమ్మాయ్ ...!" కంగారుగా అరిచింది రేణు. రెండు గజాల దూరంలో తేలింది. నీటిలో ఆ పిల్ల ఫీట్లు చూస్తూ పది నిమిషాలు నిల్చుంది. వాసు వెళ్ళి గట్టు మీద కూర్చున్నాడు. పోలి పైకి వచ్చి, మళ్ళీ యెత్తునుండి నీళ్ళల్లోకి దుమికింది. అది చూస్తే రేణుకు ఉత్సాహము వచ్చింది.

"వాసూ! మనము ఈతకొడదామా?"

"నీకు ఈత వచ్చా?"

"ఏం? నీకురాదా?"

"రాదు రేణూ! యెన్నోసార్లు నేర్పించాలని ప్రయత్నంచేశారు గాని, నాకు జలుబు చేసేది."

"ఊఁ!" అసంతృప్తిగా నిట్టూర్చి, వాచీ గొలుసు తీసి వాసుకు ఇచ్చింది.

"వద్దు, రేణూ! మనబావి చాలాలోతు. ప్లీజ్!" వాసు వారించాడు. అతనివంక ఓసారి చూచివచ్చి అతనికి కాస్తదూరంలో కూర్చుంది.

"మీరిద్దరూ వచ్చారా!"

ఇద్దరూ తలెత్తి చూచారు. నుదుటి చెమట తుడుచుకుంటూ సత్యంవచ్చి వారికి కాస్తదూరంలో కూర్చున్నాడు.

"ఒరేయ్ సత్తూ! వెళ్ళి స్నానముచేసిరా. చెమట కంపు." వాసు నుదురుచిట్లించాడు.

సత్యము గొల్లున నవ్వాడు. అతని తెల్లని పలువరస తళుక్కుమంది.

"ఒరేయ్ అన్నయ్యా! ఆడపిల్ల లకన్నా అన్యాయంగా పౌడర్, సెంట్లు పట్టిస్తావు. మా వాసన యెలా భరిస్తావు?" లేచాడు సత్యం.

"సత్యంగారూ!" రేణు పిలిచింది. బావి లోతు గురించి అడగాలనుకుంది.



"ఏమాజ్ఞ ఈ సేవకుడికి? రేణుగారూ!"

"చూడు వాసూ! తెలియక అంటే మీ సత్యం మరిచిపోనటంలేదు." రేణు వాసును మోచేత్తో పొడిచింది. ఈసారికూడా పెద్దగా నవ్వాడు సత్యం.

"మాలాంటివారము అన్నిమరిచిపోతాము రేణుగారూ! పని, తిండి తప్ప." అంటూనే లుంగి గోచీగా పెట్టి బావిలోకి దుమికాడు. అలాంటి సహజత్వము, ప్రాణము నింపుకున్న వాతావరణము యెంతో నచ్చింది. రేణు లేచి ఈదుతున్న సత్యాన్ని చూచింది. తనూ అలాగే దూకి అతన్ని కవ్విస్తూ ఈదాలని కోర్కెకలిగింది. కండలు తిరిగిన శరీరము చూస్తుంటే క్రొత్త క్రొత్త ఊహాలు చిగురు తొడగసాగేయి.

"ఏమిటలా నిలబడిపోయారు?" సత్యం పొడిలుంగి చుట్టుకొని పర్టువేసుకుంటూ వచ్చాడు.

"ఆఁ! ఏంలేదు" రేణు వెనక్కు వచ్చింది. ముగ్గురూ ఇంటిదారి పట్టారు. దారిలో 'పోలి' కనిపించింది. తాటి ముంజలు తీసుకుపోతుంది.

"దొంగపిల్లా, నాకేవే?" సత్యం అడిగాడు. పోలి సిగ్గుపడుతూ నాల్గుముంజలు అతనిచేతిలో పెట్టింది.

"మరి వాళ్ళకు?"

"వారు తినరుబాబూ!" పరుగు పెట్టింది పోలి.

"ఆ ముంజలు తింటావురా?" కంపరంగా అడిగాడు వాసు.

"ఏం తింటే ?"

"ఛీ, ఛీ !" పోలి గుడ్డలు గుర్తుకు తెచ్చుకున్నాడు వాసు.

"ఒరేయ్ అన్నయ్యా ! నీ ఫ్రిజ్ లోకి వీళ్ళ చేతుల మారే వస్తాయిరా వస్తువులన్నీ." సత్యం చిన్నగా నవ్వి ముంజలు తినసాగేడు.

వాసు ముఖము మాడ్చుకున్నాడు. రేణు నవ్వుతూ ముందుకు వచ్చింది.

"మరీ అంత స్వార్థం పనికిరాదు. నన్ను అడిగా రా?"

"మీకు పట్టింపు లేకపోతే తీసుకోండి" పొట్టు తీస్తున్న ముంజ ఆమె చేతిలో వేశాడు. రేణు చేయి నోటిదగ్గరకు పోయింది.

"రేణూ !" ఆమె చేతిపై దెబ్బ పడింది. ముంజ పోయి మట్టిలో పడింది.

"వాసూ! ఏమిటిది?"

"లేకపోతే, ఆ మట్టి తింటావా ?"

"మట్టి తినే వాళ్ళు గట్టిగా ఉంటారన్నయ్యా."

"షటప్."

"థాంక్యూ."

"మీ యిద్దరినడుమ నా ముంజ నేలపాలు చేశారు. అసలు మీతో మాట్లాడకూడదు" విసావిసా నడుస్తూ వెళ్ళిపోయింది రేణు.



"ఒరేయ్ అన్నయ్యా ! నీ సత్యభామ నందనవనము వెళ్ళమంటుందేమో?"

వాసు నవ్వేశాడు. ఇద్దరూ యింటికి వచ్చేసరికి రేణు సీరియస్ పోజు పెట్టి చదువుతూంది.

"సత్తూ ! ఈ రోజు అందరము కలిసి భోజనము చేయాలి" వాసు అన్నాడు.

"నాకు ఆకలిగా ఉంది రా."

"అరగంట ఆగవోయ్ మా కోసం. ఏమంటావు రేణూ ?"

"ఆగమంటాను."

"రేణుగారూ ! నేను ఆరోగ్యంగా ఉండటం ఇష్టం లేదా ? వీడితో కూర్చుని, పిట్టతిండి తింటే అయినట్టే." సత్యం వంటింట్లోకి వెళ్ళిపోయాడు. అతని అభిమానధనానికి ముగ్ధురాలయింది. కొందరు అభిమానము అహంకార రూపములో ప్రదర్శిస్తారు. సత్యం అలాకాదు. నిండుకుండ లాంటివ్యక్తి అనుకుంది.

రేణుకు ఆ రాత్రి నిదురపట్టలేదు. తను ఈదుతున్నట్టూ, తను హుస్సేన్ సాగర్ ఓ చివరనుండి, రెండో చివరవరకు ఈదితే బహుమతి దొరికినట్టూ కలలుకంటూ కలతనిదురపోయింది.

# 6

"రేపు డ్రైవర్‌ను పంపి స్విమ్మింగ్ కాస్ట్యూమ్ తెప్పించేవాడిని. రిస్కు తీసుకుంటున్నావు రేణూ!"

"వాసూ! నువ్వు పిరికివాడివి. నాకు పిరికిమందు నూరిపొయ్యకు." అన్నది చికాకుగా. చీర గట్టుమీద పెట్టి పరికిణీ గోచి పెట్టుకుంది. బావిలోకి దిగింది. అరగంటసంతోషంతో నీళ్ళలో రేణు, గట్టుమీదుండి వాసు కేరింతలు కొట్టారు.

"ఇక పైకిరా రేణూ!"

"నీకు ఈతవస్తే ఎంత బావుండును? ఇద్దరమూ ఈ బావిలోనే...?"

"కాపురం పెట్టించేదానివి. రేణూ! జలుబు చేస్తుంది రా." అతని మాట లెక్క చేయనట్టు ముందుకు పోయింది. ఎలా ఊడిందో లంగా రెండు కాళ్ళకు చుట్టుకుంది. విడిపించుకో బోయిన రేణు మునకలు వెయ్యసాగింది. సరిగ్గా లోతున్న చోట ఉన్నది. పైన నిలబడ్డ వాసు మొదట రేణు ఫీట్లు చేస్తుందనుకున్నాడు. ఆ తరువాత అర్థం అయింది.

"నాగయ్యా, సత్తూ....మస్తాన్ ..." అరవ సాగేడు. ట్రాక్టర్ తెస్తున్న సత్యం ఈ అరుపులు విని అదక్కడ వదిలి పరుగెత్తుకు వచ్చాడు పరిస్థితి అర్థం అయింది. సత్యం దూకడం, రేణును భుజాన వేసుకుని పైకి తేవటం నిమిషంలో జరిగింది.



"సత్తూ-!" వాసుకు ఒళ్లంతా చెమట పట్టింది.

"భయము లేదురా. నీళ్ళు మింగలేదు. భయపడింది." సత్యం ధైర్యం చెప్పి, తన గుడిసెలో పడుకో బెట్టాడు. పొట్ట దగ్గరున్న పరికిణీ ముడివిప్పి వదులుగా, ముడివేశాడు. భయముతో కళ్లు విప్పింది రేణు.

"వాసూ!" అన్నది నీరసంగా.

"మీకంటె ఎక్కువ వాడు భయపడ్డాడు. బయట ఉన్నాడు పిలుస్తాను." ప్రక్కనే మోకాళ్ళ మీద కూర్చున్న సత్యం లేచాడు. రేణుకు మెల్లగా అర్థం అయింది. సత్యం చేయి గట్టిగా పట్టుకుంది. ఆమె కళ్ళు నిండుకున్నాయి.

"భయము లేదండీ" కళ్ళు తుడిచి, వాసును లోపలికి పిలిచాడు.

"థాంక్ గాడ్!" అన్నాడు వాసు. అతని ముఖం పది లంఖణాలు చేసినట్టుంది.

"వద్దంటే విన్నావా? సత్యం సమయానికి రాకపోతే ఏమయ్యేది?" అన్నాడు విసుగ్గా. రేణు లేవబోయి తూలింది. వాసుకు ఆమెకు చేయూత నివ్వాలన్న ధ్యాసే లేదు. పది నిమిషాలలో పూర్తిగా తేరుకుంది. ఒంటికి అతుక్కుపోయిన బట్టలను చూచుకుని సిగ్గుపడింది. లేచి, మోకాళ్ళ గొంతు దగ్గరకు పెట్టుకుని కూర్చుంది. వాసు బయటికి వచ్చి చూచాడు. సత్యం కంచుగ్లాసుతో పాలు తెస్తున్నాడు.

"పా లెక్కడివి రా?"

"గేదె ఇప్పుడే వస్తుంది పొలంనుంచి. పితికి నాగయ్య గుడిసెలో కాచి తెస్తున్నాను." అన్నాడు.

పాలు రేణుచేత బలవంతంగా తాగించాడు సత్యం.

"లేచి, ఆ లుంగి చుట్టుకోండి. బట్టలుపిండి అరవేద్దాం. నిమిషంలో ఆరుతాయి."

" ... " తలెత్తి, మళ్ళీ దించింది.

"లుంగీ ఉతికిందే. పోనీ ట్రాక్టర్ పై వెళ్ళి నిమిషములో మీ బట్టలు తెస్తాను."

"అందుకుకాదు." అతని చూపులతో చూపులు కలిపింది. ఇద్దరూ కలవరపడ్డారు.

"బట్టలు బయటికి విసిరివేయండి." బయటికి వచ్చాడు. పోలిచేత బట్టలు పిండించి, ఆరగట్టించాడు. గాలివాటుకు త్వరగానే ఆరిపోయాయి. బట్టలుమార్చుకున్నాక, ముగ్గురు బయలు దేరారు.

"నడువ గలరా?"

"ఏం? ఎత్తుకుంటారా?"

"మీరు కోరితే మా అన్నయ్య ఎత్తుకు వస్తాడు." అన్నాడు నవ్వుతూ వాసుభుజముమీద చేయివేశాడు.

"ఓ రేయ్! ఆవిడ కంటె ఎక్కువ అప్. సెట్ అయ్యావేమిట్రా!"

"అప్పటి దృశ్యం తలుచుకుంటే గుండాగి పోతుంది." అన్నాడు చెమట ఒత్తుకుంటూ.



"ఇలాంటి చిన్న,చిన్న ఎడ్వెంచర్స లేకపోతే లైఫ్ ఏముందిరా?" నచ్చ చెప్పాడు, సత్యం.

సత్యం ఊహించినట్టే రేణు అరగంటలో మామూలు మనిషి అయింది. కాని వాసు రెండురోజులు పడక పెట్టాడు. ఆ రెండు రోజులు శారద హడావుడి ఇంతా, అంతా కాదు. నాల్గు సార్లు కారును సుశీల దగ్గరకు పంపింది. ఆమె వైజాగ్‌కు ఎక్జామినర్‌గా వెళ్ళిందట. లేదని కబురు వచ్చింది.

"శారదా! నువ్వూ, వాసుతోపాటు అప్‌సెట్ అయితే ఎలాగే?" విశాల అడిగింది.

"ఏడ్చావు. నీ గుండె రాయి. అందుకే ఆపిల్ల అలా మొండిగా తయారయింది. లేకపోతే ఆ తెగింపేమిటి?" విసుక్కుంది. ఒక విధంగా, వాసుకు జ్వరం వస్తే రమణమూర్తికి స్వేచ్ఛ. అతని గురించి పట్టించుకోదు శారద. వాసు దగ్గర కూర్చోవటం అంటే మహా విసుగ్గా ఉంది. రేణుకు. కాని శారద క్రిందికి దిగినప్పుడల్లా కూర్చోక తప్పటంలేదు.

వాసు నిదుర లేచే సరికి రేణు అతని దగ్గర కూర్చుని ఎందుకో నవ్వుకుంటుంది.

"రేణూ!"

"ఊc!..."

"ఎందుకో నవ్వుతున్నావు?"

"చెప్పుకో చూద్దాము."

"తెలుసు. ఇంత నాజూకయిన మనిషితో యెలా అని కదూ?"

"ఊహుఁ!..." తలఆడించింది కాదన్నట్టు.

"మరింకేమిటబ్బా! మన...మన..కాపురం గురించి ఆలోచిస్తున్నావ్, అవునా?"

"కానే, కాదు." అన్నది.

"మరి?"

"మీ సత్యాన్ని గురించి ఆలోచిస్తే నవ్వు వస్తుంది. మీఅమ్మ అన్నమాటలకు, ఆమెను గొంతు నులిమి, నేను చచ్చేదాన్ని. మీ సత్యం చిరునవ్వుతో నిల్చున్నాడు. పొమ్మని నేనంటే పెద్దమ్మదండకం పూర్తిగాని అంటాడు. కోపమే రాలేదు."

"ఊఁ!" వాసుముఖం నల్లబడింది.

"ఆ సంగతి అడిగితే పెద్దమ్మ మనిషే. ఆమెకోపం యెవరిపై తీరుతుంది! పెదనాన్న ఉండేది తక్కువ. అన్నయ్యను అనలేరు. పెట్టేవారికి తిట్టేఅధికారముంటుంది" అన్నాడు. 'వాసూ' అన్నది. అతను పెదవులు కొరుకుతూ ఉండిపోయాడు.

"మాట్లాడవేం?"

"రేణూ! నేను చెప్పింది నీకు నచ్చదేమో, కాని నీ ఆలోచనలు మనచుట్టే ఉండాలి" అన్నాడు.

"యెంత స్వార్థం!" కిలకిల నవ్వింది.

"రేణూ! నువ్వు నవ్వితే పూలజల్లు కురిసినట్టు ఉంటుంది."



"మరింకేం? నీకేం వ్యాపారం రాదుకదా! నేను నవ్వుతూ వుంటాను. ఏరి పూలకొట్టు పెట్టుకో వాసూ! ఒక్కగానొక్క సంతానముగా పుట్టినవారు యెప్పుడూ కొరకరానికొయ్యలుగా తయారవుతారట."

"ఇద్దరి సంగతి అంతేగా!" అన్నాడు.

"కాని నేను మామయ్య పిల్లలతో పెరిగాను" అన్నది నవ్వుతూ. అతనికి మందుయిచ్చి, నిదురబోయాక లేచిపోయింది.

మర్నాడు ఆలస్యంగా నిదురలేచిన వాసుకు దగ్గర యెవరూ లేకపోవటం విసుగు అనిపించింది. లేచి కిటికీ దగ్గరగా వెళ్ళాడు. క్రిందికి చూస్తూనే అతనిముఖం నల్లబడింది. సత్యం, రేణు షటల్ కాక్ ఆడుతున్నారు. కాస్తదూరంలో నిలబడి రమణమూర్తి సిగరెట్టు కాలుస్తున్నాడు. నైట్ డ్రస్సుతోనే మేడ దిగాడు. బ్రష్షుకూడా చేసుకోకుండానే బయటికి వచ్చాడు.

సత్యం, రేణు పోటీపడి, బంతుల్లా గెంతుతున్నారు. అయిదునిమిషాల తరువాత ఆట ఆపారు.

"శభాష్ సత్యం! నా పరువు నిలపావురా" మూర్తి సత్యంభుజం తట్టాడు.

"సుప్రభాతం వాసూ!" క్రింద కూలబడింది రేణు. స్కర్ట్, బ్లౌజు వేసుకున్న రేణు చిన్నపిల్లలా కనిపిస్తుంది. ఆమెను అమాంతం యెత్తుకోవాలన్నంత కోర్కె కలిగింది,

యెదురుగా సత్యాన్ని చూడగానే యెక్కడలేని కోప
కల్గింది.

"ఏమిట్రా పొలంపనులు లేవూ?"

"ఆపత్‌బాంధవుడిలా వచ్చావు అన్నయ్యా. మీ
రేణుగారికి ఆడాలని ఉంది. పాపం! పెద్దనాన్నగారిని అ
పట్టించి, సంతోషపడుతుంటే, ఓ రౌండ్ ఆడాను, వస్తాను."
సత్యము గబాగబా వెళ్ళిపోయాడు.

"రా, వాసూ !" రేణు లేచింది.

"పద" బ్యాట్ తీసుకున్నాడు. పదినిమిషాలు ఆడ
పూర్వమే అలసిపోయాడు. ఒళ్ళంతా తడిసి ముద్దఅయింది.
రొప్పుతూ కూర్చున్నాడు.

"మహా ఆడేవాడిలా సత్యాన్ని పంపించేశావు"
అన్నది బుంగమూతిపెట్టి.

"ఇక చాలు రండి. బ్రేక్‌ఫాస్టు చేద్దాము" రమణ
మూర్తి పిలిచాడు.

"మామయ్యా! మీ బుజ్జిపాపాయిని యెత్తుక
పోవూ ?"

"యెత్తుకుని వస్తావో, నిన్నే యెత్తుకురమ్మంటావో
తేల్చుకుని త్వరగా రా." ఆయన వెళ్ళిపోయారు. ఇద్దరు
మెల్లగా ఇంట్లోకి వచ్చారు.

"వాసూ! వేసవిలో ఉదయపు యెండలుకూడా
తీవ్రంగా ఉంటాయిరా. వడదెబ్బ కొడితే!" శారద ఫలహా
రాలు సర్దుతూ అడిగింది.



"అత్తయ్యా! రేణు భలే ఆడుతుంది." వాసు విశా
లతో చెబుతున్నాడు. రేణు శారదదగ్గరగా వెళ్ళింది.

"ఆంటీ! ఓ ఎర్‌కండిషన్ తోటగు చేయించి వేయి
మీ అబ్బాయికి" అన్నది నవ్వుతూ.

"నీకు మహాపొగరే" చెవి పట్టుకోబోయింది. రేణు
పరుగెత్తింది.

ఫలహారాలు అవుతుండగా, అందరికీ ఆమ్లెట్లువాసుకు
మెత్తగా ఉడికించిన గుడ్లు పెట్టింది.

"మళ్ళీ బంతిలో పక్షపాతం యెందుకు?" రేణు
అడిగింది.

"ఆమ్లెట్లు అరగదు, రేణూ!"

రేణు విరగబడి నవ్వింది. విసుగ్గా చూచింది శారద.

"మరేమిటి ఆంటీ, తాతయ్యలా చేస్తాడు వాసు.
నీవు యిన్ని ఆరోగ్యసూత్రాలు పాటించాలా! చిన్నప్పుడు
నువ్వు డాక్టరీ, మా అమ్మ 'లా' చదువాలనుకున్నారట
కదా! చదువకపోవటం మా అదృష్టము" అన్నది భయము
నటిస్తూ.

"మంచి మాటన్నావు". రమణమూర్తికూడా
నవ్వాడు.

"త్వరగా ఫలహారము కానియ్యండి. ఒకసారి సిటీకి
వెళ్ళిరావాలి" అన్నది శారద. అందరూ సరదాగా వెళ్లారు.

"ఆంటీ,"

"ఏమిటే ?"

"మన హీరోగార్ని కూడా రమ్మనకూడదూ?"

"హీరో యెవరే ?"

"సత్తును" వెంటనే వాసు జవాబు చెప్పాడు. శారద తీక్ష్ణంగా చూచింది రేణువంక. ఆ కళ్ళల్లో ఎన్నడూ చూడని క్రౌర్యం కనిపించింది.

"రేణూ ! ఈతవచ్చు కాబట్టి నిన్ను గట్టుకు చేర్చాడు. అంతమాత్రంచేత అతను నాయకుడయ్యాడా? మన ఉప్పు తింటున్నందుకు యెవ్వరయినా ఆ పని చేస్తారు" అన్నది. విశాల ఇబ్బందిగా కదిలింది.

"ఆంటీ ! నీకు జలసీ..."

"రేణూ !" విశాల మందలింపు విని నోరుమూసుకుంది. ఆ తరువాత ఉత్సాహంగా జరుగలేదు ప్రయాణం. యెవరికివారే నిరుత్సాహంగా, కృత్రిమంగా ఉన్నట్టు అనిపించింది. శారదమాత్రం ప్రత్యేకంగా పనిగట్టుకు వెళ్ళి స్విమ్మింగ్ కాస్ట్యూమ్ కొన్నది రేణుకోసము. సాయంత్రము యిల్లుచేరాక, అలసట పేరుతో యెవరి గదులు వారు చేరారు. అందరికీ టీ పంపి, భర్తకు స్వయంగా టీ తెచ్చింది శారద.

"ఏం తల్లండి విశాల ?"

"అ దేమిటి?"

"పిల్లలకు భయభక్తులు నేర్పుకోరా? బొత్తిగా భయములేని పిల్ల. మనవాడు చూడండి" అన్నది గర్వంగా.



"ఊఁ!" టీ సిప్ చేస్తూ ఆలోచిస్తూ ఉండిపోయాడు.

"పరాయి మొగాడితో షటల్ కాక్ ఆడటమా ?" అన్నది భర్త తనతో ఏకీభవిస్తున్నాడని అనుకుని.

"శారదా ! ఒకమాట చెప్పనా ?"

"చెప్పండి."

"వాసుకు, రేణుకు పెళ్ళిజరక్కపోవటమే మంచిది."

"మీాకు మతిపోయిందా ?"

"అవును. ఈ పెళ్ళి జరిగితే మతిపోతుంది. ఆ పిల్ల చలాకీతనానికి మారుపేరు. మనవాడు తీసికట్టుగా కన్పిస్తాడు."

"చాల్లెండి. చదివేస్తే ఉన్నమతిపోయిందట అన్నట్టు మాట్లాడుతున్నారు. అలా ఉంటేనే కాపురం చక్కగా ఉంటుంది. ఇద్దరూ చలాకీగా ఉంటే, రోజూ పోట్లాటలే" అన్నది.

"నీ ఇష్టం. నాకు తోచినముక్క చెప్పాను. ఓ గంటలో వస్తాను" అతను రామస్వామిఇంటివైపు వెళ్లిపోయాడు. తెల్లారినతరువాతగాని రాడు అతను. శారద నిట్టూర్చింది. రేణును, వాసును పోల్చిచూసుకోసాగింది. ఏదో అసంతృప్తి, అసహాయత ఆమె మనసును ఆవరించుకున్నాయి. వెళ్ళి పిట్టగోడకు ఆనుకుని నిల్చుంది, చాలా సేపు.

# 7

సత్యం తల్లికి ఉత్తరము రాస్తున్నాడు. తల్లి ఆరోగ్యంకంటె తమ క్షేమం కావాలి, అన్న ధోరణిలో సా పోతుంది ఉత్తరం. చెట్టుకుఆనుకుని కూర్చున్నాడు. చేతిలో అట్ట, కాగితం, కలం ఉన్నాయి. అందరినీ అడిగానని ముగిం బోతుండగా తనపై నీడపడ్డట్టు గ్రహించాడు. త యెత్తాడు.

"నావైపునుండి మీ అమ్మగారికి ధన్యవాదాలు అభినందనలు తెలుపు" అన్నది రేణు నవ్వుతూ.

"ఓ... మీరా!"

"అరే, నా పేరు మీరా కాదు, రేణు." అన్నది కి కిలకిల నవ్వుతూ. అతను క్షణం అన్నీ మరిచిపోయిన చూశాడు.

"మా అమ్మకు ధన్యవాదాలు యెందుకు తెలు మంటావు?"

"వాసుదే ట్యూబ్ లైట్ బుర్ర అనుకున్నాను మీరూ అంతేనా?" మరోసారి నవ్వింది. "ఆమె కొడుకు ప్రాణం రక్షించినందుకు. అభినందనలు యెందుకో తెలుసా నీలాంటికొడుకు ఉన్నందుకు...."

"బావుంది. మీరు మా అన్నయ్యకు కాబో భార్య. మీ ప్రాణాలు రక్షించడం నా ధర్మము."

"బాగా చెప్పావురా అబ్బాయి" ఇద్దరూ ఉలిక్కి చూశారు. శారద, విశాల నిల్చున్నారు.



విశాలముఖం ఉదాసీనంగా ఉంది.

"చూశావే విశాలా! వాడంటే అందరికీ యెంత ప్రేమో? మా వాసు మనసు, శరీరము రెండూ సున్నితమే. రేణుయే అంతా చూసుకుంటుంది" అని రేణు, జవాబుకోసం చూసింది. రేణు ఆమె ప్రశ్నకు జవాబు ఇవ్వకుండానే, వారెలా వచ్చారన్నట్లు చూచింది. విశాల చెప్పబోయే లోగా శారద అడ్డువచ్చింది.

"ఉండవే. నువ్వు వాసుతో చెప్పిరాలేదట! అలక సాగించేడు." అన్నది. తప్పదన్నట్లు వారితో వెళ్ళింది.

ఇంట్లోకి రాగానే పైకివెళ్ళింది.

"ఏమిటి ఆడపిల్లలా అలకసాగించేవుట !"

అతనేం మాట్లాడలేదు. రేణునే పరీక్షగా చూచాడు. ఆమెను తను రక్షించివుంటే, ఈపాటికి తన మృదువైన బాహువల్లరితో తన్ను బంధించేది. తను యెందుకు స్తబ్ధుగా ఉండిపోతున్నాడు?

"మౌనవ్రతం వహించావేమిటి ?"

"రేణూ! నేను పరాయిస్త్రీని పొగిడితే నీకు ఎలా వుంటుంది?"

"అవతలి స్త్రీ అర్హతనుబట్టి నేను రియాక్ట్ అవు తాను."

"ఏమో? నిన్న నువ్వు సత్యాన్ని హీరో అన్నప్పటి నుండి నాకు మనశ్శాంతి లేదు."

రేణు మనసులో ఏముందో గాని కిలకిలా నవ్వేసింది.

"హీరో అయిచూపించు" అన్నది కవ్వింపుగా. తరువాత ఇద్దరూ మాగజైన్స్ గురించి మాట్లాడుకున్నారు. ఆ సాయంత్రమంతా ఆమె యెదురుగా ఉందన్న తృప్తి అతన్ని కుదురుగా ఉంచింది.

వాసుకు ఒకటే తపనగా ఉంది. ఏదో ఘనకార్యం చేసి, రేణును మెప్పించాలని మర్నాడు ఈతదుస్తులతో రేణు బయలుదేరుతుండగా, తనూ బయలుదేరాడు. ఇద్దరూ వెళ్ళేసరికి ఇంజన్ శుభ్రం చేస్తున్నాడు సత్యం.

"ఏరా అన్నయ్యా! మబ్బుపట్టింది. పెద్దమ్మ రానిచ్చిందా?"

"రాకపోతే ఈ చిన్నమ్మ నా ప్రాణాలు తోడుతుంది కదరా!" అన్నాడు రేణును చూపుతూ.

"పెళ్ళికాకమునుపే ఇంతఅధికారము చలాయిస్తున్నారేమండీ, మావాడిపైన?" ఆ మాటలు వినటానికి తనకేమాత్రం ఇష్టంలేనట్టు బావిదగ్గరకు వెళ్ళిందామె.

"మళ్ళీ బావిలో దూకుతారా?"

"ఈసారి మీకేం భయము అక్కరలేదు. స్విమ్మింగ్ స్ట్యామ్ తెచ్చుకున్నాను." అని బావిలోకి దిగింది.

రేణు ఈతకొట్టి తల తుడుచుకుంటూ వచ్చింది.

"మొదటే ఇలా డ్రస్సు తెచ్చుకుంటే, ఆరో అనర్థం తప్పేదిగా?" అన్నాడు సత్యం.



"మరుపురాని అనుభూతికి దూరమయ్యేదాన్ని ..." అన్నది అస్పష్టంగా. కాని సత్యం విననేవిన్నాడు. వాసు కళ్ళు ఎరుపురంగుకు మారాయి రేణుకళ్ళు కాంతివంతమయ్యాయి ఆమాట అనేటప్పుడు.

సత్యాన్ని మెడబెట్టి గెంటివేయాలనిపించింది వాసుకు. బలవంతంగా తన భావాలను అదిమిపెట్టాడు. తన లోపాలు తెలుసుకోలేనంత మూర్ఖుడేం కాదు వాసు. శారీరకంగా బలహీనుడయినా విచక్షణా, ఆలోచనా ఉన్నవాడు. ఇంటికి వచ్చినా అతను మౌనంగా ఉన్నాడు. రేణుకు తోచదన్న సమస్యే లేదు. గోడలను, చెట్లను పలుకరించగలదు. సుబ్బి సమస్యలు వింటూ సానుభూతి చూపుతుంది. సలహాలు ఇస్తుంది.

వాసుకు మంటగా ఉంది. తనెందుకలా అందరిలో కలిసి తిరుగలేడు? ఆలోచిస్తుండగానే రమణమూర్తి, సత్యం వచ్చారు.

"చూడు సత్యం! నువ్వు ఇంటర్వ్యూకు వెళ్ళే కంపెనీలో పెద్దగా యెవరూ నాకు తెలియదు. వెళ్ళిరా. మెరిట్ ప్రకారమే అయితే నీకు తప్పక వస్తుంది."

"అలాగేనండీ!" సత్యం వినయంగా అన్నాడు.

"వచ్చేటప్పుడు రామస్వామిగారిబావ యూరియా ఇస్తాడు పట్రా."

వాసుకు అప్పుడు తన సమస్య గుర్తుకు వచ్చింది. మూర్తి దగ్గరగా వెళ్ళాడు.

“నాన్నగారూ!”

“ఏమిట్రా?” అన్నాడు ఆశ్చర్యంగా. ఆయనకు కొ కుతో పెద్దగా అటాచ్‌మెంట్ లేదు. ప్రేమఉన్నా తల్లి వ్యక్తంచేయడు.

“ఊర్కే కూర్చోవాలంటే విసుగ్గా ఉంది. నా గారూ!”

“మరి! యెటన్నా తిరిగివస్తావా?” నవ్వాడాయ

“కాదండీ! ఏదయినా ఉద్యోగం చేద్దామని.”

“అంత అవసరమా?”

“నాకంటె చిన్నవాడు సత్యం చేస్తున్నాడు ప ఉద్యోగానికి ప్రయత్నిస్తున్నాడు.”

“ఉద్దేశం మంచిదే—” మూర్తి మాట పూర్తికా పూర్వమే శారద వచ్చింది రుసరుసలాడుతూ.

“వాడంటే అనుభవములేని కుర్రాడు. మీ తెలి తేటలు ఏమయ్యాయి?”

“బావుందే. మధ్యలో నే నేం చేశాను?”

“మనముండగా వాడు ఉద్యోగం చెయ్యాల్సిన ఖర ఏంపట్టింది?” భర్తనా అడిగి కొడుకు భుజాలు ప్రేమగ నిమిరింది.

“వాసూ! యెక్కడో ఉద్యోగంచేసే ఖర్మ నీకే పట్టిందిరా? చిలకా, గోరింకలా మీరిద్దరూ మా కళ్ళముం తిరుగుతూ వున్నది ఖర్చు పెట్టుకోండి.” అన్నది. వాసు తల్లి



విప్పారినకళ్ళతో చూచాడు. యెందరు తల్లులు అలా అనగలరు? చదువుకాగానే ఉద్యోగంచెయ్యమని పోరుతారట. ప్రత్యక్షసాక్ష్యం సత్యం ఉండనే ఉన్నాడు.

“అమ్మా!” అన్నాడు గర్వంగా తల్లినిచూచి, సత్యం వంక చూచాడు. ఏదో పనిఉన్నట్టు వెళ్ళిపోయాడు అతను.

“జన్మజన్మలకు నీ కొడుకుగానే పుట్టాలమ్మా.”

“ఈ జన్మలో యెందుకు పుట్టానని అసహ్యించుకోక పోతే అదే పదివేలురా.” అంటూ యెందుకో చెమర్చిన కళ్ళుఒళ్ళు ఒత్తుకుని వెళ్ళిపోయిందామె. రమణామూర్తి యెందుకో మొదటిసారిగా కొడుకును పరీక్షగా చూశాడు.

## 8

ఆరోజు సుశీల వచ్చింది. శారద ఆనందము ఇంతా, అంతా కాదు. మూడురోజులుగా శ్రీనివాస్ పడకదిగటం లేదు. శారద సర్వంకోల్పోయినట్లు పడకదగ్గరే కూర్చుంది.

“రామ్మా, సుశీ!” అన్నది నిశ్చితంగా.

“అసలు జ్వరం యెందుకు వచ్చింది?” కూర్చుంటూ అడిగింది.

“జ్వరాన్నే అడిగితే సరి—.” రేణుమాట పూర్తిగా వెలువడకముందే విశాల నోరుమూసింది. చిన్నప్పటినుండి రేణుకు, సుశీలకు పడదు,

"రేణు వచ్చినదగ్గరనుండి ఒకటే తిరుగుడే, అ దస[illegible] కోతిపిల్ల." శారద అన్నది.

"అమ్మా! నువ్వు కోతివా?" రేణు విశాలనుఅడిగింది.

"నువ్వు ముందు ఇక్కడనుండి వెళ్లవే రాక్షసి పిల్లా!" విశాల కూతుర్ని బయటికి ఈడ్చుకుపోయి వదిలింది.

"బాగున్నావా విశాలక్కా? రేణు బుర్ర మరమ్మత్తు చేస్తాను. వదినా! వేడినీళ్ళు తీసుకురా." అన్నది సుశీల.

గదిలోజరిగే తతంగము చూస్తుంటే విసుగనిపించింది రేణుకు. మామగారింట్లో యెప్పుడూ యెవరికో ఒకరి[illegible] జ్వరంవస్తుంది. రెండురోజులు పడకవేస్తారు. ఏవోమాత్రలు ఇస్తారు తగ్గిపోతుంది. నెమ్మదిగా మేడదిగింది. అప్రయత్నంగా ఆమెకాళ్ళు పెరట్లోకి వెళ్ళాయి. పెరట్లో ఉన్న యెకరం పొలంలో ద్రాక్షతోట వెయ్యాలని ఉదయమునుండి గోతులు తీయించాడు సత్యం. కూలీలు వెళ్ళారు. చెమట ఒత్తుకుంటూ చింతచెట్టుకు చేరబడ్డాడు.

"హలో సత్యం!" అన్నది.

"హల్లో ..." కంగారుగా లేచాడు.

రేణు కిల, కిల నవ్వింది. పూలురాలినట్టుగా ఉందతనికి.

"భయ పడ్డారా!"

"ఉలికి పడ్డాను. ఇంట్లోకి వెడదామా?"

"ఇంట్లో ఉక్కగా ఉందనే వచ్చాను."



"ఫ్యాను వేస్తాను పదండి." రెండు అడుగులు వేశాడు.

"అబ్బ! యెంతపిరికి వారండీ....? షేమ్!"

"యెందుకు?"

"ఆడపిల్ల ఒంటరిగా కనిపిస్తే పరుగెత్తి పోవటమేనా?"

"మీరు మామూలుఆడపిల్ల కారు."

"నిజమా? మీకు రాక్షసిలా కనిపిస్తున్నానేమిటి? పిరికితనము కప్పిపుచ్చుకోవటానికి యెన్ని మాటలన్నా అంటారు."

"రాక్షసి కారు. మా అన్నకు వాగ్దత్తం కాకపోతే, యెందుకులెండి. యెప్పుడూ ఒంటరిగా ఉన్న పురుషుడి ధైర్యాన్ని సవాలు చెయ్యకండి. అది మీకు మంచిది కాదు"

"స్త్రీలు మీ రూహించినంత అబలలు కారు."

"గొంతులో సబలత్వమున్నా, పాపం! శరీరములో అబలత్వమే ఉంటుంది."

"ఓహో! అలాగా, పరీక్షకు నిలబడండి."

"క్షమించండి. మీరు నాకు వదినగారు."

"ప్చ్....ప్చ్. మరిది లక్ష్మణా!" అన్నది వెటకారంగా.

"ఆజ్ఞ! వదినగారూ!" అన్నాడు చేతులుజోడించి.

"అయ్యో! మరిదిగారూ! ఇవిగో నా పాదుకలు. నాకు

భారం అనిపిస్తున్నాయి. జాగ్రత్తగా తలపై పెట్టుకు ఇంటికి తీసుకురా. పుణ్యం వస్తుంది.” అన్నదికవ్వింపుగ చెప్పులు విడచి.

“చిత్తం...!” చలుక్కున చెప్పులు తలమీద ఉంచుకున్నాడు సత్యం. వాళ్ళిద్దరూ మాటల్లో మైమరచిపోయారు మరో వ్యక్తి చూస్తున్నారన్న సంగతే మరిచిపోయారు. రేణు అలా చేస్తాడని ఊహించలేదు.

“ఛీ ... ఛీ .....! సిగ్గులేదూ ?”

“సిగ్గు ఆడవారిసొత్తు”

“కాదు, పుట్టిన ప్రతిమనిషికీ సిగ్గూ, లజ్జా, అభిమానం కృతజ్ఞత ఉండాలి.” ఉలిక్కిపడి ఇద్దరూ చూచారు నిప్పులుకురిపిస్తున్న కళ్ళతో సుశీల నిల్చుంది.

“సుశీలత్తా!” ఆశ్చర్యంగా, అవమానం పొందినట్లు చూచాడు సత్యం.

“అత్తలు, దుత్తలులేరు ఇక్కడ. ఉన్నది ఒక్క నాసుకే అత్త. ఆ సంగతి గుర్తుంచుకో. యజమానులు కాబోయే భార్యతో పరిహాసాలా ?” హుంకరించింది.

“ప్లీజ్! అతనేం అనలేదు—” రేణుచెప్పే మాటలు వినకుండానే ఆమె వెళ్ళిపోయింది. సత్యంవంక చూడకనే రేణు నెమ్మదిగా నడిచివెళ్ళింది.

రేణు ఆశించినట్టు గొడవ ఏంజరగలేదు. భోజనాల వద్ద యెన్నడూ లేనిది వ్యవసాయానికి పెట్టుబడి, రాబడి లెక్కలు అడిగింది సుశీల.



“నాకేం నోట్లో కంప్యూటర్ ఉందా ? మొన్ననే సత్యం అన్నట్టు గుర్తు. ఈసారి వరిపంట అంత బాగాలేదని, రెండు మూడువేలు నష్టమేనని అన్నట్టున్నాడు” రమణమూర్తి అన్నాడు సాంబారులోంచి ములక్కాడలు ఏరుకుంటూ.

“అంతకాడికి ఈ వ్యవసాయము, ఈ ఖర్చులు ఎందుకట! యెవరికన్నా కౌలుకిస్తే హాయికదూ!”

శారద అన్నది రేణు ఒకసారి. తలెత్తిచూచి తలదించింది.

“నీ తెలివికి సంతోషించాల్సిందే శారదా!” అతను నవ్వాడు. ఇతరుల మూర్ఖత్వానికి అతనెప్పుడూ అలాగే నవ్వుతుంటాడు. అది గ్రహించిన శారద చిటపటలాడింది.

“నా తెలివితేటలు క్రొత్తగా రాలేదు.”

“చూడు, శారదా! వ్యవసాయము ప్రారంభించింది లాభాలు జుర్రుకుందామని కాదు. నా సంపాదనలో కొంత భాగము బీదలకు ఉపాధి కల్పించటానికి ఉపయోగపడుతుందన్న తృప్తికోసము”అన్నాడు, ములక్కాడలు చప్పరిస్తూ.

“ఓహో ! ఏమి ఉదారత!”

“నీ అభినందనలకు ధన్యవాదాలు” అన్నాడు.

“అన్నయ్యా, ఖర్చు అవుతుందో, లాభమే వస్తుందో అందరికేం తెలుసు? బంధువులతో పనిచేయించుకుంటున్నావని అందరూ అనుకుంటారు.” సుశీల అన్నది రుసరుస లాడుతూ.

"అబ్బ! యెంత డొంకతిరుగుడు." ఫక్కున నవ్వి
రేణు.

"ఏమిటమ్మా?" రమణమూర్తి అడిగాడు.

"ఒక్కమాటలో చెప్పనా మామయ్యా! సత్య
ఉనికి భరించలేకపోతున్నారు. అతన్ని పంపడానికి యి
అవస్థపడుతున్నారు." అన్నది.

నిజమా అన్నట్టు భార్యను, చెల్లిని మార్చి మా
చూచాడు.

"నోరుముయ్యి. మహా తెలిసినదానిలా మాట్లాడక
విశాల కసురుకుంది.

"చూడు పిన్నీ! జీవితానికి ఎడ్వెంచర్, వ్యాయామ
పనీ, అవసరము. నేను చీరలు, నగలు చూస్తూ రోజుకో
మారుస్తూ 'షో' కేసులో బొమ్మలా ఉండలేను." విసురు
అని వెళ్ళిపోయింది. రాత్రంతా నిదురపోలేదు రేణు.

మర్నాడు టీ తీసుకుని వాసుగదిలోకి వెళ్ళి
రేణు. అతను ఆరాధనాపూర్వకంగా చూచాడు.

"నువ్వు టీ తీసుకున్నావా? రేణూ!"

"ఊఁ! ఉండు కిటికీలు వేసి వస్తాను. వర్షం వచ్చే
ఉంది." రేణు కిటికీలు వేసింది. గాలి, దుమారం ఉధృతం
ఉన్నాయి.

"యెక్కడో పెద్ద వర్షం పడింది రేణూ! వా
వరణం చల్లగా ఉంది." అన్నాడు. సుశీల వచ్చి



స్వెట్టర్, మఫ్లర్‌తో. రేణు కళ్ళు వెళ్ళబెట్టింది. వాసు యెదురుచెప్పక వేసుకున్నాడు.

"మధ్యాహ్నము నేను ఉండను వాసూ! నిదుర మాత్రలు వేసుకో." అన్నది, రేణు అక్కడ లేనట్టే. సుశీలకు వదిన నిర్ణయము ఆమోదయోగ్యంగా లేదనిపించింది. వాసుకు ఏం తక్కువని, ఈ అమ్మాయిని పట్టుకుని ప్రాకులాడుతుందో అర్థం కాదు.

"ఏం కావాలి?" మళ్ళీ అడిగింది.

"ఏవయినా మంచి పుస్తకాలుంటే పట్రా అత్తా." అన్నాడు. అతని కళ్ళల్లో, పెద్ద బరువు దింపుకున్న భావం కనిపించింది. రేణు గంభీరంగా పేపర్ తిరగెయ్య సాగింది.

"కోపమా రేణూ!"

"అది కాదు, వాసూ! నిన్ను అంత సుకుమారంగా చూడటం యెందుకు?"

"ఏం అసూయగా ఉందా?"

"ఊహుఁ...! జాలిపడుతున్నాను నీ స్థితికి. మొగవాడు రఫ్ అండ్ టఫ్‌గా ఉండాలి." అన్నది దృఢంగా. వాసుముఖం నల్లబడింది. రేణు పుస్తకంతీసుకుని కూర్చుంది. ఇద్దరూ యెవరిఆలోచలో వారున్నారు.

సాయంత్రము మేడ దిగిన రేణు ఆశ్చర్యంగా కళ్ళు వెడల్పు చేసుకుంది. ప్యాంటు, బుషర్టులో తీరుగా దువ్విన క్రాఫుతో దొరబాబులా ఉన్నాడు సత్యం. అతను ఏదో రమణమూర్తితో మాట్లాడుతున్నాడు.

"నాకు ఆశగా లేదు పెదనాన్నా!"

"ఫరవా లేదురా. మేనేజింగ్ డైరెక్టరుతో చెప్పి చూస్తాను. వెళ్ళి విశ్రాంతి తీసుకో."

"ఒక్కసారి పొలం వెళ్ళి వస్తాను." ఇద్దరూ లేచారు. మూర్తి మామూలుగా రామస్వామిఇంటికి వెళ్ళాడు. సత్యం పొలంవైపు వెళ్లాడు.

రేణు యెంత త్వరగా నడిచినా అతన్ని చేరుకోలేకపోయింది. ట్రాక్టర్ షెడ్డులో పెట్టనందుకు నాగయ్యను కోప్పడ్డాడు.

"మనిషికి బట్టలు కూడా అందమే సత్యంబాబూ!" నాగయ్య కళ్ళింత అయ్యాయి.

"ఒరేయ్ మస్కా కొట్టి పని యెగవెయ్యాలని చూడకు. ఓయ్.... పోలీ, నాకు ఆకలిగా ఉంది. గ్లాసెడు అంబలి పట్రా."

రేణు వెనుకగా వెళ్ళి కళ్ళు మూసింది. అతను ఉలికి పడ్డాడు.

"నాపేరు చెప్పు- అమృతంఇస్తాను, అంబలికి బదులు."

"ఓ ... అమృతం, విషం ఏదయినా ఇవ్వగల సమర్థులు. మొదట చేతులుతియ్యండి రేణుగారూ."

"ఏమండి గారూ! నాపేరు ఒత్తి రేణండీ." అన్నది చేతులు వెనక్కుతీసుకుని.

"తెలుసండీ." అన్నాడు తిరుగుతూ. రేణు కళ్ళ



ల్లోని భావం చూచాక ఒక క్షణం అతని హృదయములయ తప్పింది. అతని కలవరపాటు చూచి సంతృప్తి చెందింది రేణు.

"సత్యం రోజూ! ఈ బట్టలేసుకో వెందుకు?"

"......"సూటిగా చూచాడు.

"నిజం సత్యం, యెంత బావున్నావో తెలుసా?" రెండడుగులు ముందుకు వేసి, అతని కాలర్ సవరించింది. "రేణూ!" ఉలిక్కిపడి దూరం జరిగాడు. అతని పిలుపు మాత్రము ఆమెహృదయ వీణ మీటి, మధురమైన రాగాలు ఆలపించింది.

"సత్యం... మరొక్కసారి... ప్లీజ్! మరొక్కసారి పిలువు." అన్నది మైమరిచినట్టు చూస్తూ.

"మీరు స్వప్నంలో ఉన్నారు. ఏమ్మాట్లాడుతున్నారో తెలియటం లేదు. ఇంటికి వెళ్లిపోండి." అతను చర, చరా అక్కడినుండి వెళ్ళిపోయాడు. దూరంనుండి నాగయ్య కళ్ళువెళ్ల బెట్టి చూస్తున్నాడు- సంగతేమిటో అర్థంకాక.

రేణుకు తెలుసు-సత్యం తనను అవమానించాలని అలా వెళ్ళలేదని, తన భావాలు గుప్త పరచటానికే అలా వెళ్ళాడని. నవ్వుకుని అతన్ని అనుసరించింది. అతను గుడిసెలోకి వెళ్ళి బట్టలుమార్చుకోవాలని బుషర్టు విప్పాడు.

రేణు విశాలమైన అతని వక్షం చూస్తూ తనను ఆహ్వానించినట్లు అనుభూతిచెందింది. స్వప్నంలో నడిచినట్లు

వెళ్ళి అతని హృదయముపై తలవాల్చింది. 'సత్తూ!' అన్నది కళ్ళు మూసుకుని.

ఆమెను దూరం జరుపబోయిన అతని చేతులు ఆమె చుట్టూ మరింత బిగుసుకు పోయాయి. కొన్ని క్షణాలు కాలం స్థంభించి పోయింది. ఆతని కౌగిలిలో నలిగిపోతున్న రేణుకు 'స్వర్గం' అనే పదానికి నిర్వచనం చెప్పుతున్నది. అయిదు నిమిషాల తరువాత అతను వదిలేశాడు. రేణు ఇంకా మైకం వదలనట్టు అతనివంక చూస్తూ నిల్చుంది. అతను చటుక్కున బయటికి వచ్చి వెళ్ళిపోయాడు. రేణు తేరుకుని బయటికి వచ్చి చుట్టూ చూచింది. సత్యం యెక్కడా కనిపించ లేదు.

రేణు ఆ మధురమైన క్షణాలు గుర్తు చేసుకుంటూ ఇల్లు చేరింది. తల్లి యెక్కడికి వెళ్లావని అడిగినా జవాబు చెప్పలేక పోయింది. రాత్రి అతని కోసం చూసింది. అతను భోజనానికే రాలేదు.

"ఏమ్మా, రేణూ! చాలా మౌనంగా ఉన్నావు?" మూర్తి అడిగాడు. నవ్వి ఊరుకుంది.

"వాసుకు ఒంట్లో బావుండలేదని దిగులేమో?" శారద హాస్యమాడింది.

"ఈకాలం అమ్మాయిలకు అంత ఆరాధన, దిగులు ఉంటే బాగుపడ్డట్టే." సుశీల అన్నది, రేణును సూటిగా చూస్తూ. రేణు అన్నం కెలికి తనగదిలోకి వెళ్ళింది. నిదుర రాదని తెలుసు. మనసు ఆలోచించటానికి అంగీకరించటం



లేదు. ఒకవైపు వాసు, రెండోవైపు సత్యం ఆమెను వూపిరి ఆడనియ్యకుండా వెంటాడుతున్నారు. మెల్లగా వాసుగదిలోకి వెళ్ళి గార్డినాల్ తెచ్చుకు వేసుకుని నిదురబోయింది.

శారద గొంతు తీవ్రతకు బలవంతంగా కళ్ళువిప్పింది.

"వీడికి మీఅండ దొరికి బాగా పొగరుయెక్కింది. ఇంటికివచ్చి చెప్పిపోగూడదూ?"

"వాడికేం అర్జెంటు పని ఉండి వెళ్ళిపోయాడో, రాణీ."

"యెంత అర్జెంటు పనిఅయితే మాత్రం సత్యం, సత్యం అంటూ కలవరిస్తారే. మీకైనా చెప్పిపోగూడదూ?" కారిడార్ లో దంపతులవాదం విన్న రేణు నిదుర చటాపంచలయింది. సత్యం వూరు వెళ్ళాడంటే చెప్పలేని నిరాశ కలిగింది. చెక్కిట చేయిచేర్చి అలాగే కూర్చుంది.

## 9

వాసు మామూలుగా తిరుగుతున్నాడు. రేణు అతనితో స్వేచ్ఛగా, మునుపటిలా మాట్లాడలేకపోతుంది.

"రేణూ!"

కిటికీదగ్గర కూర్చుని బయటికి చూస్తున్న రేణు ఇటు తిరిగింది. వాసు తెల్లని మల్లెపూవులాంటి బట్టలు వేసుకుని వచ్చాడు. ఏమన్నట్టు చూసింది.

"ఆడవారికి పెళ్ళిఅనగానే సిగ్గు ముంచుకువస్తుంది."

"పెళ్ళా? యెవరికి?"

"ఈ హాస్యం మరీబావుంది? హాల్లోకి వెళ్ళిచూడు
నవ్వుతూ వెళ్ళిపోయాడు వాసు. రేణు మెల్లగా క్రింద
దిగుతూ ఆఖరిమెట్టుమీద ఆగిపోయింది.

"అమ్మాయిపేరిట దివ్యమైన లగ్నం ఉంది, శా
శాస్త్రిగారు వేళ్ళులెక్క పెడుతూ పంచాంగం చూస్తు
కళ్ళుమూసి తెరువసాగేడు.

"మాకున్నది ఒక్కడే అబ్బాయి. దివ్యమై
ముహూర్తం ఉంటేనే చెప్పండి." అన్నది శారద.

"అదే-అదే-మన చిరంజీవి శ్రీనివాసుపేర కార్తీ
వరకు లగ్నబలం లేదండీ." అన్నాడు.

ఆమాట వింటూనే రేణు తేలికగా నిట్టూర్చి నె
దిగా పెరట్లోకి వెళ్లి సత్యంతిరిగే చోట్లు తమకంతో చూ
సాగింది. ఆరురోజులయినా సత్యం రాలేదు. ఆమె నిట్టూ
ర్చింది.

"రేణూ!" విశాల వచ్చింది.

"ఏమిటమ్మా?"

"మామయ్య ఏమనుకుంటున్నాడో. రేపు వె
పోదాం. మరి శ్రీనివాసేమో నిన్నుఉంచిపొమ్మంటున్నా

"రిజల్ట్సు వచ్చేవరకు ఉందామని ఉందమ్మా."

"సరి. నేను వెళ్ళిపోతాను. జాగ్రత్త! సుశీలకెందు
నువ్వు అంటే పడదు."



"పోనియ్యమ్మా. ఆవిడతో నేను కాపురంచేయాలా?"
అన్నది. తేలికగా నవ్వుతూ.

"ఆవిడ ఆరోప్రాణం అయిన వాసుతో కాపురం
చేయాలికదా?"

"వాళ్ళకు నేను నచ్చకపోతే నాకు బ్రతుకే లేద
న్నట్టు మాట్లాడకమ్మా." విసురుగా లేచిపోయింది.

"వెర్రిపిల్ల! యెలా నెట్టుకువస్తుందో!" అనుకుని లోప
లికివెళ్ళి పెట్టే, బేడ సర్దుకుంది.

మర్నాడు అందరూ వెళ్లి విశాలను రైలుఎక్కించి
వచ్చారు. విశాల పదిసార్లయినా రేణును హెచ్చరించింది.
శారద నవ్వింది.

"ఏమిటే పరాయిఇంట్లో వదిలినట్లు మాట్లాడ
తావు?"

"కాదే, శారదా! దానికి లౌకికం తెలియదు." కంట
నీరు నింపింది.

"నువ్వు నిశ్చింతగా ఉండు. వాసు, రేణు రెండుకళ్లు
నాకు."

"నువ్వు చూడవని కాదు లేవదినా! వాళ్ల అమ్మాయి
నడతమీద ఆమెకు నమ్మకం లేదు." అన్నది. రైలుకూతలో
విశాల వినలేదు. వింటే రెక్కపట్టి కూతుర్ని రైలులోకి
లాక్కునేది. తల్లి కనిపించినంతవరకు చేయిఊపింది రేణు.
ఎప్పుడూ పరాయివారిదగ్గర వంటరిగా ఉండలేదు. అందు
కని మౌనంగావచ్చి అందరితో పాటు కారుయెక్కింది.

"రేణూ! అప్పుడే అమ్మమీద దిగులు పెట్టుకున్నావా
శారద దగ్గరకు లాక్కుంది.

"లేదు ఆంటీ!" అన్నది కొంచెము దూరంజరుగుత
ఆ రాత్రి రేణు నిదురపోయేవరకు శారద దగ్గరకూరు
కబుర్లు చెప్పింది.

మధ్యాహ్నమంతా పేకాడుతూ కూర్చున్నారు. అలా
చోట కూర్చోవటం రేణుకు విసుగ్గా ఉంది.

"వాసూ! అలా షికారుకు వెడదాం." అన్న
లేస్తూ.

"అక్కడ సత్యంలేదు." అన్నది సుశీల కసిగా.

రేణు తీక్ష్ణంగా సుశీలవంక చూచింది. ఘాటు
జవాబు చెప్పాలనుకుంది. కాని తల్లి హెచ్చరిక గు
వచ్చి, ముఖం తిప్పుకుంది.

"రామస్వామిగారి ద్రాక్షతోటవైపు వెడదాం
నువ్వు చూడలేదుగా." అన్నాడు వాసు.

"పద." అన్నది చెప్పులు వేసుకుంటూ.

ఇద్దరూ మౌనంగా నడుస్తున్నారు. తనను కవ్విం
పలుకరించడేం? ఇట్లాంటి వ్యక్తిని జీవితాంతం యెలా భరిం
గలదు? ఇదొకరకం గంభీరత కాబోలు!

"వాసూ! నేనంటే నీ కిష్టమేనా?"

"అదేం ప్రశ్న? నువ్వంటే చాలా ఇష్టం. అమ్మ
వాళ నీవంటే, అంటే...." అన్నాడేగాని ఒక్క అంగు
ఆమెకు దగ్గరగా జరగలేదు.



ఇద్దరూ తోటంతా తిరిగారు. వాసుకు ఆయాసం
వచ్చేసింది.

"కాసేపు కూర్చుందాం రేణూ! ఉక్కగా ఉంది."

"వర్షం వచ్చేలా ఉంది. నువ్వు అనలే సుకుమారు
డవు." అన్నది. ఈమధ్య రేణు ఉదాసీనత, సత్యం ధైర్య
సాహసాలను పొగడటం చూచాక తనూ దృఢమైన ఆరోగ్యం
కలవాడేనని నిరూపించుకోవాలని వుంది.

"మరేం ఫరవాలేదు." అన్నాడు —అతని మాట
తోటే పెద్దవర్షం చినుకు ఒకటి పడింది.

"లే వాసూ! మబ్బు దట్టంగా ఉంది. తడిసి రోగం
తెచ్చుకున్నావో మా అత్తయ్య నన్ను కోతర వేస్తుంది.

"అత్తకోసము భయముగాని, నేను ఏమయినా ఫరవా
లేదన్నమాట." వాసు కినుకగా అడిగాడు. అంతలో చిను
కులు ఒత్తుగా పడసాగేయి. దగ్గరలో చెట్టుకూడా కనిపించ
లేదు.

"అబ్బా! యెంతహాయిగా ఉంది." పసిపిల్లలా రేణు
గెంతసాగింది.

"అమ్మాయిగోరూ! జలుబుచేస్తుంది" అరుస్తూ పని
మనిషి గొడుగు, రైన్‌కోటు తీసుకుని వచ్చాడు.
ఇద్దరూ గొడుగుక్రిందికి దూరాక, కావాలనే అతనికి దగ్గ
రగా జరిగింది. యెలాంటి స్పందన లేదు. మామూలుగానే
ఉంది.

BOOK CENTRE
Q. NO. B1 52
HUDA
BOOK NO.
HYD

శారద హడావుడి ఇంతా, అంతా కాదు. రేణు
విసుక్కుంది.

"నువ్వు వాడిని జాగ్రత్తగా చూస్తావనుకుంటే వే
వేషాలు వేస్తున్నావేమే?"

"ఏం మొలకెత్తడులే ఆంటీ! నేను తడిశేనుకదా
అన్నది మొండిగా. ఇద్దరి తలలు తుడిచి, వేడి కాఫీ, మా
ఇచ్చింది శారద. సుశీల కోపంగా రేణునే చూస్తుంది. రే
నిర్లక్ష్యంగా తల ఎగరవేసింది.

"నాకిలాంటి మందు లేం అలవాటు లేవు ఆంటీ
అన్నది. మందులులేకుండా మనుష్యులు బ్రతుకుతా
అన్నట్లు చూశాడు వాసు.

"వాము నూరిపోస్తుందా మీ అమ్మ?" సుశీల వె
కారంగా అడిగింది.

"మా అమ్మ వామునూరిపోస్తే సంతోషించాల్సిం
భర్త లేని స్త్రీ. కాని గజిటెడ్ ఆఫీసర్ మా మామయ్య
ఆయన పిల్లలకు కూడా ఇలా మందులు అలవాటుచే
లేదు. ఈ మందుల అలవాటు త్రాగుడులాంటిదే పిన్ని
రేణు దృఢమైన జవాబు విన్న సుశీలముఖము ఎర్రబడిం
అన్నా, వదినలు కూడా ఈమాత్రం జవాబు చెప్పరు. త
పెద్దరికము దెబ్బతిన్నదని కుమిలిపోయింది.

"అమ్మా, రేణూ! మీ మామయ్యకు కాస్త కా
ఇవ్వవే." శారద రేణును పంపించివేసింది.



తెల్లవారేసరికి విపరీతమైన జలుబు, జ్వరం పట్టుకున్నాయి వాసుకు. సుశీల వాడిచూపులు, వేడిమాటలు భరించలేకపోయింది రేణు. మధ్యాహ్నమంతా ఇద్దరు వదినా, మరదళ్ళు వాసుదగ్గరే ఉన్నారు. రేణు మూర్తితో పేకాట ప్రారంభించింది సాయంత్రమువరకు ఆడారు.

"నేను రామస్వామిఇంటిదాక వెళ్ళివస్తాను." అతను లేచాడు.

"ఉదయమునుండీ, ఆడుతూనే ఉన్నాము. ఇంకా మోజు తీరలేదా మామయ్యా?"

"శంఖులో పోస్తేనే తీర్థం అన్నట్లు రామస్వామితో ఆడనిది మనసు తృప్తిగా ఉండదు."

"కాని మామయ్యా-" ఆగిపోయింది.

"నాదగ్గర భయమెందుకమ్మా? ఏం సంగతి?"

"అదికాదు-బిడ్డలకు మీరిచ్చేవి ప్రేమానురాగాలు, సిరిసంపదలే కాదు మామయ్యా!"

"నాకు తెలుసమ్మా. అతడిని ఈ సంఘంలో ఓ వ్యక్తిగా తయారుచేయాలి"

"అవును. మీకు ఏకైకపుత్రుడే కావచ్చు. కాని సమాజములో ఒకవ్యక్తిగా అతనికి గౌరవము లభించదుగా. అదికాక సిరిసంపదలు శాశ్వతమా మామయ్యా?"

"రేణూ! అన్నీ నాకు తెలుసమ్మా. వాసు విషయములో మీ అత్తతో బ్రహ్మదేవుడుకూడా వాదించలేడు.

వాడిలోనే చలనమువచ్చి మంచి, చెడు తెలుసుకోవాలి అని, అతను వెళ్ళిపోయాడు. కోపమంతా తనక్రింది పెదవి చూపిస్తూ అక్కడే నిలబడిపోయింది రేణు

# 10

విశాలత్త వెళ్ళిపోయిందని మూర్తి ఉత్తరం అందుకుంటూనే వచ్చాడు సత్యం. తొలకరి జల్లులు కురిశాయి. జొన్న, సజ్జ, పెసలు పెట్టటానికి పొలమే తయారు లేదు. పెసలు వేయాలని రెండుమడులు దున్నాడు నాగయ్య. అతని నిర్లక్ష్యపుపనులకు విసుక్కున్నాడు.

"ఓ సత్యంబాబు! తరువాత నన్నందురుగాని, మీ పెద్దమ్మ భలేకోపంగా వుండారు."

"పెద్దమ్మ తిట్లు నాకు మామూలేగాని పొలం తయారయిపోవాలి."

"భోజనానికి వెళ్ళరా ఏం?"

"అమ్మ చద్ది కట్టించిందిలే." అన్నాడు నాగలివెంట నడుస్తూ. ఆ పొలంలోకి ట్రాక్టరుపోదు. పనిచేస్తుంటే ఆకలి కూడా అనిపించలేదు. అతనికి ఆరోగ్యంగా తిరుగుతున్న తండ్రిని చూచాక యెంతో తృప్తికలిగింది. ఆతృప్తికి కారకురాలు రేణు అనుకుంటాడు. ఆరోజు రేణు అలా కవ్వించి ఉండకపోతే, తను వెళ్ళేవాడేకాదు. కాని రేణు తన హృదయములో, ఆలోచనలలో శాశ్వతంగా వుండి



పోతుంది. ఆమె తలఆనినచోట ఆప్యాయంగా రుద్దుకున్నాడు.

"ఏమిటి బాబూ! నాగలి ఆపేసి పగటికలలు కంటున్నారు?" నాగయ్య అరిచాడు.

"ఏంలేదు- నీ పని కానియ్యి." నిజమే, రేణునుగూర్చి ఆలోచించడము పగటికలే. 'ఏదో రక్షించాడన్న అభిమానము కొద్దీ యువతికాబట్టి ఆవేశపడింది' అనుకున్నాడు. పని పూర్తిచేసేసరికి ప్రొద్దు ఏటవాలింది. నాగలి విడిచి, ఎడ్లకు మేతవేసి, ఓ పదినిమిషాలు ఈతకొట్టివచ్చి, కూర్చున్నాక ఆకలి నేనున్నానంటూ గుర్తుచేయసాగింది. తల్లి యిచ్చిన పొట్లాలు విప్పాడు - చేగోడీలు. అవి వాసుకు పెట్టమంది. పెద్దమ్మచేతిలో పడితే వాటికి పట్టేగతి ఊహించి, మెల్లగా తనే తినసాగేడు. పోలి గుర్తుకువచ్చింది.

"నాగయ్యా! పోలి నిట్టా రమ్మను. చేగోడీలు పెడతాను." అన్నాడు ఒక్కొక్కటి నములుతుంటే తల్లి ప్రేమంతా రంగరించిపోసిందేమో అనిపించింది.

"పెట్టండి" ఓ మృదువైనచేయి అతనిముందు విచ్చుకుంది అప్రయత్నంగా. కొన్ని చేగోడీలుచేతిలో పోసి, తలెత్తి నమలడం మరిచిపోయినట్టు చూశాడు.

"నువ్వా?"

"ఏం? అంతలా కళ్ళువెళ్ళబెట్టావు? నేను దెయ్యంలా కనిపిస్తున్నానా?" కిలకిల నవ్వుతూ ముందుకు వచ్చింది రేణు.

"రేణూ!" అస్పష్టంగా ఉంది అతనిగొంతు.

"అమ్మయ్య గుర్తించావు కదా!"

"నువ్వు... నువ్వు, ఊరు వెళ్ళలేదా?"

"ఓహో! నేను ఊరెళ్ళాననుకదా మీదా విరగ... అయిందని వచ్చావా?"

"రేణూ!" తేరుకున్నాడు. "నా పరిస్థితి మొం... అర్థం చేసుకోవు!" అన్నాడు మెల్లగా.

"ఏమిటబ్బా అంత దుస్థితి. ఉద్యోగమేగా" అన్న... అతనిసరసనే కూర్చుంటూ. కాస్తదూరము జరిగా... సత్యం.

"ప్రవరాఖ్యుల వారికి అభినందనలు. ఒక విషయ... చెప్పు. నే నంటే యిష్టంలేదా?"

"ఊఁ! మా అన్నయ్యకే వాగ్దత్తవుకాకపోతే..."

"పోతే..." కవ్వింపుగా అడిగింది.

"ఇప్పుడు చెప్పినా లాభంలేదు."

"అందరు సత్తు... సత్తు అంటే, బంగారమని వా... చాను. నీది సత్తుబుర్రే" అన్నది సున్నితంగా తల... మొట్టుతూ.

"బాబోయ్...! ఈ దెబ్బలు మా వాసు భరించలే... బుర్ర తడుముకుంటూ నవ్వాడు.

"అందుకే కదా, నిన్నుకోరి వచ్చింది." అన్నది, కా... దగ్గరగా జరిగి అతని రెండుచేతులు పట్టుకుంది.



"సత్యం! నేను ఇష్టపడి వాసును పెళ్ళిచేసుకుంటానని అనలేదు. పెద్దవాళ్ళు వాగ్దానాలు చేసుకుంటే నేను బాధ్యురాలినా! నా మనసు... వికసించిన మనసు.... నీ కిచ్చివేశాను. వాసుతో చనువుగా తిరిగానంటావేమో? అది అనురాగంతో కాదు. అందరితో నా క్లాసుమేట్స్- మామయ్య కొడుకులతో తిరిగినట్లే తిరిగాను. నన్ను నమ్ము. సత్యం!" ఆఖరిమాట అంటుంటే ఆమెగొంతు పూడుకుపోయింది.

"ఛ... ఛ....! నెరజాణాలా పోజులుకొట్టి" ఏడ్వడం నీకు తగదన్నట్టు ఆప్యాయంగా ఆమెచేతులు నిమిరాడు.

"రేణూ...! నేను వంచకుడిని కాలేను. వాసు నిన్ను ప్రేమిస్తున్నాడు."

"సత్యం! వాసుకు ప్రేమఅంటే తెలుసా? వాళ్ళ షో కేసులో ఉన్న రకరకాల అందమైన గాజుబొమ్మలలో నే నొకదాన్ని. వాళ్ళమ్మ నన్ను చేసుకోమ్మంది. చేసుకుంటాడు. వద్దంటే మానుతాడు."

"రేణూ!"

"నిజం, సత్యం. అతనుకూడా వాళ్ళింట్లో ఉన్న బొమ్మల్లో ఓ బొమ్మ. నాలాంటి దుడుకుపిల్ల ఆ గాజు బొమ్మను భద్రంగా దాచుకోలేదు."

"ఇద్దరమూ అతనికి ద్రోహము చేసినట్టు కాదా?"

"ఉహూఁ! నేను ఊరువెళ్ళగానే అమ్మచేత రాయిస్తాను- వాసుకు వేరే వాళ్ళ అంతస్తుకు తగిన సంబంధము

చేసుకోమని. వాసు పెళ్ళిఅయ్యాకే మనది" అన్నది, అతని చేతులు హృదయముపై ఉంచుకుంటూ. అతను ఆలోచనలో పడ్డాడు.

"ఏమిటి ఆలోచిస్తున్నావ్ ?"

"సంపదలు వదిలి, బాధ్యతలు నెత్తిన వేసుకుని తన వాళ్ళ బాధపడితే లాభంలేదు రేణూ!"

"నాకు లభించబోయే సంపద ఏమిటో నాకు తెలుసు."

"ఆనాడు బావిలోంచి పైకిలాగకపోతే ఆ స్పర్శలోని మధురానుభూతి ..."

"అది నీ ఒక్కదానికే లభించలేదు రేణూ!" అన్నాడు. అతని వాలకం చూస్తే గాలిలో తేలిపోతున్నట్టు ఉంది.

"సత్యం! వాసువివాహమయి, నీకు ఉద్యోగము వొచ్చేవరకు నిరీక్షిస్తుంటాను. నా సంగతికూడా పూర్తిగా మీ అమ్మగారితో చెప్పు."

"నీ కాబోయే కోడలు చాలా అందకత్తె, తెలివైనదనా ?" అన్నాడు కళ్ళు చిలికించి. కాని ఆమె గంభీరంగా జవాబు చెప్పింది.

"కాదు, నీ కాబోయే కోడలి తల్లిని భర్త వదిలేశాడని."

"రేణూ! అమ్మను నువ్వు చూడలేదు, జీవితాలను పరిశీలించడంలో నిపుణురాలు" అన్నాడు గర్వంగా.



"అయినా చెప్పు. తరువాత గొడవలు ఇష్టంలేదు" అన్నది, అతనిభుజముమీద గడ్డంఆన్చి. ఆమె తల అలా చేత్తోవంచి పెదవులు చుంబించి వదిలాడు.

"ఛీ... ఛీ...! నువ్వెంతో మంచివాడివిఅనుకున్నాను" అన్నది దూరంజరిగి చుట్టూచూస్తూ. నాగయ్య దూరంలో ఉన్నాడు. ఇటు చూడటం లేదు.

"ఇప్పుడు నేను చేసిన చెడ్డపని ఏమిటో సెలవిస్తారా?" అన్నాడు నవ్వుతూ.

"పైగా చెప్పాలట సిగ్గులేనివాడికి."

"అమ్మాయిలదగ్గర సిగ్గుపడితే ఆడిస్తారన్న సంగతి నాకు తెలుసు మేడమ్!"

"యెంతమంది అమ్మాయిలు తెలుసేమిటి ?"

"చాలామంది."

"ఊం!" అన్నది కోరగా చూస్తూ.

"అందమైన కళ్ళల్లో యెంత అసూయో" ఆమె చేతిని చెంపకు ఆన్చుకున్నాడు.

"చాలామంది అమ్మాయిలను చూచాను. ఒకే అమ్మాయి నా సర్వస్వం దోచుకున్నది" అన్నాడు.

"ఛో...." తన భావాలకు కళ్ళెం వేయటానికన్నట్టు అతన్ని వదిలి లేడిపిల్లలా పరుగెత్తుకుపోయింది రేణు. సత్యం నవ్వుతున్నాడు.

సత్యం అలాగే కూర్చుండిపోయాడు. తను ఊరు

నుండి వస్తూ అనుకున్న దేమిటి? జరిగిందేమిటి? క్షణక్షణాని మారుతున్న జీవితం యెంత చిత్రమో. నిన్న ఆ సమయానికి ఊర్లో తల్లిదగ్గర భారమైన హృదయముతో కూర్చున్నాడు. ఈ రోజు మెరుపులా వచ్చి తన జీవితం తళుక్కు మనిపిస్తానని, హృదయమంతా హాయిని నింపిపోయింది రేణు పోలినిపిలిచి చేగోడీలు, పులిహోరఇచ్చి పంపేశాడు. తలక్రింద రెండుచేతులు పెట్టుకుని వెల్లకిలా పడుకుంటే అతని కళ్ళ ముందు యెన్నో సుందర స్వప్నాలు సినిమారీళ్ళలా తి గాయి.

"ఏ టిది బాబూ! భలే హుషారుగా ఉన్నారు మనువు కుదిరిందా ?"

నాగయ్య అడిగాడు దూరంగా నేలమీద చతికిబడి పొగాకుకాడ సాపుచేస్తూ.

"ఊఁ!" అన్నాడు.

"అయితే వాసుబాబుగారి పెళ్ళిముందా, మీదా?"

నాగయ్యనోట వాసు పెళ్ళిమాట వినగానే ఉలిక్కిపడ్డాడు. నిజంగా వాసుకు రేణుఅంటే ప్రేమలేదా? తల్లి యిష్టప్రకారంగా వివాహం చేసుకుంటున్నాడా ? యెటూ తేల్చుకోలేపోయాడు. ఆ తరువాత రేణు కనిపించినా తప్పుకుతిరిగాడు. అతని అభిప్రాయము రేణు గ్రహించింది. తాము ఏమాత్రము బయటపడినా శారద ఊర్లోకిదన్న సంగతి తెలుసు



# 11

వాసుకు గండము తప్పిందని అందరూ యాదగిరి నరసింహస్వామిదర్శనం చేసుకువచ్చారు.

"ఇక నేను వెడతాను ఆంటీ!" అన్నది రేణు.

"పంపిస్తానే తల్లీ! యెలాగూ ఈ ఇంట్లో శాశ్వతంగా ఉండడానికే వస్తావుకదా" అన్నది శారదా.

"అబ్బో! యెంత ఆశ!" అన్నది రేణు.

"అవునే. కాలం మారిపోతుంది. మొగవారే అత్తవారిళ్ళకు వెళ్ళేరోజులు. మీరు, మీరు ఏకమయి ఏమైనా చేసుకోండి" శారదమాట పూర్తికాకపూర్వమే వాసు టెలిగ్రామ్ తెచ్చాడు హాల్లోంచి.

"కంగ్రాచ్యులేషన్స్! నువ్వు ఫస్టుక్లాసులో ప్యాసయ్యావు రేణూ."

"నిజమా ?" టెలిగ్రామందుకుని చూచి, ఆనందముతో కేరింతలు కొట్టింది.

"మా వాసు బి. ఏ. ఫస్టున ప్యాసయ్యాడు. ఏమిటా గంతులు" సుశీల నిరసనగా అంది. ఆమెకు హాస్యం, సంతోషం బొత్తిగా గిట్టవు.

"మీ వాసులా నేనేం జడపదార్థాన్ని కాను" అన్నది విసురుగా.

"సుశీ ! నువ్వు మరోగంటలో వెళ్ళిపోయేదానివి,

నా దగ్గర కూర్చుని, నీ అల్లుడికిచ్చే డైటు చెప్పు" శా
పిలిచింది.

"రేణూ! పెద్దవారున్నప్పుడు గెంతులు వెయ్యా
దమ్మా!" అన్నది మందలింపుగా. రేణుకు కళ్ళల్లో నీళ్ళు
గాయి. ఏం మనుష్యులో! ఏం గంభీరతనో! మామ ఇంటి
పోగ్రసువస్తే యెంత అల్లరిచేసేవారు అందరూ కలిసి.
అల్లరి భరించలేక ఓ యిరవై రూపాయలు చేతిలోపెట్టి
సినిమా, హోటల్ యెక్కడికిష్టం వుంటే అక్కడకు వె
మనేవాడు మామ. వాసువంక చూచింది. అతను హె
ఎన్‌సైక్లోపీడియా తిరగవేస్తున్నాడు.

మెల్లగా ఆమెకు తెలియకుండానే ఆమెకాళ్ళు పొల
వైపు వెళ్ళాయి. ఉదయము వర్షంపడి దారంతా బురద
ఉంది. సత్యం విత్తనాలలో ఏదోమందు కలుపుతున్నా
గుడిసెముందు. గాజులశబ్దం విని వెనుతిరిగాడు.

"అరే, రేణూ, నువ్వా? అదేమిటి అలావున్నావ్
చేతులు దులుపుకుని లేచాడు. అతని హృదయమును
కళ్ళల్లో ప్రాకిన మెరుపుబాణం, రేణు కళ్ళను తాకింది.

"సత్యం.... నేను .... నేను !"

"ఏమిటి నువ్వు? చెప్పు రేణూ ?" ఆదుర్దాగా అ
గాడు.

"నేను బి. ఏ. ఫస్టుక్లాసులో పాసయ్యాను."

"ఇంత మంచివార్త నీరసంగా చెబుతావేం?
ఆనందంతో చటుక్కున రేణును లేపి, గిరగిరా తిప్పాడు.



"ఏయ్... వదులు... వదలమంటే..."

"శుభవార్త చెబితే నోరుతీపి చేయాలికదా" ఆమె పెదవులు చుంబించి వదిలాడు.

"ఛో.... రావడం నాదే బుద్ధితక్కువ" అన్నది. కాని అప్పటివరకు మనసును ఆవరించిన మబ్బులు విడిపోయాయి. హృదయము మహాసాగరమయింది ఆనందముతో.

"నా హార్దిక అభినందనలు రేణూ!" అన్నాడు తన వైపు తిప్పుకుని. అతని పిలుపులోని తియ్యదనానికి ముగ్ధురాలయింది. అతని స్వరములో మృదువుగా మ్రోగే మంజీరముల ధ్వని వినిపించింది ఆమెకు.

"మౌనం వహించావేం రేణూ?" తలను దగ్గరకు లాక్కుంటూ.

"మనలో మనకు మర్యాదలెందుకు? ధన్యవాదాలు చెప్పలేదు. ఏమనుకోవుగా?", అతని. మెడపై తలవాల్చి అన్నది. అతనేం జవాబు చెప్పలేదు.

"నన్నేం చేయమంటావు సత్యం ?"

"నువ్వేం ఆలోచించావు ?"

"ఎం. ఏ. చదువుదామని ?"

"నీ ఇష్టం." అన్నాడు తలపై గడ్డం ఆన్చి.

"నీ అర్హతా, యోగ్యతా పత్రాలు ఇవ్వు. మామయ్యద్వారా ఉద్యోగ ప్రయత్నము చేద్దాము."

"చేసినా అంత దూరం రాలేను రేణూ! వాసు

మనసు కష్టపడకుండా యెలా చెప్పేస్తావో." అన్నాడు. రేణు మరేం మాట్లాడలేదు.

"మాట్లాడు రేణూ...!"

"నీ హృదయము చెప్పే మాటలు వింటున్నాను."

"ఏమంటుంది? ఏకాంతం కావాలంటుందా?"

"ఛీ.... ఫో...!" అతన్ని దూరం నెట్టి వెనక్కి పరుగెత్తింది.

"రేణూ!... ఆగు, నామాట విను."

"ఊహుఁ!...!" పొదకు పమిట చెంగు చిక్కుకుని పడిపోయింది.

"చెబితే వినాలనురి..." సత్యం వచ్చి చటుక్కున రెండు చేతులమధ్య యెత్తుకున్నాడు.

"దెబ్బ తగిలిందా?" ఆమె చెవి దగ్గర గుసగుసగా అడిగాడు. జవాబుగా చేతిని అతని మెడచుట్టూ వేసి కళ్ళు మూసుకుంది.

"చెప్పు రేణూ!"

హృదయము దగ్గర చూపింది. అతను గల గల నవ్వాడు. సామ్రాజ్యాలు గెలుపొందిన వీరుడిలా ఉందా నవ్వు.

"వదులు, నేను వెళ్ళిపోతాను."

"ఊహుఁ... నీ పాదాలు కందిపోతాయి."



"సత్యం!" అనురాగమంతా రంగరించి పోసినట్టుందా పిలుపులోని మాధుర్యము.

"యెంత దూరం యెత్తుకు మోస్తావు?"

"నువ్వు ఎక్కడికంటే, అక్కడికే."

"అలసిపోతావు" అన్నది. అతను నాల్గు అడుగులేసి, టక్కున ఆగిపోయాడు. అప్రయత్నంగా రేణును దింపాడు క్రిందికి.

"చూశావా! అప్పుడే అలసిపోయావు." కిల కిల నవ్వుతూ, ఇటు తిరిగి కొయ్యబారిపోయింది, యెదురుగా శిలాప్రతిమలా శ్రీనివాసు కనిపించాడు.

"వాసూ!"

"అన్నయ్యా...."

అస్పష్టంగా ఉన్నాయా గొంతులు. అప్పుడయినా వాసు మొగాడిలా రోషపడి రేణును తనదని లాక్కువస్తే బావుండు. అలా నిలబడిపోవటం, రేణుకు ధైర్యాన్నిచ్చింది.

"క్షమించు వాసూ! నేను నీకు తగను. ఆ మాట చెప్పాలని రోజూ ప్రయత్నిస్తున్నాను" అన్నది.

"రేణూ!" బొంగురు గొంతుకతో.

"అవును వాసూ. సత్యం తప్పులేదు. అతన్ని రెచ్చగొట్టింది నేను." అన్నది వాసు చేయి పట్టుకుని బ్రతిమలాడుతూ.

వాసు జవాబు చెప్పక వెనుతిరిగాడు. సత్యం మనసు కలత చెందింది.

"క్షమించరా అన్నయ్యా" అని మాత్రం అన్నాడు. అప్పటికే వాసు ముందుకు పోయాడు. రేణు అతన్ని అను రించింది.

"వాసూ! నాదొక్క మాట విను ?"

"ఇంకా వినడానికేం ఉన్నాయి ?"

"నా మనసు తెలుసుకోకుండా అమ్మ ఎప్పుడో చేసి వాగ్దానాలకు నేను బాధ్యురాలనా ?"

"ఆ విషయము మీ అమ్మనడుగు."

"అడుగుతాను బాబూ, ఆంటీకి క్షమార్పణ చె స్తాను" అన్నది.

"అంతా మోసం...దగా..." అన్నాడు కోపంగా.

"ఇందులో నేను చేసిన మోసం ఏముంది బాబూ 'నిన్ను ప్రేమిస్తున్నాను. నీవు లేనిది బ్రతుకలేను' అని ఎప్పు డయినా చెప్పానా ? నిన్ను అభిమానించాలని ప్రయత్ని చాను. నాకు చేతకాలేదు."

"కాదు... నీ ఆటలకు ... సత్యం కనిపించాడు అవునా ?"

"చూడు వాసూ! ఇష్టంలేని ఆడపిల్లను చేసుకు ఏం సుఖపడతావు ? మీ అంతస్థుకు తగినవారు కళ్ళకద్దు కుని పిల్లనిస్తారు."



"ఇన్నాళ్ళూ నీవు ఈ ఇంటి కాబోయే కోడలను కున్నామే. మాకు పరువూ, మర్యాదలు లేవా ?"

"నేరమంతా నాపైకి తోసివెయ్యండి బాబూ... మా అమ్మ భర్తకు విడాకులిచ్చిన స్త్రీ. ఆమెతో వియ్యము ఎవరూ కోరరు" అంది.

"అదంతా అమ్మ తేల్చుకుంటుందిలే."

"నీవు నన్ను క్షమించినట్టేనా !"

అతనేం మాట్లాడక చరా, చరా ఇంటివైపు వెళ్ళాడు. ఆయాసంతో సింహద్వారంవద్ద కూర్చుండి పోయాడు.

"ఏమిటి వాసూ! అయ్యయ్యో ఒళ్లంతా చెమటతో తడిసిపోయింది." శారద కొడుకునుచూచి కంగారు పడింది.

"అలా చూస్తావేం రేణూ! వెళ్ళి హార్లిక్స్ పట్టుకురా" అన్నది. రేణు ఇంట్లోకి వెళ్ళింది. ఆమె హృదయము తేలికగా హాయిగా వుంది. రెండు మూడు రోజులు నిందలు, శాపనార్థాలు తప్పవు. వాటికి తను సిద్ధపడాలి. వీళ్ళు వెంటనే సత్యాన్ని పంపేస్తే! అతనికి నచ్చచెప్పి, తన నగలమ్మి డబ్బు ఇవ్వాలి.

"హార్లిక్స్ కలుపుతున్నావా, నిదురబోతున్నావే" శారద పిలుపువిని, గబగబ హార్లిక్సు కలిపి తీసుకువెళ్ళింది. సుబ్బిని పిలిచి రమణమూర్తిదగ్గరకు పంపింది. అకస్మాత్తుగా మబ్బులుపట్టి కుండపోతగా వర్షం కురవసాగింది.

శ్రీనివాసుకు ఉన్నదుస్తులువేసి, వెచ్చగా పడుకోబెట్టింది శారద. అతను తను చెప్పదలచిన విషయము చెప్పలే పోతున్నాడు. అతని వాలకంచూస్తే రేణుకు మండి పోయింది.

"అమ్మా!" బ్లాంకెటు కప్పుతున్న తల్లి చేయి పట్టుకున్నాడు. అతని కళ్ళల్లో నీరూరింది. కాని విషయము చెప్ప లేదు. అప్పుడు శారదకు అనుమానము కలిగింది. రేణు అతన్ని ఏదో మాటని అవమానపరిచి ఉంటుంది. బయటి వచ్చేసరికి కారిడార్ చివర రేణు గంభీరంగా నిలబడి ఉంది.

"రేణూ! వాసు నా ప్రాణం అన్నసంగతి తెలుసా?"

తెలుసు అన్నట్టు తలాడించింది. ఒక్కసారి సూటిగా చూచి తలదించుకుంది.

"వాడిని ఏమన్నావ్ ?"

"ఏమీ అనలేదు. తనను వివాహము చేసుకోవటా ఇష్టంలేదని.... చెప్పాను" బలమంతా కూడదీసుకుని అన్నది

"ఏమన్నావ్ ?" ఉలిక్కిపడింది శారద.

"అవునాంటీ! వాసును వివాహము చేసుకోవటా యిష్టంలేదు." అన్నది దృఢంగా. శారద ఆ జవాబు జీర్ణించుకోవటానికి యాతనపడింది. రేణు పెద్దబరువు దించుకుంటున్నట్టు క్రిందికి వెళ్ళిపోయింది.

భోజనాలదగ్గర రమణమూర్తి ఒక్కడే మాట్లా



కబుర్లుచెప్పాడు. మిగతా ముగ్గురూ గంభీరంగా ఉండిపోయారు.

# 12

సాయంత్రము శారద యెక్కడికో వెళ్ళింది. రేణు అదే సమయమని మెల్లగా పొలంవైపు వెళ్ళింది. శారద ఇంత తేలికగా వదులుతుందనుకోలేదు. చాలా సంతోషంగా ఉంది.

"ఏమ్మా ఇలా వచ్చేవు ?"

నాగయ్య ప్రశ్న విని ఉలిక్కిపడింది. అతను తలపాగ మళ్ళీ కట్టుకుంటున్నాడు.

"సత్యం యెక్కడ నాగయ్యా? భోజనానికికూడా రాలేదు" అన్నది.

"అదేమిటి? ఇంటిదగ్గర అమ్మగారు చెప్పలేదా ? అతనికి ఉద్యోగం దొరికిందని అయ్యగారు ఉత్తరమిచ్చి పొద్దున్నే పంపించివేశారు."

రేణుకాళ్ళక్రింద భూమి కదలిపోసాగింది. అలా అయితే తనకు చెప్పిపోవచ్చుగా. ఇంకా ఏదో జరిగింది. ఒక్కసారి రేణు కళ్ళకు శారద అపర కైకేయిలా కనిపించింది. రమణమూర్తిని అడిగితే చెబుతాడా ? ఏమో ఆమె కళ్ళు నీటితో నిండిపోయాయి. తనెంత ఉత్సాహంగా వచ్చింది.

"ఆ బాబుకు మంచినౌకరి దొరకాలమ్మా! […]
చేయకపోతే తిట్టి చేయిస్తాడు. యెవరికాలులో ము[…]
గుచ్చుకున్నా సహించలేడు."

"నాగయ్యా!" ఆమెగొంతు జీరగా వినిపించి[…]
అతను ఏమిటన్నట్టు చూశాడు.

"సత్యం ఊరు తెలుసా?"

"తెలుసమ్మా యెందుకు?"

"ఒక్కసారి వెళ్ళి, అతను క్షేమంగా చేరినట్టు వా[…]
తీసుకురావాలి."

"అతను చేరేవుంటాడమ్మా" నన్నాడు. "ఇప్ప[…]
పొలం వదలటానికి వీలులేదు. మధ్యలో సత్యంబాబు
పంపారా? ఆ అయ్య నల్గురి పెట్టు" సత్యంబాబు సమర్థ[…]
శంకించే రేణును చూస్తే అతనికి నవ్వొస్తుంది.

"ఎలాగయినా సత్యంబాబును చూడాలి నాగయ్యా[…]

"మీరయితే హాయిగా బస్సులో వెళ్ళిరావచ్చు[…]
అన్నాడు. ఆలోచనలో పడింది. ఒంటరిగా అవివాహి[…]
ఒకరింటికి వెడితే ఏమనుకుంటారు? అతని క్లాసుమేటు[…]
చెబితే? ఛీ....ఛీ...! తరువాత వాళ్ళమ్మ ఏమను[…]
టుంది? ఆలోచిస్తూ యింటికి వచ్చింది. శ్రీనివాస్ తల్లి[…]
మాట్లాడుతున్నాడు. రేణును చూడగానే మామూలు[…]
పలుకరించాడు.

"షికారు కెళ్ళావా రేణూ?"



"ఊఁ!" అన్నది. శారద ప్రక్కకుర్చీలో కూర్చుంది.

"ఆంటీ! రేపు నన్ను ఊరు పంపించివెయ్యండి."

"తొందరేం?" రేణువంక తదేకంగా చూచింది. మంచిగంధంచెక్కలా ఉంటుంది అనుకుంది. గాలికి రేగిన ముంగురులు ఆమె నుదురుపై పడి అల్లరిపెట్టాయి, రేణు కళ్ళు చాలా పెద్దవి. కొందరికి పెద్దకళ్ళున్నా అందంగా ఉండరు. కళ్ళు విప్పితే అవతలవారు బెదిరిపోతారు. కాని రేణుకళ్ళు చంచలంగా కదులుతూ యెదుటివారిని అమితంగా ఆకర్షిస్తాయి.

"ఏమిటి ఆంటీ! అలా చూస్తారు?"

"ఏం లేదు" అన్నది కళ్ళువాలుస్తూ. రేణు తదేకంగా డ్రాయింగ్‌రూమ్‌లో ఉన్న షో కేసులోని అందమైన బొమ్మలను చూడసాగింది. గాజుబొమ్మలు మరీ అందంగా వున్నాయి. చిన్నప్పుడు గాజుబొమ్మలతో ఆడి, వాటిని పగులగొట్టి శారదచేత దెబ్బలు తినేదే, కాని రమణమూర్తి 'గాజుబొమ్మలు! పగలక ఏంచేస్తా'యంటూ వాదించిన ఘట్టం గుర్తుకు వచ్చింది.

"ఈ రోజు శుక్రవారం, సోమవారము ఊరు వెడుదువు గాని."

"అలాగే" అన్నది ఉత్సాహంగా. శారద వెళ్ళిపోయింది.

"వాసూ!"

"ఊఁ!..."

"నాపై కోపంగా ఉందా?"

"లేదు రేణూ! అసూయగా ఉంది. నీ అంత ఫ్రాంక్‌గా నేను ఉండలేను" అన్నాడు.

"వాసూ! నీ వివాహము అయ్యాకే నాది. తెలుసా" అన్నది. అతనేం మాట్లాడలేదు.

"వాసూ! మన మెప్పుడూ ప్రాణ స్నేహితుల్లాగ విడిపోదాము."

"ఊఁ!..." అన్నాడు ఎటో దూరంగా, కిటి లోంచి కనిపించే ఆకాశాన్ని చూస్తూ. ఆకాశము వంగినట్లు భ్రమ కలుగుతుంది ఎందుచేతో.

రేణు ఆలోచిస్తుంది. సోమవారము బండి ఎక్కించే వేస్తారు. సత్యాన్ని కలుసుకునేది ఎలా? రమణామూర్తి అడిగితే? అందరూ ఏం జరుగనట్టు ప్రవర్తిస్తున్నారు ఇదంతా నటనా, లేక తను నిరాకరించినందుకు సంతో షమా? ఏమీ అర్థం కాలేదు రేణుకు. ఇదివరకులా స్వత త్రంగా, స్వేచ్ఛగా తిరుగలేక పోతోంది. డ్రాయిం రూమ్‌లో పుస్తకాల రాక్ సర్దుతుంటే, అక్కడ ఓ పో కవరుంది. అది సత్యం తండ్రి రాసింది. వెనుక అడ్ర చూడగానే ఆమె కళ్ళు మిల మిలలాడేయి. అది మెల్లగా తీసి ప్రక్కన పెట్టుకుంది. రాత్రి పడుకోబోయే ముందు సత్యానికి ఉత్తరము రాసింది తన ప్రేమనంతా ప్రకటిస్తూ అతన్ని పొలం దగ్గర కలుసుకోక పోయినందువల్ల తన కలిగిన నిరాశ, అతని చేతుల్లో వాలి, అతని హృదయము



మీద తల పెట్టుకుంటేగాని తనకు శాంతి లభించదన్న సత్యం రాసింది. అలా రాస్తుంటే పేజీలకు పేజీలు నిండి పోతున్నాయి. ఉత్తరము కవర్లో పెట్టి పదే, పదే ముద్దు పెట్టుకున్నది, ఆ తరువాత నిశ్చింతగా నిదురపోయింది.

మర్నాడు లేచి తన సామానులు జాగ్రత్తగా, ఒక్కొక్కటీ సర్దుకుంది. ఇంత జరిగినాక శారద తనను మళ్ళీ ఈ ఇంటికి రానివ్వడం జరిగే పనికాదు. తను రాగానే, ఓ ముత్యాల నగల సెట్టు ఇచ్చింది శారద. అది తిరిగి ఇచ్చి వేయాలి. అది పెట్టె పై భాగములో పెట్టింది. మెల్లగా వంటింట్లోకి వచ్చింది. అక్కడ సుబ్బి వంట చేస్తుంది. శారద పెరట్లో చెత్తా, చదారం తీయిస్తుంది. గుమ్మములో నిలబడి, తొలుత తనకు, సత్యానికి పరిచయము కల్గించిన ఘట్టం గుర్తుకు తెచ్చుకోసాగింది.

# 13

బయట వర్షం జోరుగా కురుస్తుంది. శారద కిటికీలు వేసి వచ్చింది. ఆరోజు శనివారం కాబట్టి రాత్రి భోజనం చేయదు. భర్త మంచంపై కూర్చుంది. అతను చదువుతున్న పేపరు ప్రక్కన పెట్టాడు.

"మీరు పేకాట, పేపర్ తప్ప ఏం విషయాలు పట్టించుకోరా?"

"ఏం పని ఉంది?"

"రాత్రి రేణు అన్న విషయము చెప్పాను."

"అవును చెప్పావు. రేణు చిన్నపిల్లకాదు. బజార్లో దొరికే వస్తువు అంతకంటే కాదు. తనిష్టము...."

"ఊం!.... మీకు చెప్పడం నాదే బుద్ధి తక్కువ."

"ఇప్పుడు నేనేం చేశాను? వాసు బాధ పడుతున్నాడా?"

"వాడికంత ఆలోచనే ఉంటే, ఆ సత్యంగాడితో ఆ పిల్ల తిరిగేదా?"

"మరింకేమిటి, నీ బాధ? వాసుకు పెళ్ళికాదనా?"

"ఆస్తి, అందం ఉన్న వాసుకు కన్యాదానం చెయ్యడానికి బోలెడుమంది వస్తారు."

"మరింక ఆలోచన యెందుకు?"

"నాకు రేణును వదులుకోవాలని లేదండీ!"

రమణమూర్తి భార్యవంక చూచి పకా, పకా నవ్వాడు. చుర, చుర, చూసింది.

"మరి నీ మాటలకు నవ్వక ఏం చేస్తాము శారదా! తన కిష్టంలేదంటే వదులుకోవాలని లేదంటావేం? నాకు మొదటినుండీ యెందుకో రేణు వాసు భార్య అనుకుంటే ఇష్టంగా ఉండేది కాదు. యెన్ని విప్లవాలు వచ్చినా, స్త్రీ స్వాతంత్ర్యము అన్నా, స్త్రీ యెప్పుడూ తనకంటె బలవంతుడయిన పురుషుణ్ణే కోరుకుంటుంది. శారీరకంగానే కాదు మానసికంగా కూడాను. రేణు ముందు మనవాడు వెల, వెల పోతుంటాడు."



"ఆపండి మీ మాటలు."

"నీలో ఉన్న బలహీనతే అది. నిజాన్ని అంగీకరించలేవు. ఆ అమ్మాయిని ఓ కూతురుగా ఆదరించు..."

"ఊహుం!... ఇదన్నమాట మీరు చెప్పేది?" నాగుపాములా బుసకొట్టింది శారద.

"బలవంతుడని కాదు. యవ్వనోద్రేకముతో కళ్ళు మూసుకుపోయిన అహము. నా వాసుకంటె సత్యం ఏ విషయములో గొప్ప!"

"నీ ఆవేశం వదులు. ఆ అమ్మాయిని బలవంతంచేసే అధికారము మన కేం ఉంది? ప్రేమచరిత్రలు వినలేదా?"

"మీరు ఇంకా మాట్లాడకండి, నా ఒళ్ళు మండిపోతుంది. ఆ అమ్మాయిని బలవంతంచేసే అధికారం నా కుంది. నడివీధిలో వేలంవేసే అధికారం నాకుంది. నేను లేకపోతే విశాల ఏనాడో ఆత్మహత్య చేసుకునేది. రేణు పనిపిల్లగా మారేది.

"అలా నువ్వు ఆత్మవంచన చేసుకుంటే నా దగ్గర జవాబులేదు. అంత ప్రాకులాడి పెళ్లాడే ఖర్మ నా వాసు కేంపట్టింది?" యెదురుప్రశ్న వేశాడు మూర్తి.

"నా విషయము మీకు బాగా తెలుసు. విశ్వాస ఘాతుకాన్ని సహించను. రేణు నా కోడలు కావాలనుకున్నాను. అయితీరుతుంది."

"శారదా! వాసుకు ఒక్క తల్లి ప్రేమే కాదు. ప్రప
చములో నెన్నో కావాలి. వాడిని అసమర్థుడిని చేశావు
ఇంకా బలవంతపు పెళ్ళి యెందుకు? ఈ పెళ్ళి జరుగనివ్వను"
అన్నాడు.

"మీకు ఏం చేతయినా, కాకపోయినా నా మాటల
ఖండించడము వచ్చు. నా పెళ్ళయి ఇన్నేళ్ళయింది. మీ
అభిరుచుల కెదురుచెప్పానా ? అందరూ భర్త పేకాట ఆ
తాడు యెందుకు అదుపులో పెట్టుకోవన్నా, యెవరి స
దాలు వారివని ఏనాడూ మీ దారికి అడ్డురాలేదు."

"ఓ శారదా! నేను ఏమన్నాననీ!" పేకాట పే
రాగానే తగ్గిపోతాడు రమణమూర్తి. కీలెరిగి వాత పెట్టట
ఆమెకు బాగా తెలుసు.

"ఇంకేమనాలి? అందమయిన కోడలు రావాలని
తల్లికి ఉండదు? మనింటికి కోడలు వస్తుందేమోకాని రే
లాంటి అందమయిన పిల్ల రాదు."

"అందమైనవన్నీ కొని తెచ్చుకోవటానికి బొమ్మలా?"

"చిన్నపిల్ల. కొన్నాళ్ళుపోతే తను పోగొట్టుకో
బోయింది ఏమిటో తెలుస్తుంది."

"ఊం!" అన్నాడు సిగరెట్టుపొగ వదులుతూ
ఇద్దరు పడుకున్నా యెవరికీ నిదుర లేదు. భార్య లేవ
పూర్వమే లేచి మూర్తి సుశీలదగ్గరకు మనిషిని పంపాడు



సాయంత్రం అయ్యేసరికి విశాలా, ఆనందరావు దిగారు.
విశాలముఖము పాలిపోయింది.

"శారదా! నా రేణు...' నా తల్లి యెలా ఉందే?"

"రేణు ఆరోగ్యంగా ఉంది. నిన్ను అర్జంటుగా పిలి
పించాలని అలా టెలిగ్రామిచ్చానే." అన్నది శారద,
స్నేహితురాలు చేయిపట్టుకుని.

"యెంత హడలగొట్టావమ్మా. నీవు రమ్మంటే విశాల
కారణాలు అడుగుతుందా? పాపం! రెండురోజులుగా పచ్చి
మంచినీళ్ళు ముట్టుకోలేదు" అన్నాడు ఆనందరావు.

"ఈ రూపంగానైనా మీరు మా యింటికివచ్చారు.
సంతోషం." అన్నాడు రమణమూర్తి.

మేడదిగిన రేణు తల్లిని, మామను చూచి ఆశ్చర్య
పోయింది.

"ఏం మామయ్యా! ఇంత అకస్మాత్తుగా వచ్చారేం?
అందరు బావున్నారా ?"

"అంతా బావున్నారు రేణూ! నిన్ను చూడాలనిపిం
చింది." అన్నాడు.

అతిథి సత్కారాలు ఘనంగా జరుగుతున్నా రేణు
అశాంతిగా ఉంది. శారద తనను వదలలేదని తెలుసు. ఏం
చేస్తారు వీళ్ళు ? ఏంచేసినా తనకు బలవంతపు పెళ్ళి చేయ
రన్న నమ్మకము ఉంది. అందుకే నవ్వుతూ కట్టింపు ఉత్సా
హముతో తిరుగుతుంది.

# 14

మంచానికి నవారు బిగించి, చేతితో తట్టిచూచి మళ్ళీ పడుకున్నాడు సత్యం. సరస్వతమ్మ ఆందోళనగా అతనివంక చూచింది.

"సత్తూ !"

"ఏమ్మా ?"

"మూడురోజులనుండి అలా పడుకుంటున్నావు. పెద్దమ్మగారి ఊర్లో ఏం జరిగిందంటే చెప్పవేంరా?"

"అదే_! అవునమ్మా, యెలా చెబితే బావుంటుందని ఆలోచిస్తున్నాను" అన్నాడు.

"ఏమిట్రా ఆ పిచ్చివాగుడు !"

"అమ్మా...!" ఆగిపోయాడు. అతనికి తల్లిదగ్గర చనువుంది. ఇంటి విషయాలేకాక ప్రపంచ విషయాలు స్నేహితుల్లా చర్చించుకుంటారు. చనువేకాదు. తల్లిదగ్గర గౌరవము చూపిస్తాడు.

"ఏంలేదమ్మా! నేను వచ్చేవారం సిటీకి వెళ్ళి ఉద్యోగం సంపాదిస్తాను." మాట మార్చాడు.

"సరే! నీ యిష్టంవచ్చినప్పుడే చెప్పు. నా కవతల బోలెడుపనులున్నాయి." ఆమె వాకిట్లో యెండబెట్టిన మిరపకాయలవైపు వెళ్ళింది. ప్రతిసారీ వేసవిలోనే కారం కొట్టిపెట్టుకుంటుంది. ఈసారి కుదరలేదు, భర్త అనా



రోగ్యంవల్ల. యెండవచ్చినప్పుడల్లా బయటపెట్టినా తోడు కల్లాగే వున్నాయి.

"ఈపూట కాస్త నయమే. యెండవచ్చింది." అనుకుంది.

"అమ్మా ఉత్తరం!" పోస్టుమేన్ ఉత్తరంఇచ్చాడు. సరస్వతి ఆశ్చర్యపోయింది. తన కెవరు రాస్తారు? అప్పుడప్పుడు రాసే పెద్దకొడుకు సత్యం యిక్కడే వున్నాడు. అడ్రసు చూసింది. అది సత్యానికి. వెనక్కు తిప్పిచూచి ఉలిక్కిపడింది. ఆమె కళ్ళముందు పదేళ్ళపాప, తొస్సి పన్నుతో రెండు జడలతో నిలబడివున్నట్లనిపించింది.

"అత్తా!"

"ఏమిటమ్మా !"

"మరే....సపోటాపండు కోసివ్వు. ఛీ....! ఆ వాసు ఉత్తి పనిదొంగ. చెట్టెక్కితే పడతాడట."

"ఊఁ!" ముద్దుచ్చే ముఖం, మైమరపించే మాటలు క్షణం సరస్వతిని మైకంలో ముంచాయి. ఆ పిల్లలో తన యిద్దరి పిల్లలను చూసుకోగల్గింది. దగ్గరకు లాక్కుని ముద్దు పెట్టుకుంది. సపోటాపండు తెప్పించి పెట్టింది- ఈ సంఘటన పది, పన్నెండు సంవత్సరాలక్రితం జరిగింది. అప్పుడు ఓ పల్లెటూరు పెళ్ళికి వెళ్ళుతూ శారద, చెల్లెలిని కొడుకుదగ్గర ఉండమని పిలిపించింది. పిల్లలను తండ్రిదగ్గరే వదిలేసి వచ్చింది.

ఆ తరువాత రేణు గురించి అనుకోవటం తెలియని విషయము కాదు. ఆ రేణు రాసిన ఉత్తరానికీ సత్యం అకస్మాత్తుగా రావటానికీ చాలా సంబంధం ఉందని అర్థం అయిపోయింది. తన స్థితి మరిచిపోయిన సత్యంపై కోపము కూడా వచ్చింది. వెంటనే విచక్షణ మేలుకుంది. వయసు, మనసు రెండూ అదుపులో ఉండటం కష్టము.

"సత్తూ....!"

"ఏమ్మా!" లేచి వచ్చాడు.

"ఒక విషయము చెప్పరా...? నీ కిష్టము లేకపోయినా నిజమే చెప్పాలి."

"నీ దగ్గర అబద్ధం యెప్పుడయినా చెప్పానా? అమ్మా! అలా అని సత్యహరిశ్చంద్రులము కాము. కొన్ని పరిస్థితులలో అబద్ధం ఆడవలసివస్తుంది." అన్నాడు.

"ఇక్కడ అబద్ధం ఆడవల్సిన అవసరంలేదు. రేణు నీకు ఉత్తరం రాసింది, అంత చనువు యెక్కడిది?"

సత్యం తలయెత్తిచూచి మళ్ళీ దించుకున్నాడు.

"నీ ఉత్తరం చేతిలో పట్టుకుని నిన్నేదో చేస్తున్నానని అనుకోను. నీ ఉదాసీనతకు..." తల్లి బాధపడటం ఇష్టంలేదు. అందుకే తలవంచుకుని జరిగింది క్లుప్తంగా చెప్పాడు.

"యెంత పని చేశావు సత్యం. పెద్దమ్మకు నా



మొదటినుండీ భేదాభిప్రాయము అడ్డు గోడలా మా మధ్యలో ఉంది. అది భేదించలేని ఇనుపగోడను చేశావు కదయ్యా." అన్నది.

"క్షమించమ్మా...! రేణు ఆకర్షణనుండి తప్పుకోలేకపోయాను. అది బలహీనతే కావచ్చు."

"నేరం అని నేను అనలేదురా" ఆవిడ తలపట్టుకుని కూర్చుంది.

"పెదనాన్న యేమన్నారు?"

"యేమన లేదమ్మా! 'వాసు, రేణుల సంగతి తేలేవరకు నువ్విక్కడ ఉండటము మంచిదికాదు' అన్నారమ్మా."

"ఊఁ...!" ఉత్తరం ఇచ్చింది. అది తీసుకుని లోపలి గదిలోకి వెళ్ళిపోయాడు సత్యం.

సరస్వతమ్మకు అక్క సంగతి తెలియనిది కాదు. ఆమెకు ప్రతి విషయములో ఇతరులకంటె ప్రత్యేకంగా ఉండాలనే తపనతో, శ్రీనివాసును ప్రాణమున్న బొమ్మలా చేసింది. ఆ బొమ్మ అలంకారప్రాయమేనని తను గ్రహించాక, రేణు గ్రహించడంలో వింతేమీలేదు. రమణమూర్తి చాలా మంచి స్వభావము కలవాడు. ఒక్క పేకాటపిచ్చి వల్ల భార్యతో బలవంతంగా ఏకీభవిస్తాడు. తమ వివాహాలు అయిన క్రొత్తలో జరిగిన యెన్నో సంఘటనలు కళ్ళముందు కదిలాయి. అలాగే కూర్చుంది.

సత్యం ఇప్పటికి పదిసార్లు చదివి ఉంటాడు. రేణు రాసిన ఉత్తరాన్ని. మరోసారి చదివాడు. అటు, ఇటు దొర్లి కళ్ళముందు పెట్టుకున్నాడు.

"ప్రియమైన సత్తూ!

ఏయ్!... నిన్న బంగారం అందామనే ఉంది. కాని నాకు చెప్పి వెళ్ళావా? దొంగా! నాకు తెలుసు, నువ్వు యెందుకు వెళ్ళావో? నేను విషయమంతా శారద ఆంటీకి చెప్పాను. ఆమె బాధ పడింది. నేను ఊరు వెళ్ళటాని అంగీకరించింది. శ్రీనివాస్ సంగతి తెలుసుగా. నిర్లిప్తంగా ఉండిపోయాడు. నీ స్పర్శానుభూతులు గిలిగింతలు పెడుతూ నన్ను నిదురకు దూరం చేస్తున్నాయి. నువ్వు మొద్దులా నిదురబోతున్నావు కదూ!" ఇంకో ప్రక్కకు దొర్లా సత్యం. నవ్వుకున్నాడు. నీకు యెలా చెప్పాలి రేణూ! కళ్ళుమూస్తే నీ కలలు వస్తున్నాయని, కళ్ళు తెలిస్తే నీ వూహాలు- మళ్ళీ మొదలు పెట్టాడు.

"హాయిగా నిదురపో. నీవు ఉద్యోగంగురించి దిగులు పడకు. నేను మామయ్య దగ్గరకు వెళ్ళగానే, నా నగలమ్మి డబ్బు పంపిస్తాను. డబ్బు తీసుకోవటానికి నేను కాదంటావు పెళ్ళికొడుకుల వేలంలో తేలికగా యాభై వేలు పలు తుంది...."

'దగ్గరుంటే నలిపి వేద్దును. ఎంత మాటన్నది!' అను కున్నాడు కాని వెంటనే తండ్రిమాటలు గుర్తుకువచ్చాయి 'కట్నం తీసుకోవటం ఇష్టంలేదు. కాని మరి అమ్మాయి



కివ్వాలికదా! ఇద్దరికి వస్తే, ఇద్దరమ్మాయిల కివ్వాలి' రేణుది యెంతయినా సమగ్రమైన అవగాహనము అనుకున్నాడు.

"మరి నేను ఎం. ఏ.లో చేరుతున్నాను. మనిద్దరము ఉద్యోగాలు చేస్తేనే, సంసారము గడుస్తుంది." ఉత్తరాన్ని హృదయానికి హత్తుకున్నాడు. యెంత తీయని వూహ! తను, రేణు... ఆలోచించలేక పోయాడు.

"ఆడవారు ఉద్యోగంచేస్తే యింటి విషయాలలో ఆసక్తి ఉండదనీ, సాయంత్రం ఇద్దరూ ఈసురో మంటారన్న అపవాదు నీ రేణు తొలగిస్తుంది. ఏయ్ బుద్ధావతారం నవ్వుకుంటున్నావు కదూ! రేణు అన్నది చేసి చూపుతుందోయ్... సత్తయ్యా! నీ పర్మిషన్ లేకనే చేరుతున్నానని కోపమా! నువ్వు కోపగిస్తే చూడాలి. ఇక ఉండనా, తీపి, తీపి..." నీ రేణు.

అది పదిసార్లయినా ముద్దుపెట్టుకొని ఉంటాడు. అలాగే పడుకున్నాడు. గోలగా అరుపులు వినిపించాయి. పిల్లలు బడులనుండి వచ్చినట్టున్నారు. నిన్న మొన్నటిలా విసుగనిపించలేదు. తల్లి పిలువకముందే లేచి భోజనానికి వెళ్ళాడు.

"అన్నయ్యా! అహా! ఏమిటి వింత? మాతో భోజనానికి వచ్చేవే" వేళాకోళం చేసింది పాప. పాపపేరు శ్రీలత యెవరికీ ఆ పేరు గుర్తుండదు.

"అమ్మా, పాపమ్మా! ఏం తెలుగు మాట్లాడేవే? అందుకే పద్ధెనిమిదేళ్ళు వచ్చినా మెట్రిక్కులో ఈదుతున్నావు."

"నువ్వు యెవర్ని ఉద్ధరిస్తున్నావు, బి. ఏ. పాసయి వీధులుపట్టుకు తిరగటంలే." అన్నది పాప.

"అమ్మా! లాభంలేదమ్మా. పాపకు పెళ్ళి చేయాలి" అన్నాడు హాస్యంగా.

"ఆఁ! చేసినట్టే వుంది." అన్నది తల్లి నిర్లిప్తంగా. ఆమె 'ఆఁ.' పదం అతని గుండెలను చీల్చుకుపోయింది. మాట్లాడక చిన్నచెల్లెలు విజయప్రక్కన కూర్చున్నాడు.

"అన్నయ్యా! మాకు కొత్తమాధ్య టీచర్ వచ్చాడు. బాగా చెబుతాడు" తమ్ముడు విక్రమ్ అన్నాడు. చర్చ దానంతట అదే పుస్తకాలపైకి మళ్ళింది. భోజనాలుకాగానే అందరూ వెళ్ళిపోయారు. సత్యం వంటింట్లో తల్లిదగ్గర కూర్చున్నాడు. తండ్రి మధ్యాహ్నము వస్తే అలసట అని అన్నం తీసుకువెళ్ళిపోతాడు.

"అమ్మా!"

చారుపోసుకోబోయిందల్లా తిరిగి చూచింది.

"పెద్దమ్మకు రేణు అంతా చెప్పిందటమ్మా... రేణు ఉత్తరము చదువుతానా?" అన్నాడు.

"అక్కరలేదు. అక్కయ్యసంగతి మీకు తెలియదురా, నాకు బాగా తెలుసు." అన్నది తల పంకిస్తూ.



"యెంత తెలిసినా, రేణు కిష్టంలేనిది ఏంచేస్తుందమ్మా?"

"నీకెలా చెప్పేదిరా? సుశీలకు తక్కువ మార్కులు వస్తే, పనికట్టుకుని వెళ్ళి, మార్కులు వేయించడమొక్కటే కాదు. యెంత హంగామా! మనమయితే అభిమానముతో మనల్ని తిట్టుకుంటాము. అంత పట్టుదలకూడదు" అన్నది. అన్నము కలుపుతూ.

సత్యం తల్లిమాటలు యెప్పుడూ నిర్లక్ష్యంచేయడు. కాని, ఈసారి రేణు తలపులలో పడి 'అమ్మది అనుమానము. అయినా రేణును శాసించే అధికారం పెద్దమ్మకు ఎక్కడిది?' అనుకున్నాడు. అతని హృదయము యెక్కడికో యెగిరిపోయింది.

## 15

ఆనందరావు సెలవులేదంటూ ప్రయాణంఅయ్యాడు. వారంరోజులుగా అతను యెన్నివిధాలుగా నచ్చచెప్పాలో అన్నివిధాలుగా శారదకు నచ్చచెప్పాడు. శారద యెన్ని రకాలుగా ప్రతిఘటించాలో అన్ని రకాలుగా ప్రతిఘటించింది.

"మొదటినుండీ అనుకున్న సంబంధం. జనము నవ్వరా?"

"మనవాళ్ళుచేసే మొదటిపొరపాటు అదే శారదా!

పుట్టగానే ఆడపిల్లకు సంబంధాలు వెతుకుతారు. అది పెళ్ళిగాక మనసు యేమిటో యెవర్ని ఇష్టపడుతుందో అన్న ఆలోచన ఉండదు."

"మనసు! మనసు మన చేతిలో ఉందన్నయ్యా! మొన్నటివరకు వాసూ, వాసూ అంటూ రేణు ప్రాణం పెట్టలేదూ?"

"ఒక యువతీ యువకుడూ చనువుగా ఉన్నంత మాత్రాన వారు పెళ్ళిచేసుకుంటారని భ్రమించే కాలము కాదమ్మా! అదికాక రేణుస్వభావము తెలియదా! సాధారణ యువతుల్లా, మొగపిల్లవాడిని చూడగానే పమిటసర్దుకునే బాపతు కాదమ్మా!"

"అని మీరు అనుకోగానే సరా! వాసుకన్న కాస్త బలంగా, ఆరోగ్యంగా ఉన్నాడని సత్యాన్ని ప్రేమించానంటుంది. రేపు ఇంకా అందమైనవాళ్ళను చూస్తే సత్యాన్ని ఇష్టపడదు." అన్నది హేళనగా.

"అలాంటి చంచలస్వభావురాలు కాదు రేణు. మా ఇంట్లో ఉన్నారు మొగపిల్లలు. అమ్మాయి క్లాసుమేట్లు ఉత్తరాదివారు. ఒకరినిమించి మరొకరు అందమైనవారు. యెప్పుడూ వారిపట్ల ఆకర్షింపబడలేదు" అన్నాడు.

విశాల, రమణమూర్తి ప్రేక్షకుల్లా కూర్చున్నారు. వాసు, రేణులు తమ తమ గదులలో కూర్చుని క్రింద ఏమి జరుగుతుందో, చూడాలని కుతూహలం ఉన్నా మర్యాదకు కట్టుబడి ఊరుకున్నారు.



ఈసారి తనదగ్గర మాటలులేనట్టు భర్తవంక చూచింది. కాని వెంటనే రానున్న ప్రమాదం గుర్తించింది. తనకు అనుకూలంగా మాట్లాడకపోయినా, ప్రతికూలంగా మాట్లాడటానికి వెనుతీయడు. సుశీల అసలే తొందరస్వభావముకల అమ్మాయి. కార్యశూరత యెరుగనిదని శారద భావన.

"అది కాదన్నయ్యా! నేను నీకు విశాలవంటిదాన్నే. మా వాసుకు అమ్మాయి దొరకదనికాదు. రేణు నాకిష్టమొచ్చే, అబ్బాయికి ఇష్టమయిన అమ్మాయి. ఈ అమ్మాయిని కాదని వాడు సుఖంగా ఉండగలడా?"

"దివ్యంగా ఉంటాడు. కాకపోతే కొన్నాళ్ళు వ్యధగా ఉంటుందేమో ఈ పెళ్ళి జరిగితే ఇద్దరికీ అసంతృప్తే. ఇద్దరికీ అశాంతే" అన్నాడు. అదికాక వాసును నేను చాలా విధాలుగా ప్రశ్నించాను. అతనికి స్వంతఅభిప్రాయమంటూ పెద్దగాలేదు. 'అమ్మ బాధపడుతుంది' అంటాడు" అన్నాడు ఆనందరావు.

"అంతా రేణులా బరితెగించి, యెంతతోస్తే అంత చెప్పేస్తారా? నా వాసు అలాంటివాడు కాదు."

"అందుకే అమ్మాయికి నచ్చలేదు."

ఆ మాట శారదహృదయానికి ఘాతంలా తగిలింది. తను కొన్నవస్తువులకు యెవరూ వంక పెట్టరు. తన అభిరుచి అలాంటిది. ఈనాడు ఈ పిల్లపిల్ల తన పెంపకము పనికిరానిదయ్యిందా! ఆమెపళ్ళు పటపట కొరికింది. రేణు యెలా

బయటికి పోతుందో చూస్తాను అనుకుంది. ఆమె ఏది జరి
వద్దని ఆశించిందో అదే జరిగింది. అనుకోకుండా సుశీ
వచ్చింది.

"ఆనందరావుగారా! అంతా బావున్నారా?"

"అప్పుడే పెద్దదానిలా కనిపిస్తున్నావేం సుశీలా!"
అతను సుశీలను పరీక్షగా చూశాడు. చంపలదగ్గర నెరసి
జుట్టూ, వదులయిన దవడలు.

"వయసు రావటంలేదూ?"

"అవుననుకో. సంసారజంజాటంవున్న మాలాంటి
వారికి ఆలోచనలు, వాటిభారం త్వరగా వృద్ధుల
చేస్తుంది."

"ఆ జంజాటంలో ఓ విధమైన తృప్తి, సుఖంఉన్నా
యని యెందుకు అనుకోరు. ఒంటరితనముకూడా భయంక
మైనదే. అందరూ సమావేశం అయ్యారు. వాసు పెళ్లి
ముహూర్తం పెడుతున్నారా ఏం?"

"అంత అదృష్టమెక్కడిది సుశీలా! ఆ పాడుపిల్ల
చూడు."

విశాల బావురుమంది. క్లుప్తంగా విషయము చెప్పా
ఆనందరావు.

"దాని కింత చర్చ అనవసరము. ఒకరిని ఒకరు యి
పడనప్పుడు బలవంతం చెయ్యటం అనవసరము. అదికా



ఇప్పుడు ప్రాధేయపడి పెళ్ళిచేయాల్సినంత దౌర్భాగ్యం
వాడికేం పట్టింది?" అన్నది తీక్ష్ణంగా.

"అదికాదు సుశీ...!" శారదమ్మ అడ్డుపడింది.

"ఏదికాదు! ఇంక ఈ పెళ్ళినిగూర్చిన చర్చ అన
వసరము" అన్నది సుశీల. ఆమెకు అన్నా వదినలంటే విప
రీతమయిన గౌరవముంది. కాని ఇప్పుడే ఆమె గ్రహిస్తుంది.
వారి విపరీతమైన వెర్రిప్రేమకు బలి అయింది తను. ఏ
వరుడూ తనకు తగడని, తనో ఆకాశంనుండి వూడిపడిన
తారక అన్నట్టు చూచారు. అప్పుడు వయస్సులేనందున
తనూ అదే నమ్మింది. గర్వించిందికూడాను.

"అవును. మనవాసుకు వారం తిరక్కుండానే మరో
సంబంధం చూస్తాను" అప్పుడు నోరు విప్పాడు రమణ
మూర్తి.

అందరూ ఒకేఅభిప్రాయానికి వచ్చారు. ఆనందరావు
లేచాడు.

"పైకి వెళ్ళి రేణుని ప్రయాణంకమ్మను. సాయంత్రం
వెళ్ళిపోదాం."

"ఇక మళ్ళీ మనము కలుసుకునేదెప్పుడో? పాత
స్నేహితులమే కదా! నాల్గురోజులుండి వెళ్ళు" శారద అడి
గింది. సుశీల కా విషయము సుతరాము గిట్టలేదు. విశాల
ఏమంటుందోనని చూచింది.

"అలాగేలేవే. నన్ను అపార్థంచేసుకోకు. శారద అమ్మాయిపెళ్ళి విషయము తప్పించి, ఏదయినా చేస్తాను."

ఆనందరావు వెళ్ళిపోయాడు. శారద, విశాల ము పటిలాగే కష్టసుఖాలు చెప్పుకుంటున్నారు. సుశీల వె తోటలో కూర్చుంది. ఆమె మనసు చాలా అశాంతి ఉంది. అలాంటప్పుడు ఏదయినా పుస్తకము చదువటం పాటే, పుస్తకంమీదకూడా దృష్టి ఉంచలేకపోతుంది. ఆ పాదాలను చల్లని స్పర్శ గిలిగింతలు పెట్టింది. తలెత్తి చూచింది. రేణు వంగి పాదాభివందనము చేస్తుంది.

"రేణూ!"

"ఆంటీ! మిమ్మల్ని సరిగ్గా అర్థంచేసుకోలేదు. క్షమి చండి. మీ కరుకుదనము, వాసుపై అభిమానము చూ ఏమేమో ఊహించుకున్నాను."

"ఫరవాలేదు, రేణూ! నీ ధైర్యాన్ని అభినంది న్నాను. అంత ధైర్యం నాకే ఉంటే" ఆగిపోయింది. ఆ చూపులు యెక్కడో ఉన్నాయి. రేణు రెండు మూడుసా పిలిచి వచ్చేసింది.

'పాపం! సత్యం ఢిల్లీ అడ్రసుకు ఉత్తరము రా ఉంటాడు' అనుకుని, వెంటనే ఇక్కడ జరిగిన విషయాలు రము రాసింది. చివర్న 'మన వివాహము కాగానే నమ రించవల్సింది యెవరికో తెలుసా? దేవుడికి కాదు, దే రూపంలో ఉన్న సుశీల ఆంటీకి.' అని ముగించి, ఆ రా తృప్తిగా నిదురబోయింది.



# 16

"రేణూ!"

"ఏమిటి, ఆంటీ?" వెనుతిరిగింది. బట్టలు సర్దుతున్న రేణు. శారదమ్మ గుమ్మములో నిల్చుంది. ఏదో గళ్ళహాండ్లూమ్ చీరలోకూడా అందంగానే ఉంది రేణు.


"ఒక్కసారి నా గదిలోకి వస్తావమ్మా."

"అలాగే ఆంటీ" రేణు సూట్‌కేస్ మూత వేసి వెళ్ళింది. శారద మంచముపై కూర్చుంది. మంచము నిండుగా నగలున్నాయి. ఎఱ్ఱ డబ్బాలు, నలుపురంగు డబ్బాలు ఉన్నాయి. "యెవరివి ఆంటీ?"

"ఇంకెవరివి? ఈ యింటి కాబోయే కోడలివి. ఈ వందనపు సెట్టు నాకు మా అత్తగారిచ్చారు. మిగతావన్నీ నేను నా కాబోయే కోడలికి చేయించాను. ఇవికాక నావి వనకేగా?" అన్నది.

రేణు వాటివంక విస్ఫారిత నేత్రాలతో చూచింది. శారద నవ్వుకుంది. తెల్ల రాళ్ళసెట్టు కెంపులు, ముత్యాలు పొదిగినవి. పచ్చలు, పగడాలు, ముత్యాలు పొదిగిన రకరకాల నగలున్నాయి. ప్రక్కనే బంగారువడ్డాణం, ఏ సెట్టు పెట్టుకుంటే, ఆ సెట్టుకు మాచయ్యే రాళ్ళబిళ్ళలు ఉన్నాయి. లెక్కలేనన్ని బంగారునగలున్నాయి.

"యెలా ఉన్నాయి రేణూ?"


గోరు
వెచ్చని

"వండర్‌ఫుల్ ఆంటీ! నా కిన్నిరకాల నగలుం యని మొదటిసారి తెలిసివచ్చింది" అన్నది.

"కొడుకుల వివాహాలు అనగానే వెళ్ళి ఏవో కొ టమో, లేకపోతే ఓ అయిదువేలు నగలక్రింద ఇస్తున్నా మనో అంటారమ్మా! ఇంత శ్రద్ధగా యెవరు చేయిస్తారు!"

"ఈ ఇంటికివచ్చేకోడలు అదృష్టవంతురాలు ఆంటీ! అన్నది. 'ఈ శ్రద్ధ, ఈ అతియే శ్రీనివాసును పరాన్నజీవిగా చేసింది' అనాలనుకుని, తనకెందుకు అనుకుంది.

"ఇదిగో ఈ బీరువా నిండా చీరలే. ఇవి సిటీలో అంగట్లోను దొరకవు. నేను ప్రత్యేకంగా, యెవరి దగ్గర డిజైన్లు నేయించాను."

బీరువాతీసి చీరలు చూపింది. శారదమ్మ అన్నమా లలో అతిశయోక్తిగాని అబద్ధంగా లేవు. నిజంగా అవి అ రూపంగా యెన్నతగిన చీరలు. రేణుకు మంచిని యె చూచే స్వభావముందిగాని, అవి స్వంతం చేసుకోవాల దురాశ యెన్నడూ లేదు. శారద తృప్తికోసము వా మెచ్చుకుని వచ్చింది.

రేణు వెళ్ళగానే వాసు గదిలోకి వచ్చాడు.

"ఇవన్నీ యెందుకమ్మా తీశావు?"

"రేణుకు చూపించడానికి."

"ఇంకా రేణుకూ, మనకు ఏం సంబంధం ఉంది?" వాసు నిర్లిప్తంగా అడిగాడు.



"వాసూ! శారదంటే మీలాంటి దద్దమ్మ కాదురా. అనుకున్నది సాధించి తీరుతుంది. నువ్వు కాస్త చురుకుగా వుంటే నాకు సగము బాధ తప్పేది. రేణు వచ్చిన దగ్గర నుండి వంటిగా వదిలివేశావు. చూడు వాసూ, దగ్గరగా తిరిగి మాట్లాడితే మనసులు కలుస్తాయి" అన్నది.

"తనకిష్టం..."

"బోడి యిష్టం. అదేదో పైపై ఆకర్షణలే. ఇవన్నీ చూచిందా, ఈ పాటికే తన నిర్ణయానికి విచారిస్తుంది. నువ్వు కాస్త దగ్గరగా మసలు. మన ఆస్థివివరాలు చెప్పు." అన్నది.

"నాకే తెలియవు కదమ్మా."

"నేను చెబుతానురా" కొడుకును లాక్కుపోయి, ఆస్తివివరాలు వివరంగా చెప్పింది.

"ఫరవాలేదు. కావాలంటే ఇంకా నాల్గు జోడించి చెప్పు." వాసు తల్లివంక ఆశ్చర్యంగా చూచాడు. ఈ రోజు ఆమె కొత్తగా కనిపించింది. అతనికే అవమానంగా ఉంది- ఆడపిల్లలా తన పెళ్ళికోసం అమ్మ తాపత్రయపడటమా? తల్లికి యెదురుచెప్పే శక్తిలేదు. మెల్లగా వెళ్ళిపోయాడు. రేణూ, మూర్తీ పేకాడుతున్నారు. తలనొప్పి అని విశాల పడుకుంది.

"రేణూ! రేపు వెళ్ళిపోవాలా?"

“అవును వాసూ! పనేంలేదుగా. నువ్వూ ఢి[ల్లీ]
రాకూడదూ?” అన్నా, శారద పంపదని తెలుసు.

“అమ్మ నన్ను విడిచి ఉండలేదు, రేణూ!”

ఆమె తలయెత్తి పరీక్షగా చూచి నవ్వింది. ఆ నవ్వు లోని హేళన ఒక మూర్తే గమనించాడు. అతనికి అక్క డుండాలని అనిపించలేదు. మెల్లగా లేచివెళ్ళిపోయాడు.

ఇద్దరే మిగిలారు. రేణు పేకముక్కలను కలుపు సాగింది. ఇద్దరికీ ఏం మాట్లాడాలో తెలియదు. అయిదు నిమిషాలు మౌనంగా దొర్లిపోయాయి.

“వాసూ! ఉత్తరాలు రాస్తుంటావుకదూ ?”

“రాస్తాను.” అన్నాడు. “రేణూ! నువ్వు ....నువ్వు... తొందరపడుతున్నావేమో?” అన్నాడు తడబడుతూ. తల్లి చెప్పిన ఆస్థి వివరాలన్నీ పాఠము అప్పగించినట్టు చెప్పాడు గబగబా. “అంత ఆస్థికి యజమానివి కావాలని లేదా రేణూ ?”

రేణు అతన్నే పరీక్షగా చూసింది. ఆమె హృద యాన్ని అంతవరకు ఆవరించిన నిశ్చింత, హాయి యెగిరి పోయాయి. ఇందాక తనకు నగలుచూపిన శారద కళ్ళ ముందు కదిలింది.

“వాసూ! ఒక్కమాట చెప్పనా ?”

“చెప్పు రేణూ!”



“నువ్వు అమ్మనీడలో తిరగడము మానెయ్యి. నీ స్వంతంగా ఆలోచించు. వివాహానికి ఆస్థిపాస్తులు ముఖ్యం కాదు వాసూ! మనసు” అన్నది నిరసనగా చూస్తూ.

“రేణూ !”

“ఏం నేనన్న మాటలు చేదుగా ఉన్నాయా? నేను అనుఅనుక్షణం వేయికళ్ళతో పురుషుడిని రక్షించుకోవటం కాదు కోరుకునేది, అతను తన్ను చూచుకోవాలి. ఇప్పటి కయినా మీ అమ్మ ప్రేమతో నీ చుట్టూ కట్టినగోడలు ఛేదించకపోతే లాభంలేదు” అన్నది.

అతనికి అర్థంఅయీ కానట్టు ఉంది. పరీక్షగా రేణును చూచి, బయటికి వెళ్ళాడు. ఆ క్షణంలోనైనా, రేణును దగ్గ రగా తీసుకుని నాకు వాగ్దత్త అయిన అమ్మాయి మరొకడిని యెలా ప్రేమిస్తుందని నిలదీస్తే బావుండేదేమో? వాసుఅలా చెయ్యలేదు. రేణుకు మంటగా ఉంది. ఛీ... ఛీ.... ! ఏం మనుష్యులు! డబ్బుచూపి లొంగదీయటమా ? శారదపై ఏమూలో ఉన్న సద్భావము హరించుకుపోయింది. పెట్టెలో బట్టలు సర్ది వేసింది. త్వరగా వెళ్ళిపోవాలి. వీరి మాటలతో అలసిపోయాను అనుకుంది.

## 17

రేణుకు మెలకువ వచ్చేసరికి నాల్గుగంటలే అయింది. ప్రక్కకు తిరిగి చూచింది. తల్లిలేదు పడకమీద. రాత్రి అన్నమాటలు గుర్తుకువచ్చాయి.

"ప్రశాంతంగా శారదను నచ్చచెప్పి వెళ్ళిపోదాం" అన్నది. బహుశః నచ్చచెప్పటానికి లేచి వెళ్ళివుంటుంది అనుకుని ప్రక్కకు తిరిగింది. రాత్రి కలలోకి వచ్చి, తన మాటలతో, చేతలతో గిలిగింతలు పెట్టిన సత్యం గుర్తుకు వచ్చాడు. 'యెదుట కన్పించినప్పుడు నీ పని చెబుతా?' స్వగతంలా అనుకుని నవ్వింది. ఆమె ఊహలు యెక్కడికో పోతున్నాయి. ఆమె ఊహలను చెదరగొడుతూ తల్లి ఏడ్పు గొంతు కీచుగా వినిపించి ఆ ప్రశాంతవాతావరణములో,

రేణు దుప్పటిలాగేసి బట్టలు సరిచేసుకుని, గబాగబా బయటికివచ్చింది. బాల్కనీలో రెండు ఆకారాలు మసగ్గా కనిపిస్తున్నాయి.

"శారదా! అంతమాటనకే. నాకు ప్రియాతిప్రియమైనదానవు" విశాలగొంతు దీనంగా ఉంది.

"శుష్కప్రియాలకేంలే..." శారదగొంతు నిరసనగా ఉంది.

"నిన్నలా నమ్మించేది. రేణు నా ఒక్కగా నొక్క కూతురు. దానికోర్కె తీర్చడం తల్లిగా నా ధర్మముకాదా! తండ్రి లేనేలేడు."

"పిచ్చిదానా! తల్లిగా నీ ధర్మం నీవు నెరవేరుస్తున్నావా? ఓ, గతిలేనివింట దాన్ని పడవేయటమే నీ ధర్మమా? నన్నుచూడు తల్లిగా మా వాసుకు యెన్ని అ ర్యాలో? ఈనాడు నిజంగా చెప్పాలంటే మీరు ప్రాధే



పడాల్సిన తరుణము. నేనే ప్రాధేయపడుతున్నాను. ఎందుకోసం? తల్లిగా నా కొడుకు కోర్కె నెరవేర్చడంకోసం."

"శారదా! రాత్రినుండి ఒకటేమాట అంటావు. తల్లిగా నా కూతురికోర్కె నెరవేర్చడం నా ధర్మం!"

"కాదని నేనన్నానా? కూతురు బురదగుంటలో దిగుతుంటే రక్షించి పైకి తియ్యాల్సిన బాధ్యత నీకుందని చెబుతున్నాను."

"బురదగుంటో, సరోవరమో? కాలమే నిర్ణయిస్తుంది" అన్నది పమిటచెంగుతో కళ్ళుతుడుచుకుంటూ.

వారి మాటలనుబట్టి రాత్రినుండి వారు అలాగే కూర్చున్నారని తెలిసిపోయింది. రేణు ఆశ్చర్యపోయింది. ఒక అమ్మాయికోసంకూడా ప్రాధేయపడుతూ భగీరథ ప్రయత్నంచేసేవారున్నారన్నమాట!

"విశ్వాసఘాతకులు. చేసినమేలు మరిచిపోయే హీనులు అని యెన్నడూ అనుకోలేదు" చివాల్న లేచింది శారద.

"ఆంటీ....!" అది కేక కాదు, పెడబొబ్బ...గర్జన! రేణు స్విచ్ కోసం వెతికి లైటు వేసింది.

"ఏమన్నావ్ ఆంటీ?" రేణుకళ్ళు నిప్పులు కక్కుతున్నాయి.

"ఉన్నమాటే అన్నాను. మీ అమ్మను అందరూ

వెలివేసిననాడు... ఆదుకోకపోతే... పాతసంగతులు బహుశ వినటం ఇష్టంలేదు కాబోలు! ఈనాడు-మామయ్యా అంటూ వెంటతిరిగే ఆనందరావు- మీ అమ్మ ఏడుస్తున్నా లెక్క చేయక 'ఆడది అణగి మణగి ఉండాల'ని సలహా యిచ్చాడు. ఆనాడు మేం లేకపోతే...."

"శారదా....!" చెప్పవద్దన్నట్లు దీనంగా చూచింది.

"నువ్వు అడ్డురాకు విశాలా! మీ అమ్మ ఆత్మహత్య చేసుకునేది. నువ్వు... నువ్వు... మీ మామయ్య ఇంట్లో పని పిల్లలా పడివుండేదానివి."

"ఆంటీ... ప్లీజ్! మా అమ్మను మాటలతో చిత్రవధ చేయకండి. మీకు కావల్సింది నేనుకదా... సరే... మీ యిష్టంవచ్చినట్లే కానియ్యండి! వాసును వివాహము చేసుకుంటాను. నా మాటకూడా చూడకు నువ్వు...."

"రేణూ!" విశాల లేచింది.

"అమ్మా! నువ్వేం అడ్డుచెప్పకు. ఒకరి ఉపకార భారము జీవితాంతం మొయ్యాల్సిన దుర్గతి నీకు వద్దమ్మా!" ముందుకు వెళ్ళి తల్లి కళ్ళు ఒత్తింది.

"నామాట విను రేణూ...!"

"ఇంకొక్కమాట మాట్లాడినా నాపై ఒట్టే! నా జీవితం నేను మలచుకుంటానమ్మా!" తల్లి భుజముపై తల వాల్చి ప్రశాంతంగా జవాబు యిచ్చింది. రేణు స్వరం తీవ్రంగా వినిపించిందేమో వాసు, మూర్తి వచ్చి గుమ్మ



ములో నిల్చున్నారు. వారికంటికి రేణు ఇంతయి, ఇంతింతయి, చాలా పెద్దగా యెదిగిపోయినట్లు కనిపించింది.

"ఆంటీ! యెవరూ, యెన్నడూ చెప్పుకోలేనంత ఘనంగా జరిపించండి నా పెళ్లి. మీకు కావల్సింది ప్రపంచానికి చూపించటమేగా- అందరూ నిన్ను కొనియాడాలనేగా. అందమైన కోడలు, అంతకంటె ఘనమైన పెళ్లి అనుకునేలా చెయ్యి." గబగబా అక్కడినుండి వెళ్లిపోయింది.

"ఏమిటిది శారదా!" మూర్తి ప్రశ్నకు శారద జవాబు యివ్వలేదు.

"శారదా! ఈ పెళ్లి జరగదు" అన్నాడు కఠినంగా.

"నా మాట వినండి. ఈ పెళ్ళి జరక్కపోతే నా శవాన్ని చూస్తారు మీరు."

"నీ బెదిరింపులు నా దగ్గరసాగవు."

"అవును లెండి. అందరి పెళ్ళాలలా నేను రోజూ ఏడుస్తూ, దెప్పుతూ, మీ పేకాటను దుమ్మెత్తిపోస్తే, భార్యంటే ఏమిటో తెలిసివచ్చేది" అన్నది కంటతడిపెట్టుకుని. మూర్తి కరిగిపోయాడు. అతని బలహీనతే అక్కడుంది.

"బలవంతంగా యెందుకు వప్పిస్తున్నావంటే కోపం వస్తుందేం? అమ్మాయి కిష్టమయితే నీ ఇష్టము" అన్నాడు. వారిని అక్కడే వదిలి క్రిందికి వచ్చాడు. నెమ్మదిగా ఆలో

చించినమీదట, అతనికి ఈ బలవంతపు వివాహము ఆపడమెలాగో అర్థం అయింది. సిగరెట్టు పారేసి, డ్రైవర్ని లే సుశీల దగ్గరకు పంపాడు.

అందరూ గంభీరంగా ఉన్నా రేణు ఎప్పటిలా నవ్వుతూ ఫలహారము చేస్తుంటే మూర్తి ఆ అమ్మాయి వ్యక్తిత్వానికి, నిగ్రహానికి జోహార్లు అర్పించకుండా ఉండలేకపోయాడు.

"మామయ్యా! మీరు రాకూడదూ? ఒకసారి ఢిల్లీ వెళ్ళివద్దాము" అన్నది.

"అలాగేనమ్మా" అన్నాడు, ఆమె కళ్ళల్లోకి సూటిగా చూడలేక.

"ఆంటీ! నీకు అనుకూలంగా ఉండే తారీఖు చెప్పు."

"నాకు అనుకూలమెందుకే? నేను ఆఫీసుకు వెళ్తానా? వి. అయి. పి. నా?"

"వాళ్ళకంటె నువ్వేం తక్కువ? ఇక్కడి వ్యవహారాలు చూసుకోకూడదూ?" అన్నది.

"హల్లో...! ఏమిటింత ఆలస్యంగా ఫలహారాలు చేస్తున్నారు?" సుశీల నవ్వుతూ వచ్చింది. సుశీల రాకకు ప్రతిసారీ ఆనందంగా వెలిగిపోయే శారదముఖం ఈసారి వెలవెలబోయింది.

"ఏరా వాసూ! అలా పేలిపోయావేం? నేనిచ్చిన మల్టీవిటామిన్ మాత్రలు మానేశావా?"



"లేదత్తా! వేసుకుంటున్నాను" అన్నాడు వాసు. అతను ఇబ్బందిగా కదిలాడు.

"ఈసారి నేను చెప్పి పంపగానే హైద్రాబాద్ రావాలి. డాక్టర్ కేడకర్ వస్తున్నారు. ఆయనకు నిన్ను చూపించాలి" అన్నది.

"మంచిదత్తా!"

"వదినా, ఏమిటంత మౌనంగా ఉన్నావ్? ఒంట్లో బావుండలేదా?"

"ఏం లేదు. ఏదో అలసట" అన్నది భర్తవంక కొరకొర చూస్తూ. అతను ఆమెను చూడనట్లే ఒక్కొక్క గుక్క కాఫీ త్రాగాడు.

"అదేమిటి విశాలక్కా! నీ కళ్ళు అలా ఉన్నాయేం? ఏదయినా జబ్బు చేసిందా?"

"ఆంటీ!" రేణు జవాబు ఇచ్చింది. "భారతదేశములో పుట్టటమే ఆడదానికి మొదటి జబ్బు. భర్త దుష్టుడయితే ఏడ్వాలి. పిల్లలు ధూర్తులయితే విచారించాలి. మన బాధ్యత పెంచడమువరకే అని ఊరుకునే తల్లితండ్రులెందరు? చెప్పు."

"ఏమిటే! వేదాంతము మాట్లాడుతున్నావే" సుశీల పక్కున నవ్వింది. ఆ తరువాత అందరూ ఆచి, తూచి మాట్లాడారు. వాతావరణము కృత్రిమంగా కనిపించింది. మూర్తి బయటికి వెళ్ళిపోయాక, శారద తేలికగా ఊపిరి పీల్చింది.

"సుశీ! నీకో శుభవార్త చెప్పాలమ్మా. రేణు తన మనసు మార్చుకుంది. వాసును వివాహము చేసుకోవటానికి అంగీకరించింది" అన్నది. ఆ మాటలలో యెక్కడో అసహజత్వం కనిపించింది. సుశీల బొమ్మలు ముడిపడ్డాయి. 'నిజమా!' అన్నట్టు చూచింది. కాని ఆ చూపులకు జవాబు దొరకలేదు. రేణు తలవంచుకుని, పచ్చట్లోని ఆవాలు శ్రద్ధగా ఏరి పళ్ళెం అంచుకురాస్తుంది.

"రేణూ! ఫలహారము అయిపోలేదా?" సుశీల అడిగింది.

"ఆఁ! అయింది" చటుక్కున చేయి కడిగేసుకుని పైకి వెళ్ళిపోయింది.

తనులేచి తోటలోకి వెడుతూ, వదినను రమ్మని సైగ చేసింది సుశీల. శారదతో వెళ్ళి సిమెంటు చప్టామీద కూర్చున్నారు ఇద్దరూ.

"వదినా! రేణును ప్రలోభంతోనో, భయపెట్టో ఈ వివాహానికి అంగీకరింపజేశారు. అందుకే అన్నయ్య కారు పంపారు. వివాహము అంటే నూరేళ్ళపంట. ఇంత పందెం నీ కెందుకో అర్థంకాదు."

"బావుంది. మేము భయపెడితే అంగీకరించటానికి రేణు పసిపిల్ల కాదు" అసలు విషయము దాటవేసింది.

"వదినా! నీ మాట మీరవలసి వస్తుంది. టార్చి పట్టుకుని దేశం నలుమూలలా గాలించి, రేణుకంటె అందమైన అమ్మాయిని తెద్దాం వాసుకు."



"సుశీ! నువ్వు తెలివయినదానవు అనుకున్నాను. మీ అన్నలాగే మాట్లాడుతావేం? రేణులాంటిపిల్ల దొరకదని కాదు- వాసు ఆ పిల్లను ఆరాధించాడు, ప్రేమించాడు. వాడు దిగులుపడితే చూడలేను. వాడికోసము ఏమయినా చేస్తాను." అన్నది దృఢంగా.

"వదినా!..." సుశీల అరిచింది. "నీ గుడ్డిప్రేమ ముందు వివేకము మంటకలుపుతావా? తల్లిగా కాకుండా వారి శ్రేయోభిలాషిగా ఆలోచించు."

"నా కొడుకునుగూర్చి నాకు బాగా తెలుసు. యెవరూ చెప్పనక్కరలేదు." విసవిస నడిచిపోయింది. సుశీల తెల్లబోయింది. తనకొడుకుసుఖంతప్ప ఇతరులనుగూర్చిన ఆలోచనే రాదా, ఈ మనిషికి? సుశీల ఇంట్లోకికూడా వెళ్ళలేదు. నెమ్మదిగా తోటలోనుండి ముందువైపుకువచ్చి, డ్రైవర్ని కేకవేసింది.

## 18

మౌలాలి దగ్గర చిన్న ప్రయివేటు కంపెనీలో ఉద్యోగం దొరికింది సత్యానికి. జీతము తక్కువే అయినా వేరుమార్గము కనిపించలేదు అతనికి. చదువుకునే రోజులలో యెన్ని ఆశలు, ఆశయాలు ఉండేవి. అన్నీపోగా గుమస్తాగిరి మిగిలిపోయింది. దేశంలో ముప్పైశాతమే విద్యావంతులంటారే, మరి అందరూ విద్యావంతులయితే దేశపరిస్థితి ఏమిటి? అర్హతనుబట్టి ఉద్యోగము దొరుకుతుందా?

"సత్యం...ఒరేయ్....!"

చిరపరిచితమైన కంఠము విని వెనక్కు తిరిగాడు. కారాపించి నిలబడ్డాడు రమణమూర్తి.

"మీరా పెదనాన్నా! ఈ రోజు చాలా సుదినము."

"చాలించరా నటన. అమ్మా, నాన్నా కులాసా?"

"మీ దయవల్ల అందరూ బావున్నారు. మీ ఉదారత్వాన్ని నిరుపయోగపరిచానేమో..." అన్నాడు తలవంచి.

"చాలా పెద్దవాడివి అయ్యావన్న మాట."

"నాకు ఉద్యోగము దొరికింది." మాట తప్పించేశాడు.

"నిజము. నా హార్దిక అభినందనలు. ఇదిగో ఈ వందరూపాయలుంచు." మూర్తి జేబులో చెయ్యి పెట్టాడు.

"వద్దు పెదనాన్నా!" నా దగ్గరున్నాయి. ఇంటి దగ్గర అంతా బావున్నారా?"

"ఆఁ!...." అన్నాడు యెటో చూస్తూ.

"వాసును చాలా చాలా అడిగానని చెప్పు. అన్నట్లు ఢిల్లీలో రేణువాళ్ళ అడ్రస్సు మారిందా పెదనాన్నా! ఉత్తరాలకు జవాబు లేదు."

అది విననట్లే, వాలెట్ సర్దుకున్నాడు మూర్తి. డ్రైవర్ని పోనిమ్మని సైగ చేశాడు.



"మళ్ళీ కలుస్తానురా. చాలా పనులున్నాయి." అన్నాడు.

సత్యం ఏదో అడగబోయేటంతలో కారు దూసుకుపోయింది. అయిదు నిమిషాలు చూచి హోటల్ వైపు నడిచాడు.

రాత్రి అతను లాస్ట్ బస్సుకు ఇల్లు చేరేవరకు అందరు నిదురబోతారు. సరస్వతమ్మ మాత్రము మేల్కొని కూర్చుంటుంది, ఏ పత్రికో, ప్రభో తిరగేస్తూ.

సత్యం రోజులాగే ఆరోజుకూడా కాళ్ళు చేతులు కడుక్కొని వచ్చి, అన్నము ముందు కూర్చున్నాడు.

"నువ్వూ రావమ్మా!" అన్నాడు కలిపిన అన్నము ముద్దచేస్తూ. ఆమె రాలేదు. అతన్ని చూడలేనట్లు పొయ్యి కభిముఖంగా తిరిగి గోరుచిక్కుళ్లు తుంపుతుంది.

"నాకు ఆకలి లేదురా, మజ్జిగ త్రాగుతాలే."

"అర్ధరాత్రివరకు నా కోసము మేలుకోవటం దేనికమ్మా. నేను పెట్టుకుతింటాను."

"నేను చేసే రాచకార్యాలు మాత్రము ఏమున్నామురా." అతను భోజనము ముగించి, తన నవారు మంచముపై కూర్చున్నాడు. సరస్వతమ్మ ఓ శుభలేఖ, ఓ కవరు తెచ్చి, అతనికిచ్చింది. యెప్పటిలా వెళ్ళిపోక, అక్కడే చతికిలపడింది.

కవరుపై దస్తూరిచూచి శుభలేఖ సంగతి మరిచినట్లు

ఆదుర్దాగా విప్పాడు. అది చదువుతుంటే అతనిమతి పోనగింది. తల్లి యెదురుగా ఉందని, బలవంతంగా తన భావాలను కప్పిపుచ్చుకోవాలని వృథాప్రయత్నము చేశాడు. మరోసారి చదివాడు.

"సత్తూ!" యెన్నిసార్లు చదివినా విషయము మారదురా బాబూ! ప్రపంచములో రేణులాంటి మెత్తని కత్తులు గుండెల్లోకి దిగి లోతులు చూడవు; గుండెలు చీలుస్తాయి."

"అమ్మా-!" అతను రేణును తిట్టినందుకు ఆక్రందన చేశాడా, లేక రేణు రాసిన ఉత్తరంలో విశేషాలు తల్లికెలా తెలుసని, నిర్ధారణ చేసుకోలేక అతన్నే పరీక్షగా చూచింది.

ఉత్తరం ప్రక్కన పెట్టి శుభలేఖ విప్పాడు. వధువు పేరు చూడగానే అతని కళ్ళకు మైకం కమ్మినట్టు అయింది. చూపుడువేలు పేరుక్రింద పెట్టి మరోసారి చదివాడు. సందేహము లేదు. అదే పేరు. తన హృదయంలో మధుర ధ్వనులు పలికించిన పేరు- తన నోటితో అపురూపంగా ఉచ్చరించిన పేరు- రాత్రింబవళ్ళు ఆ పేరును జ్ఞాపకం చేసుకుంటూ ప్రపంచాన్ని తన దుఃఖాన్ని మరిచిపోయిన పేరు!

"ఇంకా నయము పెళ్ళికాక పూర్వమే రేణు స్వభావము బయటపడింది. పాపం! వాసు అసలే అర్భకము [illegible] వాడు. ఈ పిల్ల వాడిని ఆడిస్తుంది...."



"అమ్మా..."

ఈసారి ఆ పిలుపులోని అర్థం గ్రహించింది, సరస్వతి.

"యెందుకురా ఆ పిల్లంటే ఇంకా అభిమానము. నిన్ను ప్రేమించానన్నది. వాసును పెళ్ళాడుతుంది. మరెవరితోనో కాపురము చేస్తుంది."

"అమ్మా! వద్దమ్మా! ఆ అభాగ్యురాలిని అంత మాట అనకు. రేణును నువ్వు దగ్గరుండి చూడలేదు. పెద్దమ్మ యేదో వలయములో బిగించి ఉంటుంది..." అన్నాడు ఆవేదనగా.

"సత్తూ...!"

"నిజమమ్మా! పెద్దమ్మకు మనుష్యులకు, షో కేసులో బొమ్మలకు తేడా తెలియదమ్మా." ఆవేదనగా కణతలు రాసుకున్నాడు. సరస్వతి ఇంకా మాట్లాడి అతనిమనసును గాయపరచటం ఇష్టంలేక వెళ్ళిపోయింది.

ఉదయము కాఫీ తెచ్చేసరికి సత్యం గడ్డం గీసుకుంటున్నాడు. అతని కళ్ళు ఎఱ్ఱగా ఉన్నాయి.

"రాత్రంతా నిదురపోనట్టున్నావ్. ఈ పూట సెలవు పెట్టరాదూ!" అన్నది.

"పనిలో చేరి వారంరోజులు కాలేదు, అప్పుడే సెలవేమిటమ్మా!" నవ్వాడు. ఆ నవ్వులో జీవం లేదు. తల్లి హృదయము గిల గిలలాడింది.

"సత్తూ...!"

"ఏమిటమ్మా!"

"మనము మనుష్యులము నాయనా! గతించిన విషయాలు మరిచిపోవటంలోనే సుఖం ఉంది" అన్నది.

"మనుష్యులం కాబట్టే, మనసుకు స్పందన ఉంటుందమ్మా! దేవదాసులా వీధులు పట్టకపోయినా, బాధగా ఉండదా అమ్మా."

"ఉంటుందిరా...! కాదని అనను." అన్నది బాధగా. తనలాంటి మధ్యతరగతి కుటుంబాలలో పుట్టిన పిల్లలకు కనీసపు కోర్కెలు తీరడం అసంభవమే! అనుకుని, భర్త పిలుపు విని లోపలికి వెళ్ళింది. భర్త అనారోగ్యంవల్ల ఏ విషయమూ అతనితో చెప్పదు సరస్వతి.

నాలుగు రోజులు పట్టింది- తనను తాను నిగ్రహించుకోవటానికి. ఆరోజు భోజనము చేస్తూ, "పెళ్ళికి వెళ్ళవద్దా, అమ్మా?" తల్లిని అడిగాడు.

"అక్కయ్యకున్నది ఒక్కడే కొడుకు. మన బాధలు మనకుండనే ఉంటాయి. అందరం వెళ్దాం అనే అనుకుంటున్నాము. నీకు ఇష్టమయితే రా."

"రావాలనే ఉంది. పెద్దమ్మ ఏమయినా అనుకుంటుందేమో!" అన్నాడు సందేహంగా.

"నీ మనసులో ఏ కల్మషం లేకుండా వస్తే, ఏమనుకుంటే నీకేం?" అన్నది.



"ఊఁ...!" పెరుగన్నం తిన్న కంచములో రేణు పేరు రాసి, చెరిపివేస్తూ కూర్చున్నాడు.

"నాన్నగారి వైద్యానికే బోలెడు డబ్బు అయింది. ఆ పాత వెండిచెంబు అమ్మి వాసుకు ఏమయినా పట్రా."

"రేణుకు ఏదయినా కొంటానమ్మా!"

"అలాగే" అన్నది. కొడుకు నిగ్రహానికి విస్తుపోయింది. పైకి గంభీరంగా ఉంది. సత్యం లేచిపోయాక, అదిమిపట్టిన కన్నీటిని బయటికి రానిచ్చి, మెల్లగా తుడుచుకుంది.

## 19

వాసు వివాహానికి సరస్వతి కుటుంబసమేతంగా రావటం శారదకు సుతరామూ గిట్టలేదు. బలవంతంగా నవ్వుతూ పలుకరించింది. వారిలో సత్యం లేనందుకు సంతోషించింది.

"ఏం పనో... చెప్పక్కా, నీ కూతుళ్ళకు. నేనంటే మొక్కడో దూరి పనులు చేస్తుంటాను." అన్నది సరస్వతి.

"ఏం పనులున్నాయే. వెనుకట అంటే అప్పడాలు, వడియాలు, పసుపు కొట్టుడు, అని బోలెడు పని ఉండేది. ఆడపెళ్ళివారు, మొగపెళ్ళివారు కలిసిచేసుకునే పెళ్లాయె." అన్నది సగర్వంగా. పెద్దవారి ప్రమేయము లేకుండానే ఇద్దరాడపిల్లలు రేణుతో కలిసిపోయారు. వారికి చూచాయగా రేణు సత్యాన్ని చేసుకుంటుందని తెలుసు. తరువాత

సంగతులు తెలియవు. అందుకే కుతూహలంగా రేణు చూస్తున్నారు. సరస్వతి వారికి అనవసరమైన విషయాలలో తల దూర్చటం నేర్పలేదు. అలాంటిది ఎప్పుడయినా కం పడితే సున్నితంగా మదలించింది.

వివాహానికి పూర్వము తోటలో ఊరందరికీ విం భోజనము పెట్టారు. రాత్రి రెండుగంటలకు వివాహము పదిగంటల బస్సుకు సత్యాం వచ్చాడు. అతడి ఆగమనవా ఒక్కొక్కరిని ఒక్కొక్క విధంగా స్పందింప జేసింది అందరిని చిరునవ్వుతో పలుకరించి, రమణమూర్తికి సాయ వెళ్ళాడు. ముహూర్తము దగ్గర పడుతుంది. ఆనందరా దంపతులు కన్యాదానముచేయటానికి సిద్ధపడుతున్నారు.

విశాల ఉదయమునుండి పచ్చిగంగకూడా ముట్టక విగ్రహాలముందు మాటిమాటికీ మోకరిల్లుతుంది-'భ వంతుడా! ఇష్టపడిన వ్యక్తిని అయిష్టంతో వదులుకున్నా నా కూతురు అయిష్టంతో వదులుకున్నాను. నా కూతు అయిష్టంతో ఓ వ్యక్తి జీవితంలో ప్రవేశిస్తుంది. దా జీవితం సుఖంగా గడిచేలా చూడు'' అని ప్రార్థిస్తుంది.

తల్లికి, తల్లిముందున్న విగ్రహాలకు నమస్కరి వస్తున్న రేణుకు చేతిలో పూలదండలున్న బుట్ట వస్తున్న సత్యాం యెదురయ్యాడు. ఇద్దరూ షాక్ తిన్న ఆగిపోయారు. రేణు ముందు తేరుకుంది. చటుక్కున న అతనికి పాదాభివందనము చేసింది.



"రేణూ...!" సత్యాం రెండు అడుగులు వెనక్కు వేశాడు.

"నన్ను అర్థంచేసుకుంటావో లేదో అనుకున్నాను సత్యాం! నిన్ను రెచ్చగొట్టి, ఊరించి, ఆశలు రేపాను. నేను నడిచేది ఋజుమార్గమయి ఉండాలని ఆశీర్వదించు సత్యాం."

"రేణూ...." అతని కళ్ళనుండి అశ్రుబిందువులు రాలాయి.

"సత్యాం! యెవరు యేమనుకున్నా నాకేం బాధలేదు. నువ్వు మాత్రం నన్ను అర్థంచేసుకున్నావు అంతేచాలు!"

"రేణూ! నువ్వేది తేలికగా తీసుకున్నావో అదంత తేలిక కాదేమో?"

"ఊఁ...! ఏదయినా భరించవచ్చు. కాని సానుభూతి, సహకారముకూడా ఋణభారంలాంటివే. వాటివల్ల అమ్మ జీవితాంతం బాధపడకూడదు. వస్తాను. శారదఆంటీ కళ్ళు చాలా చురుకయినవి" ముందుకు పోబోయిందల్లా ఆగి, అతని కన్నీరు ఒత్తింది. ఆమె రెండు చేతులు అలాగే హృదయానికి హత్తుకోవాలనుకున్నాడు. చేతిలో బుట్ట, అతను తేరుకునే లోపలే రేణు వెళ్ళిపోయింది. ఆ తరువాత సత్యాం మనసు చేదు మింగినట్టు అయింది. బలవంతంగా రేణును యెత్తుకుపోయి, రాక్షసవివాహముచేసుకుందామన్నంత కోర్కె కల్గింది. అతను ఆ పని చేయలేదు. నెమ్మదిగా బుట్ట తెచ్చి పందిట్లో పెట్టాడు. అతన్ని రమ్మని

పిలిచింది సుబ్బి! ఆశ్చర్యంగా సుబ్బి వెనుకాల వెళ్ళాడు. దూరంగా శారద నిలబడింది.

"అమ్మగారు రమ్మంటున్నారు" తనపని అయిపోయిందన్నట్లు వెళ్ళిపోయింది.

"పిలిచారా పెద్దమ్మా?"

శారద తలెత్తింది. ఆమె చూపులు భరించలేనంత వాడిగా ఉన్నాయి.

"వాని వరసలు గుర్తున్నందుకు సంతోషం. తక్షణం వెళ్ళిపో. సిగ్గులేని మొఖాలు." విసవిస నడిచి మరోవైపు వెళ్ళిపోయింది. అవమానము భరించటం సత్యానికి అలవాటు అయిపోయింది. చుట్టూ కలయచూచాడు. వాసు ప్రాణంగా చూచే సుశీల కనిపించలేదు. 'పెద్దమ్మ హృదయమున్న స్త్రీ కాదు' అనుకున్నాడు. భారంగా అడుగులు వేస్తూ బయటికి వచ్చాడు. అందరికి గంధంపెడుతున్న తల్లి కనిపించింది.

"అమ్మా!"

"ఏమిట్రా?" జాలిగా చూచింది.

"ఏం లేదమ్మా, నేను వెళ్ళిపోతున్నాను."

"నాల్గు ఘడియలు ఓపికపట్టు అందరం కలిసే వెళ్ళొచ్చు. మనము రావటం పెద్దమ్మకు ఇష్టంలేదు" అన్నది మెల్లిగా. 'మీకు ఊరు తెలియదా రండి.' అనేసి గబగబా స్టేషన్ వైపు నడక సాగించాడు. అతని హృదయముప్పొందుగా



ప్పుంది. అందరిలా జీవితం అంటే ప్రేమ, పెళ్ళి అనుకునే వ్యక్తికాదు, తన జీవితంలో కొంతభాగం తల్లి, తండ్రి చెల్లెండ్లు అని మరిచిపోలేనివాడు కాబట్టి గతం మరిచిపోవాలనే అనుకుంటూ నడుస్తున్నాడు. కాని రేణును మరిచిపోవటం సాధ్యమా? గలగల పారే సెలయేరు- చెంగు చెంగున దూకే లేడికూన- తనఉనికితో ఇతరులను ఉత్సాహపరిచే రాగమయి- మెరుపులా వచ్చింది.

మాంగల్యం కట్టేటప్పుడు [illegible] మూడు నిమిషాలు బాజాలన్నీ మ్రోగు[illegible] చెవులు గట్టిగా మూసుకుని చెట్టు[illegible]బడ్డాడు. [illegible] రేణు శాశ్వతంగా పరాయిది అయిపోయింది అనుకున్నాడు.

R. BOOK CENTRE
BOOK NO ........
20
...DANAGAR, HYD.

రేణు వెండిపళ్ళెంలో తాంబూలం పెట్టుకొని మెల్లగా గదికి వెళ్ళింది. పేరంటం, బంతులాటలు వద్దన్నది. అలా జరుగుతుంటే ఏలాంటి ఊహలు రావటంలేదు. గుండె గుబగుబలాడటంలేదు. అది మామూలుగా ఉంది. ఆమె గదిముందు ఒక్క క్షణం ఆగింది. తలుపు నెట్టుదామని అందుకుపోయిన చేయి ఆగిపోయింది. తలుపు తనంతట తానే తెరుచుకుంది. శారద బయటికి వచ్చింది.

"రేణూ...!" ఏదో చెప్పాలని చెప్పలేక నుదురు మాత్రం ముద్దుపెట్టుకుని, మౌనంగా వెళ్ళిపోయింది.

రేణు [illegible]లో అడుగు పెట్టింది. వాసు మంచానికి చివ

రగా కూర్చున్నాడు. తాంబూలంపళ్ళెం బల్లమీద పెట్టింది.

వాసు తలయెత్తి చూచాడు. వివాహము అయిన దగ్గరకుండి అతని ఉత్సాహము చప్పబడిపోయింది. ఎందుకో అతనికే తెలియదు. మాంగల్యం కట్టేటప్పుడు రేణు ముఖం లోని భావం అతన్ని కలవరపెట్టింది. ఒకవిధంగా జంకును కలుగజేసింది.

"ఏమిటి వాసూ! అలా చూస్తున్నావు ?"

"రేణూ...!"

"ఐ యామ్ సారీ, ఇప్పుడు భర్తవుకదూ! పేరుతో పిలువవద్దు కాబోలు" అన్నది నవ్వుతూ.

"నో...నో.... అలాంటిదేంలేదు" అన్నాడు తనూ నవ్వుతూ. ఆ నవ్వు సహజంగా లేదు.

"రేణూ !"

"చెప్పు వాసూ! మనము మనసువిప్పి మాట్లాడుకోవాలి" అన్నది అతని సరసనే కూర్చుంటూ.

"రేణూ! నీ మనసులో....నీ మనసులో !"

"ఆగావేం, అడుగు" అన్నది నిశ్చలంగా.

"అదే, నీ వింకా సత్యాన్ని ఆరాధిస్తున్నావుకదూ!"

"వాసూ!" జాలిగా చూచింది. "నీ మాటలు వింటుంటే జాలివేస్తుంది. నేను సత్యాన్ని ఆరాధిస్తాను, అభిమానిస్తానని తెలిసి ఈ వివాహానికి యెందుకు అంగీకరించావు ?"

గదిము



"అది కాదు రేణూ !"

"ఏదికాదు. ఈ విషయాలు సమాధిచేసి, నూతన జీవితం ప్రారంభించి. నీతో కష్టసుఖాలు పంచుకోవాలను కున్నాను."

"రేణూ ! నీకోపం వచ్చింది. నాది తప్పే."

"ఛీ! నాకు కోపంవస్తే యెదురు చెప్పలేవు. అమ్మ మాట కాదనలేవు. నీకు మనసుందా ?"

"మనసుంది కాబట్టే ఆ ప్రశ్న అడిగాను."

"ఆమాట అనడానికి సిగ్గుపడాలి వాసూ! మనసున్న మనిషి ఇతరుల మనసు గ్రహిస్తాడు. మీరంతా అభ్యుదయవాదులు కదూ! మా అమ్మలాంటి నిర్భాగ్యులను ఆదుకుని ఆదరిస్తారు కదూ!" ఆవేశంగా అరిచింది.

"అలా ఎవరన్నారు?" మలినవదనంతో అడిగాడు.

"రేణూ! మీ అమ్మ అన్నారు. మాటలవరకే అభ్యుదయవాదం, చేతలు మాత్రం పెత్తందార్లవే, పెట్టుబడిదార్లవే" ఆ జవాబు పదునుగా ఉందేమో వాసు గుండెల్లో దూసుకుపోయింది.

"సారీ రేణూ!" అన్నాడు నెమ్మదిగా. పది నిమిషాలు మౌనంగా దొర్లాయి ఇద్దరిమధ్యన. ఆ తరువాత వాసు లేచి తలుపులు, కిటికీలువేసి వచ్చాడు.

"రేణూ! రాత్రంతా మేల్కొన్నాను కదూ! తల

భారంగా ఉంది" అన్నాడు తలపట్టుకుని. మంచము చివర కూర్చుంటూ.

"మందు రాయమంటావా, మాత్ర తేవాలా?" ఆదుర్దాగా అడిగింది, లేచి అతనినుదురు తాకుతూ.

"ఆ బీరువాలో మాత్ర ఉంది, ఆఁ! అక్కడే గార్డినాల్ ఉంది. తెచ్చిపెట్టు" అన్నాడు. అతని భర్తహోదా చూపించుకోవాలనుకునే తాపత్రయానికి నవ్వు వచ్చింది. వెళ్ళి తలనొప్పి మాత్ర తెచ్చి అతనిచేత మింగించింది.

"వాసూ! ఇక మీదట నువ్వు గార్డినాల్ తీసుకోవటానికి వీలులేదు" మృదువుగా అతనినుదురు రాసింది.

"యెందుకు ?"

"నా కొరకు. నే నిక్కడే ఉన్నానుగా-" అన్నది, అంతే చెప్పగలిగినట్టు.

"ఈ ఒక్క రోజుకు ఇచ్చెయ్యి రేణూ."

"ఊహుఁ!" అన్నది. అతని ప్రక్క నే కూర్చుంటూ. ఇద్దరి శరీరాలు చల్లగా, మంచులా ఉన్నవి. వాసుకు అంతా అయోమయంగా ఉంది. యెంత ప్రయత్నించినా శరీరము అదుపులో పెట్టుకోలేకపోతున్నాడు. అతడు నెమ్మదిగా రేణును దగ్గరగా తీసుకున్నాడు. మెల్లగా ఆమె స్పర్శ అతని శరీరంలోని సున్నితమైన ప్రదేశాలకు ప్రాకసాగింది. అకస్మాత్తుగా అతని కళ్ళముందు పూలబుట్టలు పందిట్లో పెడుతున్న సత్యం మెదిలాడు. అంతే, రేణుచుట్టూ బిగుసుకున్న అతని చేతులు వదులయ్యాయి.



"వాసూ !"

"రేణూ! ప్లీజ్, ఈ రాత్రికి నన్ను ఒంటరిగా వదిలేయి" అన్నాడు ఆమెను దూరం నెడుతూ.

"వాసూ ! ఏమయింది వాసూ ?"

"రేణూ....! నా కేం తెలియటంలేదు. నిజం!" అతని ఒళ్ళంతా చెమట పట్టింది.

"పడుకో వాసూ!" గార్డినాల్ తెచ్చి, నీళ్ళిచ్చింది. అతను మాత్ర తీసుకోగానే ఫ్యాన్ వేసి, దోమతెర సర్ది బయటికి వచ్చింది. ఒక్క నిమిషము గదిముందుకు వచ్చి ఆగిపోయింది. తను గదిలోకి వెడితే తల్లి చూస్తుంది. మెల్లగా క్రిందికిదిగి హాల్లో పడుకుంది. రాత్రంతా నిదుర లేదేమో అలసటవల్ల సోఫాలో పడుకోగానే నిదుర పట్టింది.

మర్నాడుదయము కళ్ళు విప్పేసరికి యెదురుగా మూర్తీ, శారదలు నిల్చున్నారు. ఒక్క ఉదుటున లేచి కూర్చుంది.

"రేణూ !"

"ఏమిటి ఆంటీ ?"

"నువ్విక్కడ పడుకోవటం నాకంటపడింది కాబట్టి సరిపోయింది. బంధువులు యెవరయినా చూస్తే." ఘాటుగా జవాబు చెప్పాలనుకుంది. కాని మొదటిరోజే ఘర్షణపడటం యిష్టంలేక ఊరుకుంది. లేచి బాత్ రూమ్ వైపు వెళ్ళింది.

"చూచారా దాని పొగరు."

"చిన్నపిల్ల. ఆమెతో పంతమా? మెల్లగా నచ్చ చెప్పుకోవాలి గాని."

"చాల్లే మీరు మాట్లాడకండి. మంట మండుతుంది నా శరీరము." భర్తను నిరసనగా చూచి వంటఇంట్లోకి వెళ్ళింది.

యెనిమిదింటికి ఓవల్టిన్ తీసుకుని కొడుకు గదిలోకి వెళ్ళింది శారద. అతన్ని లేపింది. పళ్ళుతోముకుని ఓవల్టిన్ త్రాగుతూ రేణు విషయము అడిగాడు.

"అమ్మా! రేణు లేచిందా? రాత్రి చికాకుగాఉంది ఒంటరిగా వదిలేయమన్నాను."

"వాసూ...! ఏమిటి నాయనా నువ్వు అనేది?"

"నిజం... అమ్మా! రేణును చూడగానే ఓ గౌరవ భావము కలుగుతుందే" అన్నాడు మొహమాటంగా.

శారదమ్మతల తిరిగిపోసాగింది. తనను తాను నిగ్రహించుకుంది.

"అది ఉత్తమ పురుషుల లక్షణం వాసూ!" ఆ పైన యెలా చెప్పాలో అర్థంకాలేదు. అందుకే పిల్లలు తమఈడు పిల్లలతో గడపాలి. కొంత వ్యావహారిక జ్ఞానము అబ్బు తుంది. తను చేసిన పొరపాటు మొదటిసారిగా గుర్తించింది శారద. సమవయస్కులతో కలిసిమెలిసి తిరిగితే—కొన్ని విషయాలు స్వతంత్రంగా చర్చించుకుంటారు. ముఖ్యంగా



లైంగికవిద్యకు సంబంధించిన విషయాలు. తల్లి అలాంటివిద్య బోధించే పద్ధతి మనదేశంలో లేదు. భార్యతో ఎలా గడపడ మన్నది యెవరు చెప్పాలి?

"ఏమిటమ్మా ఆలోచిస్తున్నావు?" ఖాళీకప్పు తిరిగి యిస్తూ అడిగాడు.

"ఏంలేదు బాబూ! నువ్వు రేణు విషయములో అలా నిర్లక్ష్యంగా ఉండరాదు. నీ అమాయకతవల్లే కొన్నాళ్ళు ఆ పిల్ల సత్యంపట్ల అభిమానం పెంచుకుంది."

"అమ్మా!" అతనిముఖం తెల్లబారింది.

"వాసూ! నువ్వు పసిపిల్లాడివికావు. నా మనసు అర్థంచేసుకో" అన్నది వెళ్ళిపోతూ.

వాసు ఆలోచనలో పడ్డాడు. తల్లి అన్నది నిజమే. రేణును నిర్లక్ష్యం చేయకూడదు.

"వాసూ! తలనొప్పి తగ్గిందా?"

చిరునవ్వుతో రేణు గదిలోకి వచ్చింది. ఆమెస్నానం చేసినట్టుంది. తాజాగా, హుషారుగా కనిపించింది.

"రాత్రే తగ్గిపోయింది రేణూ... నేను ఒంటరిగా వది లేయమంటే గది వదిలి వేయాలా?" ఆప్యాయంగా ఆమెను దగ్గరకు లాక్కుని బుగ్గపై తన పెదవులుంచాడు. అడ్డు చెప్పలేదు.

"థాంక్యూ" అన్నది కొంటెగా.

"అదేం?"

"భార్యాభర్తలమధ్య ఇలాంటిచర్య లుంటాయని నీకు గ్రహింపు ఉన్నందుకు" అన్నది.

"రేణూ....!"

"ఆ. వాసూ, ఫలహారము చేయాలని మీ వాళ్ళు కాచుకు కూర్చుంటారు." అన్నది ఆప్యాయంగా అతని భుజము తడుతూ.

"పది నిమిషాల్లో వస్తాను పద." అన్నాడు తువ్వాలు తీసుకుని బాత్‌రూమ్ వైపు వెళ్ళుతూ. రేణు క్రిందకు వచ్చింది.

"రేణూ! మీరిద్దరూ బయట తిరిగి రాకూడదూ?" శారద అడిగింది.

"అలాగే ఆంటీ!" అన్నది గ్లాసులలో నీళ్లు పోస్తూ.

"ఉత్తర ప్రదేశ్ వైపు వెళ్ళి చూచావు కదా! ఈసారి కేరళ వెళ్ళిరండమ్మా. అక్కడి ప్రకృతి దృశ్యాలు బాగా ఉంటాయి." మూర్తి సలహా ఇచ్చాడు.

"ఆంటి యెక్కడికి వెళ్ళమంటే అక్కడికి వెళ్తాం." అన్నది. శారద ఉలిక్కిపడి ఒక్క నిమిషం కోడలి వంక చూచి, ఏభావం గ్రహించలేక మళ్ళీ తన పనిలో నిమగ్నమయింది.

వాసు షర్టు గుండీలు పెట్టుకుంటూ క్రిందికి దిగాడు. అతనికి చిన్న టవల్ అందించింది, రేణు. అతను కూర్చోగానే, గిన్నెలోని పూరీలు, కూర వడ్డించింది.



"పనిచేసే రోజులు, మీ ఆయనకు స్వయంగా అన్నం పెట్టుకునే రోజులు ముందున్నాయిలేమ్మా, కూర్చో." చెయ్యిపట్టి లాగింది శారద.

"చూడవే విశాలా! నీ కూతురు జాణతనం?"

"మరి! ఆ మాత్రం లేకపోతే నెరజాణ అత్తగారితో వేగటం మాటలా?"

అందరు నవ్వారు. రేణు మౌనంగా భర్త ప్రక్కన కూర్చుంది. శారద వడ్డించింది. కాశ్మీర్ వెళ్ళటానికి నిశ్చయము చేశారు. వెంటనే మనిషిని పిలిచి రిజర్వేషన్ చేయించాడు.

## 21

ఢిల్లీలో ఇంకా వర్షాలు తగ్గలేదు. ఆనందరావుగారు ప్రత్యేకంగా అలంకరించిన గది రేణుకోసం ఇచ్చాడు. జంతర్, మంతర్ చూడటానికి వెళ్ళి పూర్తిగా తడిసి వచ్చారు పిల్లలు, రేణు, వాసు. భర్త శరీరం యెంత సున్నితమో తెలుసు. అందుకే తల తుడిచి, పొగ వేసింది.

"అబ్బా! భలే రేణు! మమ్మల్ని వెక్కిరించే దానవు ఇదేం పని? మీ ఆయన అంత అపురూపమా!" ఆనందరావు పిల్లలు వేళాకోళం చేశారు.

"చాల్లెండి. మీరు అవతలికి నడవండి." మిసెస్

రావు అందరినీ తరిమింది. బట్టలు మార్చి, భోజనాల బల్ల దగ్గరకు వెళ్లారు.

"అన్నం చారు లేదా అత్తయ్యా?"

"రోజూ మన ఆంధ్రులకుండేది అదే కదా! పటూరే, చనా ప్రత్యేకంగా మీ ఆయన కోసం చేశానే."

"ఆయనకు అన్నిరకాల ఆహారపదార్థాలు పడవు."

"రేణూ! అదేమిటో పెట్టు." వాసు అడిగాడు. అతనికి అభిమానంగా ఉంది రేణు వడ్డించింది. భోజనాలు కాగానే, పిల్లలు ఎఱ్ఱకోట చూద్దాం అని గొడవ మొదలు పెట్టారు. వాసుమాత్రం ముసుగుతన్ని పడుకున్నాడు.

రేణు తోచక స్నేహితురాళ్లను చూచి, నాల్గు గంటలు దాటాక ఇంటికి వచ్చింది.

"వాసును లేపి టీ ఇవ్వవే రేణూ." విశాల చెప్పింది. వాసును లేపబోయిన రేణు ఉలిక్కి పడింది. అతని శరీరము కాలిపోతుంది.

"అమ్మా! ఒక్కసారిలా వస్తావా?" తల్లిని కేక వేసింది. విశాల వచ్చి, కంగారు పడింది. మరో అరగంటలో డాక్టర్ వచ్చాడు.

"క్లైమేట్ ఛేంజ్ అవటం మూలాన వచ్చింది. ఉదయము వరకు తగ్గిపోతుంది." అని ఓ ఇంజక్షన్ ఇచ్చాడు. డాక్టర్ వెళ్ళిపోయాడు. వాసు మూల్గుతూ, దొర్లుతుంటే రేణుకు భయంగా ఉంది. రాత్రంతా నిదురకు దూరమై అతని మంచము ప్రక్కనే కూర్చుంది.



"రేణూ!" విశాల వచ్చింది.

"నువ్వు పడుకో అమ్మా!"

"నా గురించే ఆలోచిస్తావ్ గాని, విన్న నీవు అన్యాయం చేసుకున్నావమ్మా." అన్నది దిగులుగా, దొర్లుతున్న అల్లుడివైపు చూచి.

"ఛ! అలాంటిదేం లేదు. వాసు విషయము మనకు తెలియనిదా?" అన్నది చిన్నగా నవ్వుతూ. విశాల ఆశ్చర్యపోయింది, ఇంత గుండె నిర్బరం ఈ పిల్లకు యెలా కల్గిందా అని.

ఆ జ్వరం న్యూమోనియాలోకి దింపింది. పదిహేను రోజులు మంచము దిగలేదు. ఆనందరావు తల్లి తండ్రులకు కబురు చేస్తానంటే రేణు వినలేదు. క్షేమంగా ఉన్నామంటూ ఉత్తరాలు మాత్రలు రాసేది. ఆఖరి ఉత్తరానికి జవాబు ఘాటుగా రాసింది శారద. 'తన కొడుకును ఆడిస్తూ పుట్టింట్లో కూర్చోవటానికి కాదు' తను హనిమూన్ పంపింది అంటూ. ఆ ఉత్తరాన్ని ముక్కలు, ముక్కలుగా చేసింది.

"రేణూ!" నీరసంగా పిలిచాడు.

"ఇక్కడే ఉన్నాను వాసూ....!"

"నేను బ్రతుకుతాననుకోలేదు రేణూ!"

"అంత మాత్రానికే. మనము ఇంటికి వెళ్ళిపోదామా? డాక్టర్ మరో మూడు నెలల వరకు నీకు విశ్రాంతి కావాలంటున్నారు."

"అలాగే వెడదాం రేణూ. అమ్మకు దూరంగా ఇన్ని రోజులు ఎక్కడా ఉండలేదు." అన్నాడు. ఆ సాయంత్రమే ఆనందరావు ప్లేన్‌కు బుక్ చేశాడు. ఇద్దరికి బట్టలు, తాజ్‌మహల్ బొమ్మ బహూకరించాడు. అందరి దగ్గర సెలవు తీసుకుని ప్లేన్ ఎక్కారు. అతని శాలువా సర్ది సీటుబెల్టు కట్టింది. ఆమె చేతిని అలాగే గుప్పెట్లో బిగించాడు.

"థాంక్యూ రేణూ!"

రేణు తలయెత్తి ఒకసారి అతనివంక చూచింది. "వాసూ! థ్యాంక్స్ చెప్పటం కాదు, నిశితంగా ఆలోచించాలి. ఒకరినొకరం నమ్మాలి."

"రేణూ! నిన్ను నమ్మలేదా? ఆ రాత్రి పిచ్చిగా వాగాను." అన్నాడు. ఆ చేతిని ఆప్యాయతగా నిముర్తూ. "ఆ రాత్రి సంగతి కాదు. నీవు జ్వరతీవ్రతతో ఏదో అన్నావు. కనీసం పాతికసార్లయినా సత్యం పేరు ఉచ్చరించావు. ఒక విషయము జాగ్రత్తగా విను వాసూ! కన్యగా ఉన్నప్పుడు కూడా ఎప్పుడో రాబోయే భర్తను ఆలోచిస్తూ పతివ్రతగా ఉండాలనుకోవటం పొరపాటు."

"రేణూ! ఇంకేం చెప్పను. అది నా బలహీనత. నన్ను క్షమించు" ప్రతిమాలినట్టు అన్నాడు.

"నా గురించి అంతర్లీనంగా ఉన్న చెడుభావము తుడిచివెయ్యి వాసూ!"

"సారీ" అన్నాడు.

"ఇప్పుడు మనము భార్యాభర్తలము. ఒకరిపట్ల ఒకరికి



నమ్మకము, ఒకరిమీద ఒకరికి ఆదరాభిమానాలు ఉండాలి. కాదనను."

"నిజమే రేణూ. అది నా బలహీనత." అన్నాడు. శారీరకంగా బలహీనంగా ఉన్నవాడిని ఇంకా అప్‌సెట్ చెయ్యకూడదని మౌనంగా ఊరుకుంది.

నిండుగా శాలువా కప్పుకుని కోడలి ఆసరాతో ఇంట్లోకి వస్తున్న కొడుకుని చూచి శారదమ్మ హడలిపోయింది.

"ఏరా వాసూ, ఏమయిందిరా తండ్రీ?" ఆదుర్దాగా ఎదురువెళ్ళింది. రేణు అతన్ని తీసుకువచ్చి సోఫాలో కూర్చుండబెట్టింది.

"వాసుకు న్యుమోనియా వచ్చింది ఆంటీ! సుబ్బు, సుబ్బు! వేడిపాలు తీసుకురా." అన్నది.

"ఏమిటే. న్యూమోనియా వచ్చిందా? అయ్యో, డ్రైవర్! వెళ్ళి నేను రమ్మంటున్నానని సుశీలమ్మను తీసుకురా." కాలు, చెయ్యి ఆడనట్టు తిరుగసాగింది.

"ఎందుకమ్మా అంత కంగారు! నార్మల్‌గా అయ్యాకే ఇంటికివచ్చాము." వాసు వారించినా వినలేదు. రామస్వామిఇంటికి మనిషిని పంపి భర్తను పిలిపించింది. రేణును దోషిగా నిలబెట్టి కొడుక్కు న్యుమోనియా రావటానికి ఆమె కారణం అన్నది.

"ఆంటీ!" రేణు రోషంగా తలయెత్తింది. శారదంటే ఉన్న అభిమానం మెల్ల మెల్లగా కరిగిపోసాగింది.

"మీరు అనవసరంగా మాటలు మీరవద్దు. అనుకోకుండా వర్షంవచ్చింది. అందరము తడిశాము." అన్నది.

"అందరిలో నాకొడుకు ఒకడంటావు. అవునా?"

"అలా అనటంలేదు. మా అందరికి జలుబుకూడా చెయ్యలేదు. మరి మీ అబ్బాయికి తట్టుకునే శక్తి లేదు, దానికి బాధ్యులు మీరు."

"ఏమిటే, ఏమన్నావ్?" శారదచెయ్యి పైకిలేచింది. మూర్తి పట్టుకోకపోతే రేణుచెంప పగిలిపోయేది.

"చూడండి, దానిపొగరు? నాకొడుకు నాకుశత్రువా!" అన్నది ఏడ్పుగొంతుకతో.

"మరి, తనకు మాత్రం భర్తంటే శ్రద్ధఉండదా? నువ్వూరుకో," మూర్తి మందలించి కొడుకుదగ్గర కూర్చుని, జ్వరంతగ్గిందా అంటూ ఆదరంగా పరామర్శించాడు.

కొడుక్కు పక్కఏర్పాటుచేసి వాసు పడుకున్నాక దిగులుగా మంచముప్రక్కనే కూర్చుంది శారద. ఇవ్వవలసిన డోస్ఇచ్చి బయటకువచ్చింది రేణు, ఆమెకు తను హనీమూన్ తలుచుకుంటేనే నవ్వువస్తుంది, ఏడ్పువస్తుంది. ఏడ్చి తన బలహీనత బయటపెట్టుకునే స్త్రీ కాదు. అందుకే పెరట్లో సిమెంటు చప్టాపై కూర్చుంది. సుబ్బి కాఫీ తెచ్చి ఇస్తే త్రాగింది. వాసుతో భావిజీవితం యెంత నిస్సారంగా ఉంటుందో ఊహించసాగింది.

"రేణూ!" బరువుగా భుజంపై చేయిపడేసరికి ఉలిక్కి



పడి లేచింది. సిగరెట్టు పారేసి మూర్తి వచ్చాడు. తను కూర్చుని ప్రక్కనే రేణును కూర్చోబెట్టాడు.

"రేణూ! మీ ఆంటిసంగతి నీకు తెలియని దేముంది? రెచ్చగొట్టొద్దమ్మా."

"మామయ్యా! మీరు యెంతబాగా సమర్థిస్తున్నారు. నేను రెచ్చగొట్టానా? మీకు జీవితాలతో ఆటలాడటం సరదా! ఆమెలాగే నేను పంతానికిపోతే ఈపాటికి వాసు మిగిలేవాడే కాడు. నేను పతివ్రతను కావాలని, త్యాగధనురాలిని కావాలని మీఇంటికోడలుగా రాలేదు. మాఅమ్మను ప్రేమిస్తాను. అంతేకాదు, జీవితాన్ని ప్రేమిస్తాను. అర్థంలేని-ఆవేశంతో, ఆచరణయోగ్యంకాని ఆదర్శాలతో జీవితం నిరుపయోగంచేసుకునేతత్వం కాదు."

"రేణూ!" లేచాడు, ఆమెకు యెదురుగా నిల్చున్నాడు.

"అవును మామయ్యా! అన్నీ అణగద్రొక్కాలని చూస్తుంటే-ఆంటియే రెచ్చగొడుతుంది." అన్నది స్పష్టంగా.

"దాని హృదయము మెత్తన రేణూ! మాటేకరుకు."

"మీ సమర్థింపు అర్థంచేసుకోలేనంత అమాయకురాలినేం కాను." అని చరచరా ఇంట్లోకి వెళ్ళిపోయింది. మూర్తి ఆమెవెళ్ళిన దిక్కే చూస్తూ నిల్చుండిపోయాడు.

# 22

మాఘమాసములో చెల్లెలివివాహము క్లుప్తంగా జరిపించి మళ్ళీ పట్నం వెళ్ళటానికి తయారయ్యాడు సత్యం. తల్లి కాఫీ తీసుకునివచ్చింది.

"సత్తూ! నెలకొక్క-సారయినా ఇంటికి రాకూడదుట్రా. ఇది నీ బాధ అని అర్థంచేసుకోవటానికి ఇంత దూరంలో ఉంటాను-" ఆమెగొంతు పూడుకుపోయింది.

"నాకేం బాధలున్నాయమ్మా! ఇన్నాళ్ళు పనిచేశాను నా కార్యదీక్షకు మెచ్చి ప్రొప్రయిటర్ గారి బావమరిది నాకు తన కంపెనీలో వాటా యిస్తానంటున్నాడు."

"ఏం వాటాలో? బొత్తిగా చిక్కి-పోయావు. మరి వాటాకు డబ్బు కావద్దూ?"

"వర్కింగ్ పార్టనర్ గానమ్మా! అయిదు సంవత్సరాలు నాకు జీతంలేదు. వాళ్ళ పెట్టుబడికి వడ్డీలేదు. మునుపటిలా నెల, నెలా డబ్బు పంపలేను. నాన్న జీతంతో...."

"మేం సర్దుకుంటాంలే. మీరిద్దరూ తక్కు-వయ్యారు కదా! మరి నీ సంగతి?"

"నాకు సరిపడా డబ్బు వాడుకుంటాను. నువ్వేం దిగులుపడకు. శేటుగారికి చెప్పాను. వడ్డీ కట్టండి. ఆరు నెలల తరువాత వచ్చి అసలు నేను తీర్చేసుకుంటాను."

"అలాగే! కాఫీ తీసుకో" కాఫీ కప్పిచ్చి, పెట్టె సర్దుతుంటే ఆమె మనసంతా వికలమయింది. ఒక ప్యాంటు,



షర్టు, రెండు లుంగీలు, తుండు, ఒక దుప్పటి ఉన్నాయి. ఉద్యోగస్థుడైన కొడుకు తెగించి నాల్గురకాలదుస్తులు కొనటానికి వీలులేని పరిస్థితి.

"సత్తూ! అశక్తురాలయిన అమ్మమాట వింటావురా?"

"పెళ్ళిగిళ్ళి అనక, మరేదయినా చెప్పి చూడమ్మా" అన్నాడు నవ్వుతూ.

"ఆ మాటకొరకు ఓ రోజు తగాదా పడాలేమో! ప్రస్తుతానికి ఆ విషయముకాదు. సిటీకి వెళ్ళగానే రెండు జతల బట్టలు కుట్టించుకో బాబూ!"

"అమ్మా!" అతని హృదయము ఆర్ద్రమయింది. "మళ్ళీ అశక్తురాలనే పదం వాడకమ్మా. అలాగే కుట్టించుకుంటాను. మా అమ్మకు కొడుకు స్మార్ట్ గా ఉండాలని ఉంటుందని యిప్పుడే తెలిసింది" అన్నాడు, కళ్ళు చికిలించి.

"చాల్లే వేషాలు నేర్చావు."

"అమ్మా! ఈ మధ్య పెద్దమ్మవాళ్ళ ఊరు వెళ్ళావట....!"

"అవునురా. అక్క-య్యకు చాలాజబ్బు చేసింది. నాకు తెలివివచ్చాక దానికి జబ్బుచేయుటం ఇదే మొదటిసారి" సూట్ కేస్ మూసింది.

"అమ్మా! ఆఁ ఏంలేదు." సూట్ కేస్ కు తాళంవేసి తాళంచెవి జాగ్రత్తగా జేబులో వేసుకున్నాడు.

"రేణు యెలా ఉందనేనా అడగబోయాను?"

"ఆఁ! అవును." తడబడ్డాడు.

"ఏమిటోరా బాబూ! ఆ ఇంట్లో నిశ్శబ్దం తాండవిస్తుందనుకో. యెవరిపనులు వారు చేసుకుపోతారే తప్ప, ఆప్యాయంగా మాట్లాడుకోవటం అసలు చూడలేదు. రేణుకు వాసుకు పడదుట. ఈ మధ్య రేణు..."

"ఏమయిందమ్మా తనకు?"

"నిద్రమాత్రలకు అలవాటుపడిందట.

"అమ్మా! అబద్ధం. యెవరు చెప్పారు?"

"సుబ్బమ్మ చెబితే నేను అలాగే అనుకున్నాను." నిట్టూర్చింది. "కాని కళ్ళారా చూచాను."

సత్యం క్రిందిపెదవి పంటితో నొక్కిపట్టాడు. అతనికి దిగులుగా, బాధగా ఉంది. రేణు విషయము అడక్కపోయినా బావుండేది అనుకున్నాడు. చైతన్యానికి మారుపేరులా వుండే రేణును మత్తుగా, నిదురపోవటం ఊహించలేకపోయాడు.

"వాసు ఆరోగ్యం బావుండదుట. ఇంట్లో ఈ పరిస్థితులు యెదుర్కోలేక పెదనాన్న పూర్తిగా పేకాటలో మునిగిపోతున్నారట."

"అమ్మా! ఒక్కసారి వెళ్ళిరానా?"

"ప్రాజ్ఞుడవు. ఉచితం అనుకుంటే వెళ్ళు." అన్నది.



చైతన్యానికి మతిపోతుంది. బూట్లు వేసుకుని తండ్రికి చెప్పి పెట్టె తీసుకుని బయలుదేరాడు.

అప్రయత్నంగా అతను పెద్దమ్మ ఊరికి టికెట్టు కొన్నాడు. బస్సుదిగాక అడుగులు తడబడసాగేయి. ఊహాలు …టో వెడుతున్నాయి. రేణు తనను చూచి ఏమంటుంది? పెద్దమ్మ ముఖం చిట్లిస్తుంది. వాసుమాత్రం సంతోషిస్తాడు. పెదనాన్న కూడా సంతోషిస్తాడు. అతను మేడ సమీపించాడు. విచక్షణ మేల్కొంది. రేణు తనకేమవుతుంది? ఒకప్పుడు ప్రియాతిప్రియమైన స్నేహితురాలే. ఇప్పుడు? వదిన వరుస అయిన వాసు భార్య. తన ప్రవేశంవల్ల కలతబారిన వారిమనసులు మరింత కలతబారితే? అంతే జరుగుతుంది.

"రేణూ! రేణూ!" అంటూ అతని హృదయము ఘోష పెట్టసాగింది. వెనుతిరిగాడు. మరొక్కసారి మేడ వంక చూచాడు- ఏ కిటికీలోనుండయినా రేణుముఖం కన్పిస్తుందేమోనని. చీకటిపడితే లైటుండేది కాని, బయట పగలు. గదులు చీకటిగా కన్పిస్తున్నాయి.

"రేణు నిద్రమాత్రల కలవాటుపడిందటరా." తల్లి మాటలు చెవుల్లో గింగురుమన్నాయి. 'సత్యం, నువ్వ …మ్మవుగాని ఈ మందులు, బిళ్ళలంటే నాకెంత అసహ్యమో?'

"రేణూ! నీవు యెంత దురదృష్టవంతురాలవు. ఏది …ష్టంలేదో అది నీపాల బడుతుంది" అనుకున్నాడు. రేణు …ల ఆన్చే భుజం తడుముకున్నాడు.

"సత్యం బాబూ!"

సత్యం ఉలిక్కిపడి చూచాడు. రామస్వామి జీతగాడు నిల్చున్నాడు. వాడిముఖం చాటంత అయింది.

"పోండి బాబు! పెద్దనౌకరీ అయితే నాకు చెప్పి పోరా? ఇనామ్....ఇనామ్ లేందే కదలనివ్వను."

"దానికేం అలాగే తీసుకో" జేబులో చెయ్యిపెట్టి అయిదు రూపాయలు తీసి యిచ్చాడు.

"నా బాబే! నా తండ్రే!" అతను అవి బొడ్లో దోపుకొని మెటికలు విరిచాడు.

"మంచిది వస్తాను" కదిలాడు.

"మీ పెద్దయ్యను చూడవా, బాబూ?"

"ఆఁ! చూచే వెడుతున్నాను."

"ఏంది? చూసినవా? నా దగ్గర పరాశ్కం సాగదు, బాబు! పెద్దయ్య, మా దొర నిన్నటినుండి సమాధిలో కూకున్నరు-గారెవరో పట్నంనుంచి వచ్చిన మనుషులతో"

సత్యంవీపున యెవరో ఛెళ్ళున చరిచినట్టు అయింది. మూర్తిగారి విషయము తను విన్నది నిజమేనన్నమాట.

"మీకు కోపం వచ్చిందేమో? మరి రాదూ? చెల్లెలి పెండ్లికి ఒక్కరూ రాకపోయిరి."

సత్యంముఖం మలినమయింది. ఏదో క్రొత్తవిషయము విన్నట్టుంది. తమఇంట్లో జరిగే పండుగలకు పెద్దమ్మకుటుంబం రావటం తను ఏనాడూ చూడలేదు.



అందుకే చెల్లెలి పెళ్ళికి వారు రాకపోయినా పట్టించుకోలేదని నౌఖర్లు పసిగట్టారు.

"నాకు కోపం వచ్చిందని, పెద్దనాన్న పెళ్ళికి రాలేదని నీ కెవరు చెప్పారు?"

"మళ్ళీకూడా అనకండి బాబూ! చుక్క వేసుకున్నప్పుడు, మీ పెద్దమ్మను తిడుతూ మా దొరగారితో చెప్పారు, మీ పెద్దయ్య."

"పెద్దనాన్న! త్రాగుతారా?"

"ఆఁ! మొగాడయినవాడు తాగుతాడు, బాబూ! నా పేరు అనబోకు" మెల్లగా జారుకున్నాడు.

సత్యంకాళ్ళకు బంధాలు పడ్డట్టు నిలిచిపోయాడు. గుర్తుపట్టినవారు పలుకరిస్తే యాంత్రికంగా నవ్వుతూ జవాబులు చెప్పాడు. అప్రయత్నంగా అతని పాదాలు రామస్వామిఇంటివైపు మళ్ళాయి. ఆ ప్రదేశమంతా అతనికి సుపరిచితమే. రామస్వామి భార్య సత్యాన్ని చూచి సంబరపడిపోయింది. కాఫీ, ఫలహారాలు యిచ్చింది,

"అత్తయ్యా! పెద్దనాన్నతో ఒక్కసారి మాట్లాడాలి."

"రేపటివరకు ఆగాలి నాయనా!"

"అదేమిటి?"

"ఏమయిందో తెలియదు. ఈ రెండు నెలలనుండి పూర్తిగా త్రాగుడుకు అలవాటుపడ్డారు. తెలిసినవారిని తప్పించుకు తిరుగుతాడు." ఆమె చెప్పిన వివరాలు నమ్మ

శక్యంగా లేక పైకి వెళ్ళాడు. మూర్తి గదిలోకి వెళ్ళి తలుపులు వేసుకున్నాడు.

“ఒరేయ్... సత్యం! వెళ్ళిపోరా...! మీ పెద్దమ్మకంట పడకు.” లోపలినుండి, మెద్దు మెద్దుగా అరిచాడు. సత్యం మరేం అనక బయలుదేరాడు.

“నేను చెప్పలేదా బాబూ!” ఆవిడమాటలు వినే స్థితిలో లేడు.

“మొగవాడెప్పుడూ సుశిక్షితమైన గుణగణాలు కలిగి ఉండాలి. పెద్దనాన్నయొక్క బలహీనతవల్ల పెద్దమ్మ అరాచకం కొనసాగింది. ఇలాంటి కుటుంబాలు భారతదేశంలో ఎన్నో ఉన్నాయి. పేకాట, త్రాగుడు, రేసులు, అప్పులు ఇవే కుటుంబాలను నాశనం చేస్తాయి. ఇంటికి వెళ్ళినా అతన్ని పెద్దమ్మ ఏ విధంగా ఆదరిస్తుందో తెలుసు. వీళ్ళింటికి రాకపోయినా బావుండేదేమో, అనుకున్నాడు. మెల్లగా నడుస్తూ చీకటిపడింది గమనించనే లేదు. అతని మనసును ముసిరిన చీకట్లముందు బయటిచీకటి లెక్కలోకి రాలేదేమో?

## 23

సుశీల, వాసు ఇద్దరూ ఇంటికి వచ్చేసరికి మామూలుగానే ఓ మంచముపై పడుకుని మత్తుగా దొర్లుతుంది రేణూ!

“రేణూ!” సుశీలగొంతు కఠినంగా ఉంది.

“ఎవరు?” కళ్ళువిప్పి ఆవులించింది రేణు. “సుశీల



ఆంటీ... నమస్తే ఆంటీ! నాకు నిదురవస్తుంది” అటు తిరిగి పడుకుంది. సుశీల గుంజి కూర్చోబెట్టింది.

“ప్లీజ్! ఆంటీ! ఏం కావాలి” అన్నది కళ్ళుమూసుకుంటూ. సుశీలకు కళ్ళమ్మట నీళ్ళుతిరిగాయి. రాయిలా గుమ్మంలో నిల్చున్న వాసును పైకి వెళ్ళమని సైగచేసింది. అతను అపరాధిలా తలవంచుకుని వెళ్ళిపోయాడు. సుశీల రేణుదగ్గరగా వెళ్ళి తలనిమిరింది. కోర్కెలు తీవ్రంగా ఉంటాయన్న అనుభవం సుశీల కెప్పుడూ రాలేదు. స్త్రీ పురుషుల వాంఛలు అంటే ఆమె కెందుకో ఏవగింపు. రేణు పూర్తిగా ఆమెకు వ్యతిరేకం.

వంటింట్లోకి వెళ్ళి, రెండు వేడి టీలు తెమ్మని చెప్పింది సుబ్బితో. గ్లాసెడు చల్లటినీరు తెచ్చి రేణుముఖాన చిలుకరించింది.

“ఓ! ఏమిటిది?” విసుగ్గా లేచింది రేణు. పమిటతో ముఖం తుడుచుకుంది.

“ఆంటీ! మీ వదిన ఆలయానికి వెళ్ళింది. మరోపది నిమిషాలలో వస్తుంది. నన్ను వదిలేయి.”

“రేణూ!” సుశీల రేణు తలను హృదయానికి హత్తుకుంది.

“నీ విలా మత్తులోపడివుండటం నేను సహించలేను.”

“మరేం చేయమంటావు ఆంటీ!” పూర్తిగా జాగ్రదవస్థలోకి వచ్చింది.

"రేణూ! జీవితంలో సెక్స్ ఒక్కటేనా ముఖ్యం?" తీక్ష్ణంగాఉందా ప్రశ్న.

"ఆంటీ!" నీరసంగా నవ్వింది. "ఆ ప్రశ్నకు జవాబు మనిద్దరమూ చెప్పలేము."

"జవాబు తప్పుదారి పట్టించకు."

"జీవితమే తప్పుదారి పట్టింది ఆంటీ! ఆడదానికష్టాలు అంతమొందాయని 'సెక్స్ మాటర్ ఆఫ్ ఫ్యాక్ట్' అని రాసి మేం విప్లవ కవులం, రచయితలం అనుకోవటానికి బాగుంది. నేను వేసే ప్రతి అడుగును పరిశీలిస్తుం దీసమాజం. ముఖ్యంగా మాకు స్వాతంత్ర్యం లేదో అని ఏడ్చే స్త్రీలే తోటిస్త్రీ కన్నీటిలో తమ ఆనందం తిలకిస్తారు."

"రేణూ!"

"నా అంతరంగిక జీవితరహస్యం అందరికీ తెలిసి పోయింది. అలాంటప్పుడు నవ్వినా, అలంకరించుకున్నా, ఇతరులతో మాట్లాడినా తప్పే. దానికితోడు సత్యంతో నా చనువుకూడా తెలిసిందే."

"నువ్వూహించినంత సంకుచితులు యెవ్వరూ లేరు ఈ ఇంట్లో."

"ఆంటీ!" జాలిగా చూచింది. "మనము యెన్నో పదాలు అర్థం తెలియకుండానే ఉపయోగిస్తున్నాము. యెన్నో సూత్రాలు ఆచరణలేకుండా వల్లిస్తున్నాము. విద్యావతి అయినా, విద్యాహీనురాలయినా స్త్రీ సాటి



స్త్రీని సానుభూతితో చూచే తరుణం రాలేదు. దగ్గరలోనే అలాంటిమార్పు రాగలదన్న నమ్మకంకూడా లేదు."

"నేను అడిగిన ప్రశ్నకు జవాబు అదికాదు."

"విశాల హృదయులే ఈ ఇంట్లో వుంటే..." రేణు పళ్ళు బిగుసుకున్నాయి.

"ఉంటే-?" రెట్టించింది.

"నేను ఈ ఇంటి కోడలని అయ్యోదాసను కాను. ఒక స్త్రీనిస్సహాయతను ఆధారంగా చేసుకుని నాటకం ఆడవలసినపని లేనేలేదు."

"ప్రతిఘటించలేకపోయావా?"

"ప్రతిఘటించేదాన్ని, నిరసించేదాన్ని, ఆశతోపాటు ఆత్మాభిమానం కలదాన్ని ఆంటీ! మా అమ్మను ఋణవిముక్తురాలిని చేశాను."

"రేణూ....!" సుశీల హృదయము కదిలిపోయింది. సుబ్బి తెచ్చిన టీ త్రాగించింది.

"చూడు రేణూ! అతిగారం, అతి జాగ్రత్తవల్ల బాబు ఈ ప్రపంచానికి దూరంగా పెరిగాడు. వాడెంతో వాడి భార్యవయిన నీవు అంతే నాకు. మీ ఆనందమే నాకు కావాలి."

"ఆనందం!" విరక్తిగా నవ్వింది.

"గతం వదిలివేయమ్మా. నేను ఇప్పుడే సకియాటిస్టు దగ్గరకు వెళ్ళివస్తున్నాను. వాసు నిన్ను ప్రేమించి చేసు

కున్నాడు. దూరం ఉండటానికి ఏదో బలమయిన కారణం ఉంటుందని ఊహించాను. అది నిజమేనని తేలింది."

"ఏమిటట ఆంటీ ?" కుతూహలంగా అడిగింది.

"వాసు నీముందు ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్‌తో బాధ పడుతున్నాడట రేణూ!"

తెల్లబోయి చూచింది రేణు. కాని మెల్లి, మెల్లగా తనపట్ల అతను ప్రవర్తించే తీరు గుర్తుకు రాసాగింది.

"మొదట వాసు ఏదో వ్యాపకంలో పడాలి. తాను సంపాదించగలనన్న నమ్మకము కలగాలి. మొగవాడెప్పుడూ ఆధిక్యతను కోరుకుంటాడు. స్త్రీ ప్రేమముందు ఆ ఆధిక్యత వదులుకుంటాడు. ఆ సంగతి అతనికే తెలియదు."

"నన్నేం చేయమంటావు ఆంటీ ?"

"మొదట నీ పీ మాత్రలు మానాలి."

"అంత తేలిక అనుకోను."

"నిజమా ?" పరీక్షగా చూచింది సుశీల. "పోనీ వాసుచేత విడాకులిప్పిస్తాను."

"సత్యంతో వెళ్ళమంటావు కదూ! వెళ్ళినా లాభం లేదు ఆంటీ! సత్యం ఈ దేశంలో పుట్టిన పురుషుడు. ఈ ఇంటికి మా అమ్మలాగే అతనూ ఋణపడి ఉన్నాడు. నన్ను అంగీకరిస్తాడని అనుకోను." అన్నది చిత్రంగా నవ్వుతూ.

"నేను మాటవరసకు అన్నాను రేణూ! అది జరిగే పని కాదు."



"నేనూ మాటవరసకే అన్నాను."

"తెలుసు. మనము వాసును చూసుకోవాలి. అతన్ని మార్చే ప్రయత్నం చెయ్యి." కన్యగా మిగిలిపోయిన సుశీల భర్తను ఆకర్షించటం యెలాగో చెప్పలేదు.

"ఊఁ!" అన్నది నిట్టూరుస్తూ.

"అది నీకు యిష్టముండదని తెలుసు. అభిమానంగల ఏ ఆడపిల్లకు ఇష్టం ఉండదనుకో."

"మంచిది" అన్నది. రేణు ఒక్కొక్కసారి ఆలోచిస్తుంది. తన చలాకీతనం, తర్కశక్తి యెటు మాయం అయ్యాయి అని రాముడిలా సత్యం లాక్కుపోలేదుకదా! శారదరావటంతో వదినా, మరదళ్ళు వెళ్ళి గదిలో కూర్చుని మూర్తికోసం మనిషిని పంపారు. పది నిమిషాల్లో మూర్తి వచ్చాడు.

"రేణూ! అమ్మకు ఉత్తరం రాయటంలేదా? ఆందోళన పడుతూ నాకు రాసింది" తల్లిరాసిన ఉత్తరం ఆమెపైకి విసిరి గదిలోకి వెళ్ళాడు.

ఉత్తరంనిండా తల్లిపడే ఆరాటం, ఆవేదన కనిపించాయి. లేచివెళ్ళి చల్లటి నీటితో శుభ్రంగా ముఖం కడుక్కొని వచ్చింది. బల్లముందు కూర్చొంది. కాగితం, కలం తీసుకుంది.

"ప్రియమైన అమ్మకు,

అమ్మా! నీకు ఉత్తరం రాయాలని ప్రతినిమిషం

అనుకుంటాను. కాని ఆయన ఒక్క క్షణం పడనివ్వరు." ఆపింది. ఎంత మధురమైన భావన! నిజంగా వాసు తనపనులకు అడ్డంవస్తాడా! టైఫాయిడ్ నయము అయ్యాక కాబోలు ఒకరోజు వాసు పేపరు చదువుతుంటే చనువుగా అతని మెడ చుట్టూ చేతులువేసింది.

"వాసూ! ఫలహారం చేద్దాం పద" అన్నది.

"నన్ను పేపర్ చదువుకోనియ్యి రేణూ! నువ్వెళ్ళి అమ్మకు సాయము చెయ్యి" చేతులు తీశాడు. నిట్టూర్చి మళ్ళీ మొదలుపెట్టింది.

"వాసు ఆరోగ్యం గురించి దిగులువద్దు. ఇప్పుడు చాలా బావున్నాడు. నేను మూకుడుగా అసలు ప్రవర్తించటంలేదు. నాకు ఇక్కడ అన్నీ అమరుతున్నాయి. రోజు విడిచి రోజు సినిమాకో, సిటీకో వెడుతున్నాము." మళ్ళీ ఆగిపోయింది పెన్ను ఈ అబద్ధాలు రాయనని తన అసహాయతపై కోపంవచ్చింది రేణుకు. ఏ తల్లిని అవమానంనుండి రక్షించాలని తను తనజీవితాన్ని పణంగా పెట్టిందో ఆ తల్లి మనశ్శాంతి కోసము ఆ మాత్రం అబద్ధం ఆడక తప్పదేమో?

ఒకరోజు బలవంతంగా సినిమాకు తీసుకుపోయింది వాసును. అక్కడినుండి 'జూ'కు వెళ్ళారు. రాత్రికి ఇల్లు చేరేసరికి వెన్నుపోటు ప్రారంభం అయింది.

"అదేమిటే వాడంటే అంతకక్ష నీకు! హనిమూన్‌కు వెళ్ళి జ్వరంతో వచ్చారు. సినిమాకెళ్ళి..." శారదమాటలు



పూర్తిగా వినకుండానే వచ్చేసింది క్రిందికి. మళ్ళీ రాయటం మొదలుపెట్టింది.

"నీతో ఆడుకోవటానికి చిన్న పాపాయి కావాలా? అది సాధ్యంకాదు. మామయ్య పిల్లలున్నారుగా. నీ స్నేహితురాలు పాపాయి పుట్టినా, నీదాకా రానిస్తుందా? ఇంకా అలాంటిదేం లేదు. ఏమిటమ్మా సోది, కొన్నాళ్ళు మేం సుఖంగా ఉండటం నీకిష్టంలేదా?"

నిజంగా తను సుఖంగా ఉందా? దానికి జవాబు చెప్పటం చాలాకష్టం. ఓ సామాన్యురాలిని సుఖంగురించి నిర్వచన అడిగితే హోదా, కారు, కావల్సిన చీరలు, నగలు, డబ్బు ఉన్నాయి. ఇంకేం సుఖంకావాలి అంటుంది. శారీరక వాంఛలు తీర్చుకోవటంవల్లే సుఖం పొందుతారన్నది సత్యదూరం కాదు. మనసులువిప్పి మాట్లాడుకుంటూ, ఒకరి ఆలోచనలు మరొకరు పంచుకుంటూ, జీవితం ఉపయోగకరము చేసుకుంటే సుఖముంటుందేమో రేణులాంటివారికి. అతనికి పాలుతీసుకువెళ్ళింది. గ్లాసు చేతికిచ్చి ప్రక్కన కూర్చుంది. మెట్లదగ్గరున్న అద్దంలో తనరూపం చూసుకుని తనే మైమరచిపోయింది. వాసు పరీక్షగా చూశాడు.

"ఎంత అందంగా ఉన్నావు రేణూ!" దగ్గరకుతీసుకున్నాడు. నరాల రొదకు కాలిపోతున్న శరీరాన్ని అతనికి దగ్గరగా, మరింత దగ్గరగాచేసి, తన అధరాలు అందించింది. అతని శరీరం చల్లగా మంచుకంటె శీతలంగా ఉంది. వేడి పుట్టించాలన్న ఆమె ప్రయత్నం వృథా అయింది.

"రేణూ! ఈ పూటకు నన్ను ఒంటరిగా వదిలేయి."
వాసు అడిగాడు.

"ఏ పూట మనము జంటగా ఉన్నామని?" విసురుగా లేచింది. మళ్ళీ తనను తాను సంబాళించుకుంది.

"వాసూ!...మధ్యాహ్నము ఏమయిందో?...."

"రేణూ! ఏమిటి సోది? టైమెంతో తెలుసా! పద కొండు. నేను పదిదాటినాక మేల్కుంటే ఆరోగ్యం దెబ్బ తింటుంది" అన్నాడు కళ్ళుమూసుకుని. ఆమెకు ఆ మాటలు కొరడాదెబ్బలా తగిలాయి. పంటితో పెదవిని బిగబట్టి బయటికి వచ్చింది. ఇలాంటి సంఘటనలు యెన్నో! అతని లోని కోర్కెలు వికసించలేదేమోనని, ఎడ్యుకేటివ్ గా ఉన్న కొన్ని పుస్తకాలు తెప్పించి, అతనిగదిలో పెట్టింది. వాటి అర్థం గ్రహించలేని శారదమ్మ మండిపడుతూ చెత్తబుట్టలో పడవేయించింది.

"మేము ఏలుచూసుకుని మళ్ళీ ఒకసారి ఢిల్లీ వస్తాము. ఉంటాను" ఉత్తరము ముగించి, అడ్రసురాసి సబ్బికిచ్చింది. ఆవలింతలు వస్తున్నాయి. మరోమాత్ర వేసుకోవాలని మనసు బలంగా పీకుతుంది. నిగ్రహించుకుని పైకివెళ్ళింది- భర్తను ప్రసన్నుడిని చేసుకోవాలని. స్త్రీగా కాదు- జిజ్ఞాస గల ఒక యువతిగా, వైద్యులకుపయోగపడే సాధనంగా- ఒక స్త్రీ చేసిన తప్పు సరిదిద్దుకోవాలనే తపనతో.



# 24

ధోవతి కట్టుకుని, లాల్చీ వేసుకుని, భుజంమీద కండువా వేసుకుని బయలుదేరుతున్న వాసునుచూస్తే రేణుకు నవ్వువస్తుంది. బలవంతంగా ఆపుకుంది. మూర్తి తన పలుకుబడి, డబ్బు రెండూ ఉపయోగించి గ్రామపంచాయితీ బోర్డు మెంబర్స్ ను అందరినీ లోబరుచుకున్నాడు. ఫలితంగా రాబోయే యెన్నికలలో వాసును ఎన్నికలలో గెలిపించాలి. మామూలు మెంబరుగా కాదు, సర్ పంచ్ గా. అందుకే వాసు రోజూ చుట్టూ గ్రామాలు తిరుగుతున్నాడు.

మెట్లు దిగుతున్న వాసుకు తల్లి ప్రేమతో చెప్పిన పాఠము గుర్తుకు వచ్చింది. వెంటనే వెనుతిరిగాడు.

"రేణూ!"

"ఏమిటి వాసూ...! సారీ ఏమండీ!" రేణుకు సుశీల చెప్పిన మాటలు గుర్తుకువచ్చాయి. అతన్ని గౌరవంగా చూడాలని. "వెళుతున్నాను" అని బయటికి వెళ్ళిపోయాడు. తలుపు ఆసరాగా చేసుకుని నిల్చుండిపోయింది రేణు.

వాసు తిన్నగా పంచాయితీబోర్డు మెంబర్స్ ఉన్న చోటికి వెళ్ళాడు. తన ఊరినుండీ ఇద్దరు మెంబర్లున్నారు. వారిలో ఒకతను మీటింగులకు రావటంలేదుట. అంతవరకు తండ్రి చెప్పాడు. ఆ తరువాత సంగతి అర్థంకాలేదు.

"గణపతిగారూ!" రెండో మెంబర్ ని పిలిచాడు.

అటు ఖండువా, ఇటు ధోవతి సవరించుకోవటానికి మహా అవస్థగా ఉంది.

"ఏమండీ!"

"ఇప్పుడు మనము ఏంచేయాలి?"

"మనం ఏం చెయ్యక్కరలేదండీ. మీటింగులకు హాజరవని మెంబరు సర్వేశ్వరరావును తొలగించి, మళ్ళీ ఎన్నికలు జరుపుతారు. మీకు వ్యతిరేకంగా ఏమీ జరగదు. మీరు నిశ్చింతగా ఉండండి." గణపతి హామీ యిచ్చాడు. దానికి కావల్సిన నేపథ్యం అంతా తండ్రి అమర్చాడని అతనికి తెలియదు.

"మీ సహాయానికి ధన్యవాదాలండీ" అన్నాడు. కావల్సిన తతంగం పూర్తిఅయింది. వాసు తీసివేసిన సర్వేశ్వరరావు స్థలము ఆక్రమించాడు. ఆ స్థలం యెలా వచ్చింది అన్నది అప్రస్తుతము అతనికి. అందరి అభినందనలు స్వీకరించాడు. అదేదో క్రొత్తలోకంలా ఉంది. ఇలాంటి అనుభూతి అతనికి క్రొత్తగా ఉంది. అందరూ అభినందిస్తుంటే పొంగిపోయాడు.

"కంగ్రాచ్యులేషన్ మై బాయ్...!" మూర్తివచ్చి అభినందించాడు. ఏదో వాసన వెగటుగా వచ్చింది. ముఖం చిట్లించాడు. అతను అందరితో మాట్లాడి నవ్విస్తున్నాడు. వాసు కృంగిపోయాడు. తనెందుకలా మాట్లాడలేడు! కాలేజి రోజులలోకూడా అంతే. తను క్లాసునుండి బయటికి వచ్చేసరికి కారు రడీగా ఉండేది. కారుకంటె యెక్కువ అమ్మ



మాటలు తనను అందరికీ దూరంగా ఉంచేవి. మడ్డి ఓడుతూ అడ్డమైన చిరుతిళ్ళు తింటూ, తిరిగే విద్యార్థులంటే అసహ్యం కలిగేది. అదే సంకోచత్వము యెవరితో మాట్లాడాలన్నా అడ్డువస్తుంది.

"రండి సర్...! టీ తీసుకుందాము" గణపతిపిలిచాడు. అందరూ బల్లదగ్గరకు వచ్చారు అక్కడ 'టీ'ని చూడగానే డోకు వచ్చినంత పనయింది. గోధుమరంగు బారిన కప్పులు, అందులో ఎఱ్ఱమన్ను నీటిలా ఉన్న టీ.

"తీసుకోండి."

"ఇది టీయా?"

"మన హోటల్ వాడు ఇలాగే చేస్తాడండీ!"

"చూస్తేనే డోకువస్తుంది" ముఖం చిట్లించాడు. అందరూ ముఖాలు చూచుకున్నారు.

"మా వాడికి ఇలాంటివి క్రొత్త అనుభవములెండి" అన్నాడు మూర్తి. ఆ మడ్డిటీని అమృతంలా త్రాగేతండ్రిని చూచి కళ్ళు పెద్దవిచేశాడు వాసు. ఈ టీ త్రాగినట్లు అమ్మకు తెలిస్తే! యెందుకో మూర్తికి విపరీతంగా చెమట పోస్తుంది.

"చూడండి గణపతీ! సర్వేశ్వరరావు పని తేలికగా కొట్టేశాము. ఇక సర్పంచ్ రామస్వామిని..."

"అంతా నాకు వదిలేయండి. నో కాన్ఫిడెన్స మోషన్ తేవటం, అయ్యగారిని టకీమని ఇంట్లో కూర్చో

పెట్టటం నిమిషాలమీది పని." గణపతి హామీ యిచ్చాడు. మిగిలినవారు ముఖాలు చూచుకున్నారు. వారు రామస్వామి మూర్తి స్నేహం యెరగనిది కాదు.

"ఊఁ! సాయంత్రం ఓసారి కనపడు."

"చిత్తం" తండ్రీ కొడుకులు కారుదగ్గర కొచ్చారు.

"వాసూ! అందరు త్రాగే టీని అలా అనొచ్చా?"

"అది టీయా నాన్నా?"

"మన దేశంలో చాలామంది త్రాగే టీయే అది. అయినా యెంత అసహ్యమైన పదార్థం అయినా డోకు పెంట, అని అనకూడదు వాసూ!"

"నిజమే నాన్నా!"

"మన కిష్టంలేకపోతే త్రాగినట్టు నటించి వదిలి వేయాలి. మనము కడుపునింపుకోవటానికి కాదు. అక్కడ టీ తీసుకున్నది- సభ్యతకోసం. తెలిసిందా?"

"నిజం నాన్నా!" అన్నాడు. కార్లో కూర్చున్నా అతనికి మహా ఆరాటంగా ఉంది. తనకేం తెలియయవు. నలుగురిలో తిరగాలి. అప్పుడే తను నలుగురిలో మెలగడం నేర్చుకుంటాడు.

"నాన్నా! ఇక్కడ క్లబ్బులు లేవా?"

"యెందుకు, వాసూ?"

"కాస్త నలుగురిలో తిరగాలని." వాసు చదివే ఇంగ్లీషు నవలల్లోని నాయకులు క్లబ్బుల్లోనే తిరుగుతారు.



"సిటీలో ఉందిరా. చేరుతావా?"

"అవును నాన్నా!"

మూర్తికి ఇది ఒకవిధంగా మంచిదే అనిపించింది. అక్కడ స్త్రీపురుషులు స్వేచ్ఛగా తిరిగితే, కొంతజ్ఞానము అబ్బుతుంది అనుకున్నాడు. డ్రైవరుకు క్లబ్బుపేరు చెప్పాడు.

"అక్కడికి వెళ్ళి మెంబర్‌షిప్ ఫీజుకట్టి, ఏ విషయములో ఆసక్తి ఉంటుందో దానిలో చేరు వాసూ!"

అతను దిగాడు. కారు కదిలిపోయింది. మూర్తిని చూస్తూనే శారద యెదురువచ్చింది.

"వాసు ఏడండీ?"

"క్లబ్బుకు వెళ్ళాడు."

"ఒంటిగానా?"

"మరి జంటగా నేను వెళ్ళాలా?"

"బావుంది మీ ధోరణి! వాడు యెప్పుడయినా ఒంటరిగా వెళ్ళాడా?"

"వాడు యెప్పుడయినా పెళ్ళాడినాడా?"

"ఏమిటా తలతిక్క ప్రశ్నలు?"

"మరి! యెప్పుడో ఒకప్పుడు మొగాడన్న వాడు ఒంటరిగా బయటికి పోవాల్సిందే. వాడిని ఇప్పటికే కొరగానివాడుగా తయారుచేశాము."

"మీ కంటికి వాడు అలాగే కనిపిస్తాడు. బి. ఏ.

పాసయ్యింది యెందుకట! మెల్లగా వాడే తెలుసుకుంటాడు."

"శారదా! డిగ్రీలు వేరు, ప్రపంచజ్ఞానము వేరు." అరిచాడు. ఆమె తెల్లబోయింది.

"అవును లెండి! వాడికి మీలా పేకాటవస్తే ప్రపంచజ్ఞానమున్నట్టు లెక్క" యెప్పటిలా ఆయువుపట్టుమీద దెబ్బతీశాను అనుకుంది.

"పేకాటతో ఆవేశావేం? తాగుతున్నాను. ఎందుకో తెలుసా? నీ ఆధిక్యత, అహంకారము భరించలేక. నా కళ్ళముందే నా కొడుకు రోగాలపుట్ట కావటం చూడలేక, వాడి కాపురం ఓ నిశ్శబ్దగీతిక అయింది."

"ఏమిటి మీరంటున్నది?" అపరకాళిలా లేచింది.

"ఇందులో అబద్ధం ఉందంటావా?"

"భగవంతుడా...!" రెండుచేతులతో తలబాదుకు ఏడ్చింది.

"ఛీ! ఒక్కనాడయినా కొడుకుని యెత్తుకుని ముద్దాడావా? వాడివిషయము పట్టించుకున్నావా?" ఈనాడు... ఈనాడు...నాకు వాడిపై వున్న ప్రేమకు వంక పెడుతున్నావా ఆవేశంతో అరిచింది.

"నోరుముయ్యి! ఒక్కదానివే కొడుకును కన్నట్టు మహా పోజు! వాడు నాబిడ్డ అన్న భావన కలుగనిచ్చావా నీ మత్తులో మూర్ఖుడిని అయ్యాను. ఆనందంగా గడపాల్సి వాడి జీవితం..."



"ఆపండి."

"నిజం అంత చేదుగా ఉంటుందా? నీ పంతం నెగ్గాలని, నీ ఆటలే సాగాలని..."ఆవేశంతో పిడికిళ్ళు బిగించాడు.

"ఏం కొడతారా?" వెళ్ళి అతనిపట్టు గుండెలదగ్గర పట్టుకుంది. అతను ఒక్కతోపు తోశాడు. వెళ్ళి సోఫామీద పడింది.

అంతవరకు రంగంలోకి రావాలా వద్దా అని ఆలోచిస్తున్న రేణు విషమించిన పరిస్థితి గమనించింది.

"మామయ్యా!" గబాగబా మెట్లుదిగసాగింది.

"నిన్ను చంపితేగాని నా మనసు శాంతించదు." అంటూ వెళ్ళి మెడపట్టుకుని ఊపుతూ ఆ చెంప, ఈ చెంప వాయించాడు.

"మామయ్యా! వదలండి! ఏమిటి మీకు మతిపోయిందా?" రేణు అతన్ని వెనక్కులాగింది.

"వదలవే! వదులు అతన్ని. చంపనీ నన్ను...." ఆవేశంగా లేచింది.

"ఆంటీ! మీకు మతిపోయిందా?"

"పోయిందే! పూర్తిగా మతిపోయింది. ఈ జూదరి, ఈ తాగుబోతు నన్ను యెన్నిమాటలన్నాడే! నాహృదయం ముక్కలు చేశాడే!"

"నేను జూదరిని, తాగుబోతును కాను, హంతకుడిని" ముందుకు దూకాడు.

"మామయ్యా!" అతని చేతుల్లోనుండి శారదమ్మను విడిపించడం కష్టమయిపోయింది.

"సుబ్బీ! సుబ్బీ!" రేణు కేకలకు సుబ్బి పరుగెత్తుకు వచ్చింది. యిద్దరూ అతన్ని విడదీశారు.

"నన్ను... నన్ను కొడతావా? అవమానం చేస్తావా?" ఏడుస్తూ, ఒగరుస్తూ, ఆవేశపడుతూ అడిగింది శారద.

"నీ అదృష్టం బావుంది. తప్పించుకున్నావు. ఇకనుండి వాసు విషయాలలో అనవసరమైన జోక్యంవదిలేయి" చరచర బయటికి వెళ్ళిపోయాడు మూర్తి.

"వెడుతున్నాడు చూడు! మొదటినుండి బాధ్యతలు తప్పించుకున్నాడు. నన్ను...నన్నిలా ఏడిపిస్తున్నాడు."

"ఆంటీ! మీరు కాసేపూరుకోండి." రేణు ఆమెను గదిలోకి తీసుకుపోయింది.

"నేను ఏమనను. రేణూ! ఈ మూడు నెలల్లో త్రాగుడుకు యెంత ఖర్చయిందో తెలుసా?" వెక్కుతూ అడిగింది. రేణుకు తన అశక్తతపై తనకే కోపం వస్తుంది. జడపదార్థంలా వుండే వాసును కరిగించలేకపోతుంది. ఏం మనుష్యులు! ఇటు తండ్రి మనఃశ్శాంతి పేరున ఇల్లు గుల్ల చేస్తున్నాడు.

"భగవంతుడా! నన్నెందుకు పరీక్ష చేస్తున్నావు? ఒక్కసారి చావెందుకు రాదు. అనహా....అనహా...." శారద రోదిస్తుంది. శారదను చూస్తే రేణుకు భయము వేసింది. అలాంటి ఆకారంలో యెప్పుడూ కనిపించలేదు. ఆ సమయములో యెక్కువ ఆలోచించటం మంచిదికాదు. ఇలాంటి



ంఘటనలు రోజూవుండే యిండ్లు వున్నాయి. అందరూ నికి అలవాటుపడ్తారు. నిన్నటివరకు ఒకరికి ఒకరు ణంలావున్న జంట ఒకేసారి యిలా ఒకరిని ఒకరు షించుకుంటే భరించటం కష్టతరమే.

"ఆంటీ! ఏదో ఆవేశంలో ఉన్నారు మామయ్య."

"ఆవేశం కాదే. ఈ ఇంటి కేదో అనర్థం వచ్చేలా ంది." తల బాదుకోసాగింది.

"ఆంటీ!" తీక్ష్ణంగా పిలిచింది. "తన పంతం సాగానుకునేవారితో యిదే సమస్య."

"లేదు రేణూ! నీకు అర్థంకాదు నా బాధ. ఏ తల్లీ న బిడ్డను చూడనంత అపురూపంగా చూచాను. ఎందుకు? నాడు యిలా మాటలు పడటానికేనా? ఈయన ఏం ట్టించుకున్నారని!"

"ఆంటీ! ప్లీజ్! మీరు కాసేపు ప్రశాంతంగా డండి." రేణు ఓదార్చింది. బలవంతంగా ఆమెచేత కాఫీ తాగించింది.

మనిషికి ఏ ఒక్కటీ 'అతి' కాకూడదు. శారద శించినదంతా పొందింది. ఆమె భర్తనుండి ఇలాంటి నిరారణ లభించలేదు ఏనాడూ. అది ఆశించని పరిణామము. అర్థరాత్రివరకు అలాగే కూర్చుండిపోయింది. కన్నీరు కారుతూనే ఉంది. రేణు రాత్రంతా జాగరణ చేసింది. తండ్రి డుకులలో యెవరూ చూలేదు. తెల్లవారుఝామున ఎప్పుడో నుకు పట్టింది.

"అమ్మగారూ! అమ్మా!" గంగన్న పిలుపు వినిపించి ఉలిక్కిపడి లేచింది రేణు. శారద సొమ్మసిల్లినట్టు నిదుర బోతుంది. వెళ్ళి తలుపుతీసింది. సత్యంస్థలంలో వచ్చాడు గంగన్న.

"పాలు పితుకడానికి ఆలస్యం అయిపోయిందమ్మా! నేను నౌఖరీలోకి వచ్చాక యెన్నడూ జరుగలేదు." అన్నాడు పాలచెంబులతో బయటికి వెడుతూ.

ఆ యింట్లో శారదపాత్ర ఏమిటో యెరగనిది కాదు. ఆమె తన ప్రభావమే చూపిందిగాని, తన ప్రభావంవల్ల ఇతరులను ప్రభావితం చెయ్యలేదు. అదే వచ్చిన చిక్కు. ఆవిడ లేకుండా ఇల్లు గడవటం దుర్లభమే! రేణు తను పరాయిదానిలా మిగిలిపోకూడదని, చకచక తనకు గ్రహింపు ఉన్నంతవరకు పనులుచేసింది. పాలు తెచ్చిన గంగన్నను చూస్తుంటే, మొదటిసారిగా సత్యం పాలచెంబు దొర్లించిన ఘటన గుర్తుకు వచ్చింది. నిట్టూర్చి కాఫీనీళ్ళు ఫిల్టర్లో పోసింది. సుబ్బివచ్చి కప్పులు కడుగసాగింది.

"అమ్మా!"

"ఏం గంగన్నా?"

"వ్యవసాయం గడవటం కష్టంతల్లీ! యజమానులు కనీసం వారానికోసారయినా వచ్చి చూసుకోవాలి."

"మామయ్యతో చెప్పావా?"

"ఏం చెప్పాలి తల్లీ! విన్నప్పుడు ఇదిగో ఇప్పుడే



వస్తాను అంటారు. మళ్ళీ ముఖం చూపించరమ్మా. మీ ఉప్పు తింటున్నోణ్ణి."

"రేపటినుండి నేను రానా?"

"మీవల్ల ఏం అవుతుందమ్మా!" జాలిగా నవ్వాడు.

"ఏం? మామయ్య మాత్రం నాగలి పట్టేవారా, ఇంజన్ ముట్టేవారా? నాకు పర్యవేక్షించడం చాతనవును" అన్నది.

"మంచిదేనమ్మా" గంగన్న వెళ్ళిపోయాడు. రేణు కాఫీ త్రాగి, తన కార్యకలాపాలకో ప్రణాళిక ఏర్పరచుకుంది.

సదుద్దేశంతో రేణు తనపై వేసుకున్న బాధ్యత శారదమ్మకు అశనిపాతమే అయింది. ఆ యింట్లో తనూ అనే ఓ వ్యక్తి లేకపోతే యెంత నష్టమో, యెంత కష్టమో తెలియజేయాలనుకుంది. కాని ఒకటి రెండురోజులలో, పనులు యథావిధిగా జరిగిపోవటంతో ఆమెకు జీవితంపై పూర్తిగా విరక్తికలిగింది. యెప్పుడూ గదిలో కూర్చుని మౌనంగా కన్నీరు కార్చటమో, నిదురపోవటమో చేస్తుంది. రేణు లాభంలేదని సుశీలకు కబురు చేసింది.

# 25

వాసూ!"

రేణుగొంతు కోపంగా వినిపించటంతో బయటికి వెళ్ళేవాడల్లా ఆగిపోయాడు వాసు.

"యెక్కడికి ?"

"క్లబ్బుకి.... ఆఁ! అలాగే సిటీలో పనికూడా వుంది" అన్నాడు.

"నా కళ్ళల్లోకి సూటిగా చూచి ఆమాటను."

"రేణూ! నాకు పనిలేనిది యెందుకు వెడతాను ?"

"తాగి తందనాలు ఆడటానికి." కసిగా అంది.

"రేణూ !"

"ఇంకా, ఆడవారి వెంట తిరగడానికి అవునా ?"

"... ..."

"వాసూ! బజారు ఆడవారికున్న అందం నాకు లేదు కదూ!"

"రేణూ !" అతనినుదుట చెమటపట్టింది.

"బావుంది వాసూ! నువ్వు అమాయకుడివిగా, అర్భకుడివిగావుంటేనే బావుండేదేమో? అందరమూ ప్రయత్నం చేసి నిన్ను పాడుచేశాము." అన్నది.

"రేణూ! నన్ను క్షమించు. నీవంటే నాకు గౌరవ భావం తప్ప, మరేభావమూ కలుగటంలేదు. నీకు చేరువగా రావాలని యెంతప్రయత్నించినా, నా హృదయము గూడు కట్టుకున్న నీ ప్రేమరహస్యం- నన్ను దూరం నెడుతుంది, నిర్వీర్యుణ్ణి చేస్తుంది. నన్ను క్షమించు." ఆమె జవాబుకు యెదురుచూడకుండా వెళ్ళిపోయాడు.

రేణు పిచ్చిదానిలా అతనివంక చూడసాగింది. కారు



దిలిపోయింది. ఈ మొగవాళ్ళమనసు జడపదార్థమా ? లానుగుణంగా యెన్ని వ్యవస్థలు మారినా, వీరి మనసు ాత్రం మారదేమో? రాయటంకు పేజీలకు, పేజీలు ప్లవం, ఉమెన్ లిబ్, ఆధునిక స్త్రీ అని వ్రాస్తారు. చేత కు వచ్చేసరికి అదే పాతచింతకాయపచ్చడి భావాలు. ను పదిమందిని ప్రేమించవచ్చుకాని తనభార్య వివాహానికి ార్వం యెవర్నీ అభిమానించకూడదు, ప్రేమించకూడదు. దే న్యాయము. తన ప్రేమసంగతి తెలిసి యెందుకు పెళ్లాడి ట్టు! అందమైనభార్య అలంకారప్రాయమై ఉండాలి.

రేణు మెల్లగా వంటింటివైపు పోసాగింది.

"రాధాలోలా, గోపాలా,
భక్తులపాలి ఓ బాలా!
త్రేతా యుగములో రాముడివట
ద్వాపరయుగములో కృష్ణుడివట
కలియుగములో సాయిబాబావట
భక్తులపాలిట దేవుడివట ॥రాధా॥

శారదతోపాటు మరో నలుగురు ఆడవారుకూర్చొని యిబాబాగారి ఫోటోముందు భజనచేస్తున్నారు. రోజూ దే తంతు. అది మధ్యాహ్నమువరకు సాగుతూనే టుంది.

"ఆంటీ !"

"సాయీ.... సత్యసాయీ !" చెంపలు వేసుకుంది రదమ్మ.

"ఆంటీ!"

"ఏమిటే అంటకు, ముట్టకు మన్నట్టు, అత్తయ్యా అని పిలువలేవూ?" అన్నది నుదుటపడిన వెంట్రుకల వెనక్కు నెట్టుకుంటూ.

"మీరంతా అదృష్టవంతులు అత్తయ్యా! పాత అ వాళ్లు క్షణాలమీద మరిచిపోగలుగుతారు." అన్నది వెట కారంగా.

"జీవితమే క్షణభంగురమే పిచ్చిదానా!"

"ఊఁ! ఈ వేదాంతం అబ్బితే అదృష్టవంతురాలిని" అని విసుగ్గా లోపలికి వెళ్ళిపోయింది. ఆమె కప్పుడు గుర్తుకు వచ్చింది- మూర్తి ఇంటికి రాక నాల్గురోజులయిందని. ఆమెకు కోపంవచ్చింది. ఆవేదనగా ఉంది. అందరినీ చంపేద్దా మన్నంత కక్షగా ఉంది. ఏదీ చేయలేని అసహాయతను తలుచుకుంటే ఇంకా కోపంవస్తుంది. హాల్లోకివచ్చి చెప్పు లేసుకుని రామస్వామి ఇంటికి బయలుదేరింది.

మేడగదిలో యెప్పటిలా జంబుఖానా పరిచిలేదు. దాన్నిండా అక్కడక్కడా యాష్ట్రేలు లేవు. వాటినిండా సిగరెట్టుపీకలు, బల్లపై ఖాళీసీసాలు, గ్లాసులు, చిందిన వేరు సెనగ జీడి పప్పులు, వాటిమధ్య కూర్చునే పురుషులు, వారి చేతులలో కార్డ్సు కనిపించలేదు. గది శుభ్రంగా ఉంది.

"పెద్దమ్మా!"

తల చిక్కుతీసుకుంటున్న రామస్వామిభార్యవచ్చింది.

"పిళ్ళంతా ఏరి?"



"స్థావరం మార్చినట్టున్నారమ్మా."

"యెక్కడికి?"

"హైద్రాబాద్‌కు అనుకుంటాను." యెందుకన్నట్టు చింది.

"యెందుకా? నీతో విసిగిపోయి. పిచ్చితల్లీ! ఇరవై ళ్లనుండి జరుగుతున్న ఈ తతంగం యెందుకు భరిస్తు న్ననుకుంటున్నావు. నేను నిలదీసిన మర్నాడు మకాం చిపోతుంది. బజార్లోపడి, అడ్డమయినవారితో స్నేహము స్తారని."

"కబుర్లుచెప్పకు పెద్దమ్మా. మొగవారిని మీలాంటి రే పాడుచేస్తున్నారు." అన్నది ఆవేశంగా.

"నీవు ఆధునిక యువతిగా నీ భర్తను కొంగున కట్టు లేదేం?"

"నేను నీలాంటి దౌర్భాగ్యపు ఆడపుట్టుక పుట్టినం కు, నీలాగే అసహాయురాలిని." అనేసి, వచ్చినంత గంగా వెనక్కుతిరిగింది. ఒగరుస్తూ ఇంటి వరండాలో నిల డింది. సుశీల ఆమెకోసం యెదురుచూస్తుంది.

"ఆంటీ!" సుశీలభుజం ఆశ్రయించి, కడుపులోని ధ కరిగి వరదలయ్యేవరకు ఏడ్చింది.

"ఊరుకో.... ఊరుకో, రేణూ! ఈ ఇల్లు ఇలా కావ ములో నా భాగము యెంతుందో తెలియదుగాని, వాసును ంచింది నేనుకూడా. వాడు ఒక్కసారి చీకట్లోనుండి

వెలుతురులో అడుగు పెట్టిన పాంథుడిలా ప్రవర్తిస్తున్నాడు. వాడే దారికొస్తాడు. నువ్వు దిగులుపడకు" ఓదార్చింది. రేణు ఏం మాట్లాడలేకపోయింది. ఆమెనుండి దూరం జరిగి కళ్ళు ఒత్తుకుని క్లుప్తంగా మామగారి విషయము, అత్తగారి విషయము చెప్పింది. సుశీల నిట్టూర్చి వదినగదిలోకి వెళ్ళింది. మరో పదినిమిషాలలో అక్కడున్న ఆడవారు వెళ్ళిపోయారు వారికి సుశీల అంటే హడలు.

ఆ తరువాత వదినా మరదళ్ళ వాదోపవాదాలు వినలేక పెరట్లోకి వెళ్ళి జీతగాడు మొక్కలకు నీళ్ళు పెడుతుంటే చూస్తూ నిలుచుంది రేణు.

గదిలో ఏం జరిగిందో కాని, సుశీల కోపంగా బయటికి వచ్చి ప్రయాణం అయింది.

"అదేమిటి ఆంటీ! భోజనము చేసి వెళ్ళు."

"మీ అత్తగార్ని చూస్తేనే కడుపునిండిపోయింది. ఇంకా భోజనము యెందుకమ్మా?"

"అలుగుతున్నారా ఆంటీ?" తలెత్తి చూచింది. రేణు కళ్ళల్లో అబలత్వం, దీనత్వం లేవు. పసిపిల్ల అనుచూచి జాలిపడే భావముంది,

"అలకా!... రా, భోజనము చేద్దాము" సుశీల గదిలోకి వెళ్ళింది బట్టలు మార్చుకోవటానికి. ఆమె బయటి నుండి వచ్చినప్పుడు తప్పక బట్టలు మారుస్తుంది. వెళ్ళ బలవంతంగా శారదను తీసుకువచ్చింది.



"సాయి... సాయి!" అంటూ కూర్చుంది. సుశీల వంక చూడనయినా లేదు.

"రేణూ! ఈ మత్స్య వ్యవసాయానికి పెట్టిన పెద్ద ఖర్చు ఏమిటి?" కూర్చుని అడిగింది సుశీల.

"ఏముంది ఆంటీ! మొన్న యూరియా- కోరమండల్ తెప్పించాము. ఆరువందలదాకా అయింది. ఏం?"

"బాగా గుర్తుకుతెచ్చుకో ఇంకేఖర్చు చెయ్యలేదేమో?"

"ఉహూఁ! నాకు తెలుసు ఆంటీ! ఆరునెలల క్రితం సంగతి చెప్పలేనుగాని, ఈ ఆరునెలలబట్టి నేనే చూస్తున్నాను."

"అన్నయ్య వ్యాపారం మూలపడినట్టుంది రేణూ! మొన్న ట్రాక్టర్ కేదో అయిందని, ఎరువులు కొనాలని అన్నయ్య అయిదువేల రూపాయలు తీసుకుపోయాడు."

"అయిదువేలే!" రేణు చేతిలోని అన్నం క్రింద పడింది.

"సుశీ! మీ అన్నయ్యకలిస్తే అడుగమ్మా! నాకు తెలియపడే అప్పులు చేస్తున్నాడేమో?" శారదకళ్ళు ఎఱ్ఱగా ఉన్నాయి. ఇప్పటివరకు కనిపించిన సాత్వికభావం మచ్చుకైనా లేదా కళ్ళల్లో.

"అప్పని చెప్పరన్నారు?"

"ఓ, చెల్లెలివి కదూ. ఆప్యాయంగా ఇచ్చావేమో

అన్నకు ఖర్చు పెట్టుకో అని." వెటకారంగా అని లేచి పోయింది. రేణు స్థాణువులా కూర్చుంది.

"ఆంటీ! నేను ఢిల్లీ వెళ్ళిపోతాను. అప్పుడయినా వీరికని తొలగిపోతుందేమో! నా కళ్ళముందు జరిగే పతనము చూడలేను. అత్తయ్య దాన ధర్మాలు దోపిడిలా చేస్తుంది. మామయ్య ఖర్చులు వేలమీదే ఉంటాయి. కొడుకు వీరికేం తీసిపోలేదు."

"బ్యాంక్‌లోని ఫిక్సెడ్ డిపాజిట్సకూడా మాయం అయ్యాయి."

"అవి సర్వేశ్వరరావును, సమితి ప్రెసిడెంటును తొలగించటానికే గుప్పేశారు."

"ఇకనుండి జాగ్రత్తగా ఉండాలి. నువ్వేం దిగులు పడకు." సుశీల బయలుదేరింది.

"నన్ను పొలందగ్గర డ్రాప్ చెయ్యి, ఆంటీ!" అన్నది. రేణు పొలందగ్గర దిగి వెళ్ళింది. ఆమెకున్న మనఃశాంతి వ్యవసాయ మొక్కటే.

"రామ్మా.... మందు చల్లాక పడమటిచేను పచ్చగా అయింది." గంగన్న సంతోషంగా యెదురువచ్చాడు. అక్కడికి వెళ్ళింది. పసుపురంగులోని చేను ఆకుపచ్చగా అయింది. రెండు యెకరాల పొలం అరటివేశారు. అటునుండి గుడిసె దగ్గరకు వచ్చింది. అప్రయత్నంగా ఓ నిట్టూర్పు వదిలింది.

"గంగన్నా !"



"అమ్మా !"

"ట్రాక్టర్ చూసేవారు లేరు. అమ్మేద్దాం."

"పెద్దయ్య మీతో ఏం చెప్పలేదా ?"

"ఏం ? అమ్మేశారా ?"

"రామస్వామిగారికి బాకీపడ్డారట. ఆరి జీతగాడు మనయ్యను గూర్చి, ఏమేమో అన్నాడు. మర్నాడే అయ్యగారు ఆరికిచ్చారు. రేపో, ఎల్లుండో తీసుకువెళ్తారు."

పెదవులు పంటితో నొక్కిపట్టింది. కోపాన్ని అణుచుకుని ఇంటిదారి పట్టింది. కారు ఇంటిముందు ఉన్నది. వాసు వచ్చాడన్నమాట.

కాఫీ తీసుకుని వెళ్ళింది. అతను కాఫీ త్రాగేస్థితిలో లేడు. ఒక్కసారిగా గదిఅంతా విస్కీవాసన వ్యాపించి ఉంది. రేణు ఆగిపోయింది.

"రేణూ! రా. నాకు చాలా ఆనందంగా ఉంది."

"యెందుకు ?"

"నీ సుఖం నువ్వు వెతుక్కుంటున్నావు. నాకు నీ గురించి ఆలోచిస్తే బాధగా ఉండేది."

"నాకేం అర్థంకావటంలేదు వాసూ!"

"నాకేదో ఇన్ఫీరియారిటి కాంప్లెక్స అని, భార్యలా అచ్చు భారతనారిలా నటించమని సుశీలత్త చెప్పింది. ఇప్పుడు నటించాల్సిన అవసరములేదు."

"వాసూ !" రోషంగా చూచింది, "నాకు నటిం

చనం, వంగి వంగి ఉండటం రాదు. నీ మనసులో ఏముందో చెప్పు."

"అప్పుడప్పుడు సత్యం ఈ ఊరు వస్తున్నాడట కదా!"

"సత్యమా?"

"ఛ...! అలా అడగవలసిన అవసరము లేదు. నేను నిన్ను నిందించటము లేదు. మీరు పాత ప్రేమని—"

"నోరుముయ్యి."

"రేణూ!"

"భర్త స్థలంలో ఉన్నావు కాబట్టి బ్రతికిపోయావు." ఆమె కోపావేశాలతో ఒణికిపోయింది.

"నేను అపార్థం చేసుకోలేదంటుంటే..."

"నీ బోడి అర్థం చేసుకోవటంకోసం నేను ఏడ్వటం లేదు. యెంతటి అభాండాలు వేస్తున్నావు."

"సారీ, రేణూ! నేను యెంతటి మూర్ఖుడినయినా అబద్ధాలు ఆడటం నేర్చుకోలేను. కొన్నాళ్ళ క్రితము సత్యం మన వూరు రావటమే కాదు, కొందరితో మాట్లాడి వెళ్ళిపోయాడు కూడాను."

"ఏమో....?" గబగబా తన గదిలోకి వెళ్ళిపోయింది. ఈ మానసిక సంఘర్షణతో తను ఈ యింట్లో ఉండటంలో ఉపయోగం ఏముంది? సత్యం తనను కాదనడు. కాని మన వాళ్ళు తన చర్యలను అంగీకరిస్తారా? అది అంగీకరించని



నాడు, మళ్ళీ తన జీవితం పాము పడగ క్రింద గడిపినట్టే అవుతుంది. మనశ్శాంతికి బదులు అశాంతి కొని తెచ్చుకున్నట్లు అవుతుంది.

"అమ్మా!" సుబ్బి పిలిచింది.

"ఏమిటే?"

"పెద్ద అమ్మగారు ఓ రెండువందల రూపాయలుంటే కావాలంటున్నారమ్మా. సాయిబాబాగారు తన 'శివమందిరం'లోకి వస్తున్నారట. చూచిరావాలని అంటున్నారు."

"రెండువందలు కాదుకదా. రెండురూపాయలు లేవని చెప్పు. పద. నేను వస్తున్నాను" క్రిందకి వచ్చింది.

"అత్తయ్యా!"

"నాకు తెలుసే, నీకు ఈ ఖర్చులు యిష్టం వుండవని. నేను త్రాగుతున్నానా, జూదం ఆడుతున్నానా?"

"అత్తయ్యా! ఈ అతిభక్తి కూడా ఓ వ్యసనమే. అతన్ని మొన్న బెంగుళూరు వెళ్ళి దర్శించావు."

"భగవంతుడిని యెన్నిసార్లు దర్శిస్తే మాత్రం నష్టం ఏముంది!"

"ఏది వ్యసనంగా మారినా నష్టమే. భగవంతుడు శివ మందిరములోనే ఉన్నాడనుకోవటం పొరపాటు. మీ భక్తులంతా ఒక్క సారి...ఒక్కసారి కళ్ళు విప్పి నిజాన్ని చూడండి. సృష్టిలోని చిత్రాలను చూడండి! ప్రక్కవాడిని, వాడికష్టాలను చూడలేని కళ్ళు భగవంతుడిని ఏం చూస్తాయి."

"ఇంతకీ నువ్వు అనేది ఏమిటే?"

"ఈ అంతులేని ఖర్చులను అరికట్టమంటున్నాను. భగవంతుడు మందిరములోనే కాదు, మంచి ఉన్నచోటల్లా ఉన్నాడని అర్థంచేసుకోమంటున్నాను."

"సాయి... శ్రీసాయి... నీవు పుట్టినగడ్డపై ప్రజలు ఇంత అజ్ఞానులా స్వామీ! చూడే అమ్మాయి 'పాలు' ఎలా వస్తాయి."

"... ..." అర్థంకానట్లు చూచింది.

"అదేనే తల్లిపాలు, గేదెపాలు..."

"రక్తంలోనుండి."

"మరి పాలకోసం స్తనాలనే యెందుకు ఆశ్రయించాలి. ఏ రక్తనాళమో త్రెంచి త్రాగితే కాదూ?"

"నాకు పురాణాలు, శాస్త్రాలు చాలా తెలియకపోయినా కొంతవరకు అర్థంచేసుకోగలను. కౌశికుని మొదలుకొని శబరివరకు ఉదహరించగలను."

"అవు. నువ్వు డబ్బు యిస్తావా. లేదా?" నిలదీసి అడిగింది.

"నా దగ్గరలేదు. రాబడి, ఖర్చులు చూసుకోండి."

"సాయి.... సాయి... పిల్లను కాపాడే భారము నీదే నయ్యా."

"ఒసేయ్ సుబ్బీ!" సుబ్బిరాగానే చేతులకున్న గాజులు తీసి యిచ్చింది.



DY LIBRARY, COLONY, HYDERABAD.

"యెందుకమ్మా."

"అమ్మకు రావే."

"అమ్మా!" అది శారదను, రేణును మార్చి మార్చి చూసింది. రేణు ఏమనలేక పైకి వెళ్ళిపోయింది.

క్రిందనుండి మెల్లగా అత్తగారికంఠము వినిపించింది:

అనాథరక్షక సాయిరామ్.

ఆపత్ బాంధవ సాయిరామ్.

రేణు నిట్టూర్చి తలుపు వేసుకుంది.

## 26

"మూర్తీ!" రామస్వామి పళ్లు పటపట కొరుకుతున్నాడు.

"ఏమిటి స్వామీ?" మూర్తి ఒకదమ్ము పీల్చి, సిగరెట్టు చేతబట్టుకుని అడిగాడు.

"ఏమిటా? నీ అసలు స్వరూపం బయటపడింది. నేను సరిగ్గా పనిచేయటంలేదు కాబట్టి నాపై నోకాన్ఫిడెన్స్ మోషన్ తెచ్చారనుకున్నాను. దాని వెనుకాల నీ చేయి ఉందట! నిజమేనా?"

"ఊఁ..." అన్నాడు పేకముక్కలు కలుపుతూ.

"ఊఁ! ఆఁ! అంటే కాదు, నిజంకావాలి." అతని చేతిలో పేకముక్కలు దూరంగా గిరాటువేస్తూ.

“నిజమే!”

“నిజమేనా! నేను నీకు ఏం అపకారం చేశాను?”

“నా స్వార్థంకోసము చేశాను.” వాసుపరిస్థితి చెప్పాడు.

“నిన్ను చూస్తే జాలివేస్తుందోయ్. పెళ్ళాన్ని ఏలుకోవడానికి పదవి కావాలా?” పకపకా నవ్వాడు.

“స్వామీ!”

“పైగా మిత్రద్రోహమా? నాతో ఒక్కమాట చెబితే నాకీ అవమానము తప్పేదికదా!”

“మిత్రద్రోహము చెయ్యాలని కాదు. మొగాడికి పదవి యెంత ప్రాణమో యెరగనిది కాదు. అందుకే...”

“వెళ్ళు, వెళ్ళు! ఇకమీదట ముఖం చూపించకు. మీలాంటివారు యెలాంటి పనులకయినా సిద్ధపడతారు. నీ కొడుక్కి పదవి కొనిపెట్టావు. అది నిలుస్తుందా? చూస్తాను.”

“స్వామీ! నేను స్నేహితుడిగా సహించి వూరుకుంటే, నువ్వేమో రెచ్చిపోతున్నావు. నేను గాజులు తొడుక్కొని కూర్చోలేదు.” అన్నాడు రోషంగా.

"అదీ చూద్దాం. నా స్నేహమే చూచావు. శత్రుత్వముకూడా చూడు” అతని కళ్ళల్లో కసి, క్రౌర్యం స్పష్టంగా కనిపిస్తున్నాయి. అతను స్నేహితుడని మూర్తి ముందు నోరుజారాడు- కొన్ని రహస్యాలు. వాటి ఆధారంగా తన్ను పదవీభ్రష్టుణ్ని చేశారు. ఆ పదవి లేక



పోయినా రామస్వామికి నష్టంలేదు కాని, పంతంవస్తే అతను నాగుపామే అవుతాడు. ఆ సంగతి మూర్తికి బాగా తెలుసు.”

పదినిమిషాలు మౌనంగా దొర్లిపోయాయి. మూర్తే లేచాడు. గిరాటువేసిన పేకముక్కలు ఏరి ఒకచోట పెట్టాడు.

“ఆల్‌రైట్ భాయి వస్తాను” క్షణం రామస్వామి దగ్గర నిలబడి వెళ్ళిపోయాడు.

అతనికి ఇంటికి పోవాలంటే భయమువేస్తుంది. కాని చేతిలో ఒక్కపైసా లేదు. పాపం! అనుకున్నాడు రేణును తలుచుకుని. ఆమె వేయించిన అరటితోటకూడా అమ్ముకున్నాడు. ఇక మిగిలినవి నగలు. పరువు కాపాడలేని ఆస్తిపాస్తులు యెందుకు అనుకున్నాడు. తిన్నగా ఇంటికి బయలుదేరాడు. వారంరోజులక్రితమే కారు అమ్మేశాడు. బస్సులో ప్రయాణం చికాకుగా ఉంది. మనిషికి కొన్నిసార్లు చిత్రమైన తెగింపు కల్గుతుంది. అలాంటి తెగింపే కల్గింది మూర్తికి. బస్సుదిగి ఇల్లుచేరాడు. బయటి వరండాలో గంగన్న, రంగయ్య, రేణు ఏదో తీవ్రంగా చర్చించుకుంటున్నారు.

“అమ్మయ్య సమయానికి వచ్చారు మామయ్యా!”

రేణు నిట్టూర్చింది.

“ఏం జరిగింది రేణూ!”

“పిళ్ళందరికీ జీతాలు ఇవ్వక నాల్గునెలలు అవుతుంది. కరెంటుమోటార్ బిల్ కట్టలేదని వారు నోటీసు ఇచ్చారు.”

"నేనువ స్తేమాత్రం ఏంచేస్తానమ్మా? ఉద్యోగమా, సద్యోగమా? కమిషన్ వ్యాపారం చేసేవాడిని. ఇప్పుడు లాభంలేదని వదిలేశాను" అన్నాడు కూర్చుని.

"మరెలా మామయ్యా? అరటితోట యెందు కమ్మారు?" కాస్త కరుకుగానే అడిగింది రేణు.

"అవసరముండే" తీక్ష్ణంగా జవాబు చెప్పాడు. 'నాది నేను అమ్ముకున్నానన్న భావము వినిపించింది.

"మీ అవసరాలు, అధికారాలు నాకు అర్థంకావటం లేదు మామయ్యా! నేను రేపు ఢిల్లీ వెళ్ళిపోతాను."

"వెడితే వెళ్ళు....అందరూ బెదిరించేవారే."

"ఊఁ!" రేణు వెళ్ళి ఆలోచనలో పడింది. వెళ్ళుతూ నగలన్నీ ఇచ్చి వెళ్ళాలా, తీసుకు వెళ్ళాలా? తీసుకు వెళ్ళలేదు. ఇంట్లో ముగ్గురిలో యెవరికిచ్చినా ఒక్కరోజులో కృష్ణా ర్పణం అవుతాయన్న సంగతి తెలుసు. ఆలోచించి, సు అను రమ్మని కబురు చేసింది. త్వరగా వెళ్ళి బట్టలు సర్దుకో సాగింది.

"రేణూ!"

తిరిగి చూచింది. దిగులుగా వాసు నిల్చున్నాడు. అత నీమధ్య ఇంటిపట్టున ఉండేది చాలాతక్కువ. నీరసంగా తయారయ్యాడు. పెదవులచివర్లు పొక్కినట్టు కనిపించాయి.

"ఏం కావాలి?" అన్నది. ఏదయినా అవసరముంటే తప్ప అతను పిలవడు.



"నా ఆరోగ్యం అంతగా బావుండటం లేదు, రేణూ! క్టర్ దగ్గర కెళ్లాలంటే డబ్బులేదు."

"ఇనప్పెట్టె తాళాలు నా దగ్గరలేవు."

"తాళాలున్నా, ఏంలాభం? అందులో డబ్బులేదు. నగ లుండాలి."

"నగలా!" తెల్లబోయినట్టుచూచి వెంటనే తమా ంచుకుంది. "వాసూ! రేపు ఉదయమువరకు ఆగు. అన్నీ వెళ్ళిపోతున్నాను."

"యెక్కడికి? సత్యం దగ్గరకా?"

"అవును" అన్నది కసిగా. అతను తనగదిలోకి వెళ్ళి కున్నాడు. మూర్తి కాలుగాలిన పిల్లిలా ప్రచార్లుచేస్తు డు. హైద్రాబాద్‌నుండి తిరిగివచ్చాక శారదమ్మ ఇంట్లో డేది చాలా తక్కువ. సుబ్బిని మాన్పించివేశారు. తనే వంటచేసింది రేణు. అన్నీ బల్లమీద పెట్టి పొడిగా నానికి రమ్మని పిలిచింది.

"సాయీ... సత్యసాయీ!" అనుకుంటూ వచ్చి ర్చుంది శారదమ్మ. ఆమె ఆరోగ్యం క్షీణదశలోనేఉంది. ర్తివచ్చి కూర్చున్నారు. భార్యాభర్తలు ఒకరినిఒకరు పుల్లా చూచుకున్నారు. శారదమ్మ ముందటి గిన్నెలు వి ఇటు, ఇటువి అటు దొర్లించింది. అదిచూచి రేణు కుండా ఉండలేకపోయింది.

"యెందుకే?" అన్నది తీక్ష్ణంగా.

"ఏం లేదత్తయ్యా!"

"నాకు తెలుసే. నాకు భక్తి లేదని నటిస్తానని...."
ఆవిడ లేచి వెళ్ళిపోయింది. రేణు విసిగిపోయింది. అందరినీ బ్రతిమాలుతూ, అందుకే వాసుకోసంకూడా చూడక మూర్తికి వడ్డించి తనూ వడ్డించుకున్నది. ఆమె కళ్ళల్లోని విసుగు చూచి మూర్తి తలపంకించాడు. వాసువచ్చి తల్లి లేక పోవడం చూచి, రేణువంక చూచాడు ఏమిటన్నట్టు.

"అలిగారు అత్తయ్య."

"యెందుకు?"

రేణు జవాబు చెప్పలేదు. ఏం గారాలుపోయాడో గాని, వాసు వెళ్ళగానే లేచివచ్చింది. చాలారోజుల తరువాత కొడుక్కు వడ్డిస్తుంటే ఆమెకళ్ళల్లో కాంతి చూడ కల్గింది.

మర్నాడు సుశీలవచ్చింది. ఆమెతో విషయమంతా చెప్పింది.

"అలాగే వెళ్ళు, రేణూ! బలవంతంగా ఆపడం నా అభిమతం కాదు. అప్పులు బాగాచేస్తున్నారు. ఈ ఇంటిని రక్షించడం యెవరితరము కాదు." అన్నది నగలు జాగ్రత్తగా సూట్ కేసులో సర్దుతుంది. యెప్పుడయినా వాసు బాగుపడితే—అతనికి అవి దాచి యివ్వాలని ఆమె ఆశ.



# 27

వాసుకు ఈ పరిస్థితులు చికాకుగా ఉన్నాయనుకుంటే సుశీలను చూడగానే అతని చికాకు మరింత యెక్కువయింది. సిటీలో తనుచేసిన అప్పుల ఆరా అడుగుతుంది. ఆమెకు ముఖంచూపించలేక తన ఆఫీసువైపు వెళ్లాడు. అందరూ ఆశ్చర్యపోయారు. అతను పాజగు అవటమే! మిగతా విషయాలన్నీ గణపతి చూసుకుంటాడు.

"మంచి సమయానికే వచ్చారు. రండి! ఇక్కడో చిన్న తగవు వచ్చింది" గణపతి చెప్పాడు. ఇద్దరు అన్నదమ్ములట. వ్యవసాయంచేస్తూ, లాభాలు రావటంలేదని ఒకతను వెళ్ళి చిన్నచిన్న కాంట్రాక్టుసు చేశాడట. ధనవంతుడయ్యాడు. అప్పుడప్పుడు వ్యవసాయానికి పెట్టుబడి పెట్టాడు. అందుకే పొలంఅంతా నాదే అంటాడు కంట్రాక్టర్. అతను పెట్టిన పెట్టుబడి క్రిందికి తల్లీ తండ్రీ యావత్ కుటుంబాన్ని పోషించానంటాడు రెండోవాడు. వాసుకు యిద్దరన్నది సబబుగానే ఉంది. అంతా అయోమయంగా ఉంది. మిగిలిన సభ్యులవంక చూచాడు.

"మనము తీర్పు యెప్పుడూ డబ్బున్నవాడివంకే చెప్పాలి సార్! వాడు పైకివెళ్ళినా గెలిచేతీరుతాడు." గణపతి సలహా యిచ్చాడు.

"అది అన్యాయము" ఒకరిద్దరు అడ్డుచెప్పినా, వాసు వినలేదు. వ్యవసాయానికి పెట్టుబడి పెట్టాడు కాబట్టి పొలం కాంట్రాక్టర్ కే చెందుతుందని.

"ఇదెక్కడి న్యాయము. మీరెక్కడి పంజులు...?" అంటూ ఆ వ్యవసాయదారుడు అబోదిబోమన్నాడు. మిగతా పంజులు ముసిముసిగా నవ్వుకున్నారు.

"మీరు న్యాయం లంచముతీసుకుని చెబుతారా ?" అతని ప్రశ్నకు తెల్లబోయాడు. తనను అంతమాట అంటాడా? వాసుకు యెన్నడూ రానంతకోపం వచ్చింది. అతన్ని కాలర్ పట్టి, ఆ చెంపా ఈ చెంపా వాయించాడు. జనము గుమిగూడి విడదీశారు. అతను వెళ్ళిపోయాడు పోలీసులకు రిపోర్టు యిస్తానని. మనసంతా చికాకుగా ఉంది. పైనుండి రెండు మెమోలున్నాయి. యెరువుల పంపిణీసరిగ్గా జరగటంలేదని; సర్పంచ్ గారు యెప్పుడూ కనిపించరని- ప్రభుత్వము బీదలకు కట్టించిన ఇళ్ళకు స్వంతదారుడు కట్టిన మొత్తం పైకి చేరలేదట.

"గణపతిగారూ! యెరువులు మనము పంచలేదా!"

"అదెప్పుడూ జరుగదు కదండి."

"అదేం ?"

"చాలానాళ్ళుగా వస్తున్న ఆనవాయితీనండి. వచ్చిన కోటా మూడుభాగాలుచేస్తాం. ఒకటి మీకు, ఒకటి రామస్వామికి, ఇంకోభాగం మెంబర్స అంతా పంచుకుంటాము."

"ఆ సంగతి నాకు చెప్పలేదేమి ?"

"మీ నాన్నే చెప్పాడుకదండీ! మీకేం తెలియదని, సబబుగా తోచినట్లు చేయమని..." వాసు అనుమానంగా



అతనివంక చూచాడు. అక్కడున్న వారంతా చెవులు కొరుక్కోవటం, ముసిముసిగా నవ్వుకోవటం కన్పించింది.

"తెలుగాల ఇళ్ళడబ్బు మనము పైకి పంపలేదా ?"

"అది నాకేం తెలుసునండీ. మీకే ఇచ్చాను."

"నాకిచ్చారా ?"

"మీరు అలా అంటారని, మీకు మతిస్థిమితం లేదని నాకు తెలుసు సర్...!"

"పటప్ ! నా మనసు స్థిమితంగా లేదా?"

"మాటలు తిన్నగా రానియ్యండి సర్...! ఇదిగో మీరు డబ్బు ముట్టినట్లు సంతకముకూడా పెట్టారు." రసీదు చూపాడు. వాసుమతి పూర్తిగాపోయింది. తనకేదో భూమి వివరాల సర్టిఫికెట్లు కావాలంటే, ఓ తెల్లకాగితంపైన సంతకంపెట్టి, మీద మాటర్ టైప్ చెయ్యమన్నాడు.

"మోసం ... దగా" అరిచాడు వాసు.

"మిస్టర్ వాసూ! ప్రాణస్నేహితుణ్ణి పదభ్రష్టుస్ని చేయటం మోసంకాదా ? డబ్బిచ్చి మెంబర్లను లోబరచుకోవటం మోసంకాదా ? మీరు చేసినవి మంచిపనులు! మా చేతిక్రిందివారు చేస్తేనేమో దగా అయిందా?" వాసు తిరిగిచూచాడు. తీవిగా పైపు నోట్లో పెట్టుకుని నిల్చున్నాడు రామస్వామి.

"మామయ్యా!"

"అరే.... అందరూ మతి చలించిందన్నారు. యింకా

వాటి వరసలు గుర్తున్నాయే" పక్కన నవ్వాడు రామస్వామి. వాసు ఆ నవ్వు భరించలేకపోయాడు. రామస్వామి చెప్పినదాంట్లో అబద్ధం, అతిశయోక్తిగాని ఏంలేవు.

"మీ పదవి మీరే తీసుకోండి మామయ్యా."

"మీ నాన్న చెయ్యిచాపి నా కొడుకు ఈ పదవివల్ల మొగాడు అవుతాడురా అంటే వాడిచేతిలో ఇంకా ఎన్నో పడవేసేవాడిని. వా డేసీతితో నాకు నీళ్ళు తెచ్చాడో.... అలాగే నేనూ తెస్తాను."

"మామయ్యా!" అసహనంగా అరిచి యింటిదారి పట్టాడు. వెనుక రకరకాల మాటలు అంటున్నారు.

"ఊరపిచ్చికకు బ్రహ్మాస్త్రమా రామస్వామిగారూ!"

"తండ్రిలాంటివాడు కాదు, అంతా ఆయన ఆడిన నాటకం."

"ఆయనకు, అయ్యగారికి యెంతదోస్తీ! ఆయన కేం శని దాపురించిందో పాపం!"

ఇలా అనుకుంటున్నారు జనము. ఎందుకూ పనికిరాని వాడు పరిపాలన చెయ్యొచ్చుననే భ్రమ ప్రజల్లో కలుగజేశారు కొందరు నాయకులు. డబ్బిచ్చి ఓటు వేయించుకోవటం మానితే తప్ప సరియైన నాయకుడు రాడేమో! అంతా వాసులాంటి కాలక్షేపరాయుళ్ళు హోదాకోసం తమ వ్యాపకంకోసం వచ్చి వారు పాడయ్యేదికాక చుట్టూ ఉన్నవారిని పాడుచేసిపోతారు.



వాసు జీవితంలో మొదటిసారి తండ్రిని యెదిరించాడు.

"నాన్నా!"

"ఏమిటి వాసూ?"

"రామస్వామి మామయ్యను మోసంచేశారా?"

"ఎవరన్నారు?"

"యెవరంటే ఏం? నిజమేనా?" తీవ్రంగా ఉంది అతని కంఠము. అప్పటికే తమ తమ పనులువదిలి అందరూ హాల్లోకి వచ్చారు. వాసు వాలకం అందరికీ ఆశ్చర్యంగానే ఉంది.

"మోసం ఏముందిరా? అతనుచేసిన అవకతవకలు ప్రభుత్వందృష్టికి తెచ్చాను."

"ఓ....! స్నేహితుడని ఆలోచించకూడదా?"

"అన్యాయము, అన్యాయమే. వాసూ! అక్కడ అనుభూతులకు, ఆప్యాయతకు చోటుండరాదు."

"శభాష్!" వాసు వెళ్ళి కుర్చీలాక్కుని కూర్చున్నాడు.

"వెళ్ళి నాపై ఫిర్యాదుచెయ్యండి నాన్నా!" తనపై మోపబడిన అభియోగాలు చెప్పాడు.

"వాసూ! అదంతా అబద్ధం. గణపతిచేసిన కుట్ర! అవన్నీ రెండురోజులలో చక్కబరుస్తాను." అనునయంగా అన్నాడు మూర్తి.

"అవును నాయనా....నువ్వు ఇంటిపట్టునే ఉండి విశ్రాంతి తీసుకో. యెంత నల్లబడిపోయావో చూడు." ఆప్యాయంగా చెంపలు నిమిరింది శారదమ్మ.

"ఏమ్మా! నన్ను బ్యూటీ కాంటెస్టుకు పంపుతారా?" వెటకారంగా అడిగాడు

"వాసూ...వాసూ! నువ్వేనా ఇలా మాటాడుతున్నది?" ఆమె ఏడ్పు ఆపుకుంది.

"నేనేనమ్మా! పాతికేళ్ళుదాటాక నిజమైన ప్రపంచము చూస్తున్న వాసును. ఏం తల్లిదండ్రులమ్మా! నా కోసం ఏమయినా చెయ్యగల సమర్థులు."

"వాసూ!"

"యెందుకు నాన్నా! ఆ అరుపులు. మీ కడుపున పుట్టినందుకు బాధపడని క్షణంలేదు. బాధ్యత తెలిసిన ఏ నాగయ్య కడుపులోనో పుడితే ప్రపంచములో బ్రతుకనేర్చేవాడు...."

"వాసూ!" శారద చటుక్కున అతనినోరుమూసింది అతను విడిపించుకున్నాడు.

"అమ్మా! నిజంగా నువ్వు తల్లివా? కొడుకు ఈ ప్రపంచములో యెలా బ్రతుకుతాడన్నది ఆలోచించావా?"

"వాసూ... వద్దురా...యింకేం అనకు. సాయి.... సత్యసాయీ! నన్ను రక్షించు తండ్రీ!" ఆవిడ తల బాదుకుంది. సుశీల బలవంతంగా ఆమెను గదిలోకి లాక్కు-



యింది. ఆమెకు తెలుసు, ఇప్పుడు తనేం అన్నా, వాసు నను దులుపుతాడని.

"ఛీ...ఛీ...! ఈ పదవి, పని ఏంవద్దు." వాసు బోయాడు. రేణు ముందుకువచ్చింది. అతనిచేయి పట్టుంది.

"వాసూ! నేను సాయంత్రము వెళ్ళిపోతున్నాను. తరువాత నువ్వు వెళ్ళిపో" అన్నది.

"నేను యిష్టపడి నిన్నీ యింట్లో బంధించలేదు రేణూ! ధించినవారి అరాచకాలకు సాధన అయ్యాను. నన్ను మించు."

రేణుకు కళ్ళల్లో నీళ్ళుతిరిగాయి. అతనిచేయి మరింత ట్టిగా పట్టుకుంది.

"వాసూ! నీ ఒళ్ళు కాలిపోతుంది" అన్నది అదిరిపట్టు.

"కాలనీ... మరేం ఫరవాలేదు. రేణూ! ఒకప్పుడు ను పశువులా ప్రవర్తించాను. ఒక్కమాట ధైర్యంగా టే ఈనాడు అందరికీ ఈ మానసిక చిత్రహింస తప్పేది."

"వాసూ!"

"వాసునే! ఎవరి జీవితమూ పాడుచెయ్యటానికి మరో క్తికి అధికారంలేదు. రేణూ! నువ్వు ఢిల్లీకాదు వెళ్ళాంది, సత్యం దగ్గరకు."

"వాసూ!"

"నేను వెటకారం చెయ్యటంలేదు. మనసులేని నిన్ను బంధించటం భావ్యం కాదు. నువ్వు భారతనారివి అవుతావేమో కాని, నేను భారత పురుషుడిని కాను. చెప్పేవి ఒకటి, చేసేది మరొకటి కాకూడదు..." అతను రేణును దగ్గరగా తీసుకున్నాడు. ఆప్యాయంగా తల నిమిరాడు.

"రేణూ! వచ్చే జన్మంటూ ఉంటే మనిద్దరం బాధ్యతగల తల్లితండ్రులకు ముద్దుబిడ్డలుగా పుట్టి..."

"వాసూ!" బావురుమంది.

"అవును రేణూ! నీపై నాకున్నది ఏ భావమో తెలుసుకోలేని అంధకారముతో పెరిగాను."

"వాసూ! నువ్వు చెప్పినట్టు వింటాను. మొదట నువ్వు పడుకో. నీకు జ్వరంగా ఉంది."

"ఫరవాలేదు రేణూ! మానసికంగా, సంపూర్ణంగా ఆరోగ్యవంతుడిని అయ్యాను. అవసరమువస్తే నా కెవరున్నారు? నీ దగ్గరకే వస్తాను. సత్యం హృదయము నాకు తెలుసు."

"వాసూ! వద్దు. అలాంటి నిర్ణయానికి రాకు. జీవితం అంటే భార్యాభర్తల సంబంధమేనా! మనము మంచి స్నేహితుల్లా ఉండి మిగిలిన ఆస్తిని సద్వినియోగంచేద్దాం."

"ఊఁ! లాభంలేదు రేణూ! నా జీవితం బాగుచేసుకో లేనంతగా పాడయిపోయింది."



"అది పిరికివారనేమాట" మూర్తి కలుగజేసుకున్నాడు.

"ఆ పిరికితనమే మీలో లేకుంటే అందరిజీవితాలు ఇలా తయారు అయ్యేవి కావు నాన్నా!" రేణును వదిలాడు.

"వస్తా రేణూ! విష్ యు ఆల్ ద బెస్టు."

"ఆగు, వాసూ! నిన్న డబ్బు గావాలన్నావు. నగలున్నాయి తీసుకువెళ్ళు" అన్నది కన్నీరు ఒత్తుకుంటూ.

"వద్దు. అవి నా వైపునుండి కట్నంగా ఉంచుకో." అని చరచర వెళ్ళిపోయాడు.

"వాసూ!" మూర్తికంఠము రుద్ధమయింది.

"విచారించకు నాన్నా! నేను మరణించటానికి వెళ్ళటం లేదు. తాత్కాలికంగా మనశ్శాంతికోసం వెడుతున్నాను" తిరిగిచూచి, జవాబిచ్చి వెళ్ళిపోయాడు వాసు.

రేణు కళ్ళు ఒత్తుకుని సుశీల, శారదమ్మ వెళ్ళినగదిలోకి వెళ్ళింది. శారదమ్మ అరమోడ్పు కన్నులతో ఏదో అంటున్నది. రేణుకు భయంవేసింది.

"ఆంటీ!" సుశీలచేయి గట్టిగా పట్టుకుంది రేణు.

"భయములేదు రేణూ! ఫిట్స్ వచ్చే సూచనలు కనిపించాయి. మత్తుమందు యిచ్చాను. నేను వదినను నర్సింగ్ హోమ్‌కి తీసుకువెడతాను. కొన్నాళ్ళు ఈ వాతావరణానికి దూరంగావుంటే మంచిది" అన్నది.

"నేను వస్తాను ఆంటీ !"

"నువ్వు ఢిల్లీ వెళ్ళిపోవా ?"

"ఈ స్థితిలో అత్తయ్యను వదిలి వెళ్ళనా? అంత బండరాయిని కాను, ఆంటీ!"

"ఒకపనిచెయ్యి. రేణూ! నాగయ్య, గంగన్న సాయంతో ఈ పొలం కౌలుకు ఇచ్చివేయి."

"మామయ్య—"

"మరోగంట అయితే ఆయనలోకం ఆయనది." అన్నది బలవంతంగా కన్నీరు అదిమిపట్టి.

"మంచిది ఆంటీ!" అన్నది, అక్కడినుండి బయటికి వచ్చివేస్తూ.

మధ్యాహ్నము శారదమ్మను తీసుకుని సుశీల వెళ్ళిపోయింది. మూర్తి పెగ్గుమీద పెగ్గు వేస్తూ ఒక్కడే పేకాడుకుంటున్నాడు.

మూడురోజులు భారంగా దొర్లాయి. తునినుండి వచ్చిన రాజులబ్బాయి పొలం కౌలుకు తీసుకోవటానికి అంగీకరించాడు. ఉభయపక్షాలవారు ఆమోదించిన విషయాలు రాశారు కాగితంపైన. గడ్డికంచెలు, మామిడితోటలు నాగయ్య చూసుకుంటాడు. వాటిమీద వచ్చిన ఆదాయంలో మూడొంతులు యజమానులకు, ఒక్కవంతు నాగయ్యకు వస్తుందనికూడా మరో పత్రంలో రాసుకున్నారు. అవి సంతకాలకోసం తీసుకువెళ్ళింది రేణు.



"రేణూ! వచ్చావా? రెండాటలు ఆడదాం రా."

"ఈ కాగితాలపై సంతకంపెట్టు మామయ్యా!"

"పొలాలు అమ్మాలనా!" నవ్వాడు, పడీ పడి నవ్వాడు.

"లాభంలేదు రేణూ! నే నా ప్రయత్నాలు చేశాను. లాండ్ సీలింగ్ వచ్చాక రిజిష్టరీకాదని కొనేవారి భయము."

ముద్దు ముద్దుగా వస్తున్నాయి మాటలు.

"అమ్మటానికికాదు మామయ్యా."

"నువ్వు అమ్మినా ఫరవాలేదు. తెలివిగల పిల్లవి. నేను సంతకం పెడితే....నాతో ఒక్క ఆట..."

"అలాగే" అన్నది. ఆమెచూపిన చోటల్లా సంతకాలు పెట్టాడు. వాళ్ళను పంపించివచ్చింది. ఓ రెండు ఆటలు పేకాడారు.

"రేణూ ! నిజంగా నువ్వు వెళ్ళిపోతావా ?"

"ఊఁ!"

"వద్దు. రేణూ! వెళ్ళు... వెళ్ళి సత్యాన్ని తీసుకురా. రేణూ, ప్లీజ్! ఒక్క పదిరూపాయలు ఇవ్వవా...ప్లీజ్!" రేణు బలవంతంగా తన భావాలను కన్నీరు అదిమిపట్టి గదికి పరుగెత్తుకు వచ్చింది.

# 28

సత్యం ఫలానారకంగా జీవించాలని యెప్పుడూ కలలు కనలేదు. 'కష్టే ఫలే' అన్న సామెతలో మాత్రం విశ్వాసముంచాడు. అతను వ్యాపారంలో అడుగుపెట్టాక శాస్త్రగడుసుదనము అవసరమని గుర్తించాడు. నేర్చుకున్నాడు. ఒకే నెలలో లక్షాధికారికాలేదు కాని, ఆర్థికస్థితి మెరుగు అయింది. తండ్రి రిటైర్డు కావటంతో అందరూ ఒకే చోట ఉంటున్నారు. ఈ ఏడే చిన్నచెల్లెలు విజయపెళ్ళి కూడా చేశారు. విజయను చదివించాలని ఉన్నా, ఆ అమ్మాయికి అభిరుచిలేదు. అందుకే తగినసంబంధంచూచి పెళ్ళి చేసి పంపించాడు. ఆఖరివాడికి ఐ. ఐ. టి. లో సీటువచ్చింది. అతను ఖరగ్‌పూర్ వెళ్ళిపోయాడు.

సత్యం సాయంత్రం తండ్రికోసం పళ్ళూ, తల్లికోసము పూలూ తీసుకుని ఇంటికి వచ్చాడు. తల్లి ఫలహారం పెట్టింది.

"నువ్వూ తీసుకో అమ్మా!"

"నేను మధ్యాహ్నమే తీసుకున్నానురా. శ్రీలక్ష్మి పెళ్ళి అయినప్పుడు పెద్దగా మార్పుకనిపించలేదు. ఇప్పుడు విజయ, చిన్న వెళ్ళిపోవటంతో ఇల్లంతా బోసిగా ఉంది." అన్నది.



"నాన్నగారింటిదగ్గరున్నారు నయమను" అన్నాడు పకోడీలు నములుతూ.

"ఏం నయమురా. భోజనము కాగానే పేపర్ ముఖానికి వేసుకుని నిదురబోతారు. నిదురలేచి రేడియోముందు కూర్చుంటారు. ఫలహారం కాగానే వాక్ అంటూ వెడతారు" అన్నది.

"పోనీ కొన్నాళ్ళు శ్రీలక్ష్మిదగ్గరకు వెడతావా? తను రమ్మని రాసింది."

"ఈ వయసులో మీ నాన్న చెయ్యికాల్చుకుంటారా?"

"కేరేజి తెప్పిస్తాను."

"అవేవీ వద్దుబాబూ! ఇన్నాళ్లు బాధ్యతలూ, బరువులూ అంటూ పెళ్ళిగురించి నేను అడుగలేదు. ఇప్పుడు ఆలోచించు సత్తూ!"

"…. …."

"మౌనంగా వుంటే సరిపోతుందా? నా ప్రశ్నకు జవాబు కావాలి."

"ప్రశ్న అడగందే జవాబు కావాలంటావేం?"

"సత్తూ! నా దగ్గర నీ యెత్తులు సాగవు. యిప్పుడు ప్రశ్న అడుగుతున్నాను, అమ్మాయిని నీవుచూసుకుంటావా, నన్ను చూడమంటావా?"

"బావుందమ్మా! నీ ప్రశ్న. యిప్పుడే పెళ్లి విషయము యెత్తావు. నన్ను ఆలోచించుకోనివ్వు."

"ఆడపిల్ల పెళ్లి అయితే డబ్బెలా, కట్నం అడుగుతారేమోనని ఆలోచించాలి. నీకేం ఆలోచనలా ?"

"ఇది ఆధునిక యుగం. ఆడా మొగా ప్రశ్నే లేదు. నాకు మొదట చిన్నయిల్లు కట్టుకోవాలని ఉందమ్మా."

"అంతేనా ? ఆ తరువాత కారు కొనాలని, ఫారిన్ వెళ్ళాలని ఉండదూ?"

"యెందు కుండదూ? మనిషి ఆశాజీవి."

"అందుకే దేని మార్జిన్ దానికి వదలాలి" అన్నది.

"నేను చేసుకోనని అనలేదు. కొంత సమయము కావాలి. అంతే!" నవ్వాడు.

సరస్వతికి తెలుసు. విషయాలను సాగదీయటం మంచిదికాదని.

"నీ యిష్టం. మరి చిన్నా చదువు అయి, 'అమ్మా నాకు పెళ్ళి చేసుకోవాలని ఉన్నదే. అన్నయ్యది కానిది ఎలా' అంటే నేను నోరుమూసుకునే పరిస్థితి రావద్దు. రాజువచ్చి వెళ్ళాడు."

"అలాంటిపరిస్థితి రాదమ్మా!" అన్నాడు. అతనికి తెలుసు. బంధువులలో చాలామంది ఇంటికి రాకపోకలు సాగిస్తున్నారు. మేనమామలు యెన్నడో సంబంధాలువదులుకుని, శారదమ్మ చుట్టూ తిరిగితే, ఆమె చీదరించుకోగా



రాకపోకలు లేవు. ఈ మధ్య చాలావస్తున్నారు. తల్లి మేనత్త కూతురి మొగుడు మంచిహోదాలో ఉన్నవ్యక్తి. తల్లి చెప్పినమీదట ఒకరోజు నాల్గుసంవత్సరాల క్రితం కావచ్చు ఓ రోజు వాళ్ళింటికి వెడితే కంపరంగా చూచాడు. సాయం చెయ్యకపోగా అవమానంగామాట్లాడి పంపాడు. ఆయన కుమారుడే రాజు. అతను వచ్చినపని కూడా తెలుసు. రాజు తరువాత అమ్మాయి. బి. ఎస్సీ. చేసి మూడేళ్లయింది. ఇంకా వివాహము కాలేదు, ఆ అమ్మాయి అంటే అతనికి ద్వేషం లేదు. కాని అంతగా అవమానించి, తోటి మనిషిని, మనిషిగా చూడనివారితో సంబంధం ఊహించలేకపోతున్నాడు.

"రాజు వచ్చాడు వినిపించిందా ?"

"విన్నానమ్మా." అన్నాడు ముక్తసరిగా.

"మామయ్యకి బ్లెడ్ ప్రెషరట. అమ్మాయిని గూర్చే దిగులు పడుతున్నాడట."

"ఊరందరినీ ఓ దార్చే ఓపిక మన కెక్కడిది ?"

"అదేమిట్రా? అంత పొడిగా మాట్లాడుతావు ?"

"కొందరి విషయములో అలాగే మాట్లాడాలమ్మా! వీళ్ళంతా అవకాశవాదులు. వీరు సాయము చేయాలని కాదమ్మా! తమ అసహాయతను కాస్త మృదువుగా చెప్పవచ్చుకదా! 'నా ఇంట్లో ఉద్యోగాలు రాసులు పోసి లేవు' అని నిరసించిన వ్యక్తి ఈ నాడు పిల్లను ఇస్తానంటే యెలా ఉంటుందమ్మా ?"

"నాతో చెప్పలేదేమిట్రా?"

"అప్పుడు నీకు యెన్ని సమస్యలమ్మా? నాన్న ఆరోగ్యం, నా ఉద్యోగము, శ్రీలక్ష్మి పెళ్ళి. ఇంకా బయట వారివి మర్మలు చెప్పి నీ మనసు పాడుచేయలేక పోయాను." అన్నాడు.

"రాజు రాత్రికి వస్తాడు. నువ్వు దుడుకుగా మాట్లాడకు. నే నే జవాబు చెబుతాను."

"నేను ఇష్టం లేకుంటే ఊరుకుంటానుగాని, వారిని అవమానించే స్థితికి పోలేదమ్మా." అని మెల్లగా తన గదిలోకి వెళ్లాడు.

కళ్లు మూసుకుంటే రేణు ఊహాచిత్రం కళ్లముందు కదిలింది. అతడికి తెలుసు- ఆమెను గురించి ఊహించటం యెవరికీ క్షేమము కాదని. మనసు అదుపులో ఉండదు. జీవకళలో మెరిసే కళ్లు మరచిపోవటం మామూలు మాటలా? ఆనందమైనక్షణాల ఆయుష్షు అత్యల్పమని తెలిసి ఉంటే మరి కొన్ని గంటలు రేణుతో గడిపేవాడు. రేణును గూర్చి రక రకాలుగా వింటున్నాడు. ఏది నిజమో తేల్చుకోలేకపోతున్నాడు. ఆప్యాయంగా భుజం తడుముకున్నాడు. రేణుస్పర్శ గిలిగింతలు పెట్టినట్టే ఉంటుంది. మెల్లగా కళ్ళు మూతలుపడ్డాయి.



# 29

వాసు వట్టి చేతులతోనే క్లబ్బు డాన్సర్ 'రీమ' ఇల్లు చేరాడు. అతని గోడు వినిపించుకునేస్థితిలోలేడు తండ్రి. పీకలవరకు త్రాగి ఒంటిగా పేకాట ఆడుతూ కూర్చుంటాడు. తల్లిని చూడటానికి సుశీల అనుమతి ఇవ్వలేదు. ఒక్క పైసా ఇవ్వనని కచ్చితంగా చెప్పేసింది.

రీమకు ఏ వేవో కోర్కెలుంటాయి మరి. రీమకే కాదు, ఆ మెలా వ్యాపారంచేసే స్త్రీలకంతా అలాంటి అవసరా లుంటాయి. అతనితో తిరిగిన స్త్రీలకు అందరకూ ఇలాంటి అవసరాలే ఉంటాయి. కొందరు కోర్కెలు తీరక, క్లబ్బు పేరుతో మొగవారిని ఆకర్షించాలని వస్తారు. కొందరు బాగా డబ్బున్న వితంతువులో, వృద్ధభర్తతో బాధ పడలేకనో వస్తారు. అన్నిరకాల స్త్రీలతో స్నేహము చేశాడు వాసు. రీమ అందరికీ భిన్నంగా, అందంగా, యవ్వనంలో ఉన్నది. మెల్లగా ఆమె ఇంటి తలుపులు తోసి లోపలికి అడుగు పెట్టాడు. ఆమె అక్క స్వెటర్ అల్లుతూ కూర్చుంది.

"ఓ...వచ్చినవా వాసుజీ!. ఈ రోజు...ఈ ఫ్లాట్ కి అద్దె కట్టవలె...." అన్నది. వాసుగుండెలో రాయి పడింది.

ఆ ప్లాటు అద్దె మూడువందల రూపాయలు. తన దగ్గర మూడు రూపాయలు లేవు.

"అట్ల నిలబడితి రేం.... బైరో—" అన్నది.

"హల్లో డార్లింగ్!" గదిలోంచి ఇవతలకి వచ్చిన రీమ హఠాత్తుగా వాసు మెడకు చేతులు వేసింది.

"హల్లో..." ఆమెను నడిపించుకుంటూ గదిలోకి వెళ్ళాడు వాసు.

"రీమా! మీ అక్కతో చెప్పు. నేను మళ్లీ ఉత్త చేతులతో వచ్చాను." అన్నాడు సిగ్గుపడుతూ.

"పరవాలేదు.... వ్హాట్! నీకు జ్వరం వచ్చినట్టుంది."

"వారంలో నాల్గు రోజులు జ్వరం వస్తుంది...." అన్నాడు దిగులుగా.

"మరి డాక్టరుకు చూపించు డార్లింగ్." అన్నది అతనికి దూరం జరుగుతూ. నా దగ్గర డబ్బు లేదని యెలా చెబుతాడు!

ఫోన్ మ్రోగింది. రీమ వెళ్లి ఒకనిమిషం మాట్లాడివచ్చింది.

"వాసూ! నేను రెండు గంటలలో వచ్చేస్తాను. యు లైడౌన్ మై బాయ్! ఓల్డ్ ఫాక్స్ రామన్ పిలిచాడు." అతని ముందే డ్రెస్సు మార్చుకుని వెళ్లిపోయింది రీమ.



దిండ్లకు చేరబడి కళ్ళు మూసుకున్నాడు. రేణువు చేరా అంటే, సత్యం యెత్తి నడిచిన దృశ్యం గుర్తుకురావటం ఆమెకు దూరం వెళ్ళటం జరిగింది. రీమ తనను అక్కడుంచే ధనికుడయిన రామన్ దగ్గరకు వెళ్ళింది. ఇలా చాలా సార్లు చాలా మంది దగ్గరకు వెళ్ళింది. ఆమె వెడుతున్నా ఆపడేం? ఆ యెంగిలినే అమృతంలా భావిస్తాడేం? జవాబు దొరక లేదు. ఆకలిగాకూడా ఉంది. అలాగే కళ్ళు మూసుకుని పడుకుంటే, బయటినుండి క్రమఅక్క గొంతు మాత్రం వినిపించి, ఈ స్థలం నీకు శాశ్వతం కాదని హెచ్చరించినట్టు అయింది.

పన్నెండుదాటాక వచ్చిందిరీమ, స్నానము చేసి గదిలోకి వచ్చింది.

"వాసూ! భోజనం చేశావా?"

"ఊఁ!" అన్నాడు అభిమానంగా. రీమ యెన్ని విధాలుగా ప్రయత్నించినా ఆ రాత్రి జడుడిగా ఉండిపోయాడు. మర్నాడు లేవలేకపోయాడు.

"వాసూ!" రీమకేక విని ఏదో ప్రమాదం జరిగిందని అనుకున్నాడు.

"ఏమి జరిగింది డార్లింగ్?"

రీమ జవాబుచెప్పక అతనిముఖం, చేతులు, అనాచ్ఛాదితంగా ఉన్న పొట్ట చూచింది పరీక్షగా.

"ఏమిటిది రీమా ?"

"వాసూ! నీ శరీరంమీద ఆ మచ్చలేమిటి?"

"నాకు తెలియదు. నాకు మందులు రోజూ వాడే అలవాటుండేది. కొన్నాళ్ళుగా మొండిగా తిరుగుతున్నాను. మరి పొచెస్ లేచాయి. శరీరంలో వేడి యెక్కువగా ఉన్నట్టు ఉంది."

"నీకెలా తెలుసు?" అనుమానంగా అడిగింది.

"మూత్రం సరిగ్గా పాస్ చెయ్యలేకపోతున్నాను."

రీమ బొమ్మలు ముడిపడ్డాయి. ఆమెకు యెంతో మందితో సంబంధబాంధవ్యా లుంటాయి. అందుకే సుఖ వ్యాధులనుగూర్చి చదువుతుంటుంది.

"వాసూ! నువ్వు త్వరగావెళ్ళి డాక్టర్ ఔరంగాబాద్ కరేను కలుసుకో" అన్నది.

"మా అత్త ఉంది. ఆమె డాక్టరే."

"నేను చెప్పింది విను, ప్లీజ్!"

స్నానం అయ్యాక డాక్టర్ దగ్గరకు వెళ్ళాడు. అతను చెప్పింది విని తెల్లబోయాడు–సుఖవ్యాధిట.

"బాగా ముదిరాకవచ్చావు మిస్టర్. ఇదిగో ప్రిస్కిప్షన్. మిస్. సుశీల ఇంజక్షన్లు ఇస్తుంది. తీసుకో" అతను కాగితం చేతిలో పెట్టాడు.



"మీ కంసల్టేషన్ ఫీజు యెంత డాక్టర్?"

"డోంట్ వర్రీ. రీమ తన బిల్లులో వ్రాయమంది." అన్నాడు. రీమలో ఇంత మంచితనం ఉందా! నీరసంగా ఇల్లు చేరాడు. ఆమె లేదు ఇంట్లో. అక్కకూడా ఏం అనలేదు. పనిమనిషి భోజనము వడ్డించి వెళ్ళిపోయింది.

రాత్రి పదిదాటాక వచ్చింది రీమ. భోజనాలు అయ్యాక, అతని మంచానికి దగ్గరగా స్టూల్ లాక్కుని కూర్చుంది.

"వాసూ! నేనోమాట చెబుతాను వింటావా ?"

"ఏమిటి రీమా ?"

"నువ్వు ....నువ్వు..." చెప్పలేకపోయింది.

"నాకు తెలుసు రీమా, నువ్వు ఏం చెప్పాలని ... అనుకుంటున్నావో. నీలో మానవత్వం, మంచితనము చావలేదు [illegible] చెయ్యటంలేదు, అవునా?" వేదాంతిలా [illegible]

"వాసూ! మేము డబ్బుకు శరీరాలు అమ్మినా, మనసుండిగా. అదికాక నిన్నెప్పుడూ కస్టమర్‌లా చూడలేదు."

"నాకు తెలుసు, రీమా!"

"మేము మా దగ్గరికి వచ్చేవారిదగ్గర డబ్బు లాగుతాము. యెందుకో తెలుసా? మాకు వేరే జీవనోపాధిలేదు గనుక. ఒకసారి ఈ బురదగుంటలో దిగిన మేము పైకిలేస్తా

R. BOOK CENTRE D.No. 31 52 HUDA BOOK NO ..... CHANDA NAGAR, HYD.

మన్నా చేయూత దొరకదు. దొరికినా మాకు చేయూత యిచ్చినవారే బురదలో దిగాల్సివస్తుంది. విప్లవం భావాల్లో ఆలోచనలలో రావాలి. రాతలలో, సినిమాల్లో కాదు" అన్నది నిట్టూరుస్తూ.

"మీకు బాధలున్నాయా రీమా ?"

"వాసూ!" నవ్వింది పేలవంగా. "మాకు యెన్ని రకాల బాధలు. ఆరోగ్యం కాపాడుకోవాలి. ఆడి, పాడి అందరినీ ఆకర్షించటానికి ఆకారము కాపాడుకోవాలి. ఈ యవ్వనము, ఆకర్షణ తగ్గినాక జీవించటానికి డబ్బు జాగ్రత్త చేసుకోవాలి. శరీరము నొప్పిగావున్నా, మనసు పుండుగా ఉన్నా మేము నవ్వాలి. వాసూ... నవ్వాలి" రీమాకళ్ళు నిండుకున్నాయి.

"క్షమించు రీమా! నీ మనసు నొప్పించాను. రేపు ఉదయము వెళ్ళిపోతాను."

"నన్ను అపార్థం చేసుకోవుగా?"

"లేదు. వెళ్ళిపడుకో" అతను ప్రక్కకు తిరిగాడు. అతనికళ్ళు వర్షించటానికి సిద్ధంగా ఉన్నాయి. అతని కళ్ళ ముందు ఎన్నో విషయాలు సినిమారీళ్ళలా తిరిగి మాయము ఇయ్యాయి. బలవంతంగా కళ్ళుమూసుకున్నాడు.



ఉదయము సాగనంపుతూ టాక్సీవరకు వచ్చారు రీమా, ఆమె అక్క.

"థాంక్యూ రీమా!"

"స్నేహితుడిగా అప్పుడప్పుడు వచ్చిపో. ఆరోగ్యం కుదుటపడగానే, ఏదయినా ఉద్యోగం చూసుకో."

"మంచిది." అతను టాక్సీ యెక్కాడు, రీమా దగ్గరగా వచ్చి అతడి జేబులో వందరూపాయలు పెట్టింది.

"వద్దు రీమా!"

"మొహమాటపడకు వాసూ! నువ్విచ్చిన డబ్బులో ఉండే యిస్తున్నాను." అన్నది, ఆమెచెయ్యినొక్కి వదిలాడు. కారు కదిలింది.

## 30

"విశాలక్కా! నువ్వు ఇలా బాధపడితే గుండెనొప్పి తగ్గదు." సుశీల విశాలగుండె రాస్తూ కూర్చుంది.

"ఏం చూడాలి గనక! ప్రాణాలు నిలుపుకుని పెంచిన రేణుజీవితం చిన్నాభిన్నం అయిపోయింది" రోదిస్తుంది. వారంరోజులక్రితం కూతుర్ని చూడాలని గోపాలపురము వెళ్ళిన విశాల అక్కడి మూర్తిస్థితి, ఇతరులద్వారా వారి

కుటుంబంగతి వింటూనే గుండెపోటుతో పడిపోయింది. ప్రథమచికిత్సచేసి, నాగయ్య ఎలాగో సుశీలక్లినిక్‌కి చేర్చాడు. అక్కడ ఉన్మత్తురాలయిన శారదను యెముకల గూడులా మిగిలిన కూతుర్నీ చూస్తూనే నేలకూలింది.

సుశీలకు తెలుసు. మరెలాంటి బాధకు తట్టుకోలేదని. రోజూ అరగంట వేదాంతం బోధించటానికి ప్రయత్నిస్తుంది సుశీల. ఆమెకు తలనొప్పిగా ఉంది. ఒకవైపు ప్రపంచముతో సంబంధంలేక తనలోతాను మాట్లాడుకునే వదిన - ఇంకో వైపు బాగుచేయలేనంతగా దిగజారిపోయిన పరిస్థితులు- డబ్బూ, డబ్బూ అంటూ వేధించే మేనల్లుడు- యోగినిలా ఈ విషయాలతో సంబంధం లేనట్టుండే రేణు.

మూడురోజులక్రితం వాసువస్తే విశాలకంటపడనీయలేదు. అతను ఉద్యోగప్రయత్నంలో ఉన్నాడని అబద్ధం ఆడింది.

"అన్నీ సర్దుకుంటాయి. వాసు మారిపోయాడు. అనుక్షణం వాడిబాధ రేణునుగూర్చే. నువ్వేం దిగులుపడకు."

"దిగులుపడినా ఏంచేయలేను." అన్నది కళ్ళుమూసుకుంది. ఆమె మనసంతా పచ్చిపుండులా ఉంది, తనను రేణు పూర్తిగా మోసముచేసింది. రేణు ఉత్తరాలు చూచుకుని ఆనందపడేది. యెప్పుడు రమ్మన్నా రాదని తనే బయలుదేరి



వచ్చింది. రాకున్నా బావుండేది. ఆ భ్రమలోనే బ్రతికేది. ఆమె మౌనంచూచి సుశీల వెళ్ళిపోయింది. విశాలకు కళ్ళ నీళ్ళు ఆపుకోవటం తరంకావటంలేదు.

"అమ్మా!" పళ్ళరసం తీసుకుని వచ్చింది రేణు.

"రేణూ....!" తల్లి దగ్గరగా వెళ్ళింది. "ఏమిటమ్మా, ఈ అవతారం ఏమిటి? ఏవీ మిలమిలాడే ఆ కళ్ళు....నిగనిగలాడే నీ బుగ్గలు... నీ చలాకీతనం ఏమయిందే? నా రేణు అమ్మమాటకోసం అభిమానపడిన నా తల్లి ఏదే...."

"అమ్మా...ఏమిటమ్మా నీ వెర్రి-" ఇంకేమో అనబోయింది. దగ్గుతెర అడ్డుపడింది.

"జలుబుచేసిందా రేణూ!" ఆదుర్దాగా లేవబోయింది.

"కాస్త జ్వరంగా ఉంది. ఇప్పుడే ఆంటీదగ్గర మందు తీసుకుంటాను. నువ్వు ఈ రసం త్రాగు."

"నాకేమయిందే పిచ్చిదానా? పద!" లేచింది విశాల.

"అమ్మా! నువ్వు లేవకూడదు."

"నువ్వు నోరుముయ్యవే పద..." కూతురుచెయ్యిపట్టి సుశీల కన్సల్టింగ్‌రూమ్‌వైపు వెళ్ళారు. వీరిని చూచిన నర్స్ తెల్లబోయింది.

"లోపల పేషెంటు ఉన్నారు."

"ఉంటే... ఉండనీ. ప్రక్కనే కూర్చుంటాం." లోపలికి వెళ్ళి చిరపరిచితమైన కంఠము విని తెల్లబోయారు.

"నన్ను క్షమించు అత్తయ్యా! సుఖవ్యాధు లుంటాయనికూడా నాకు తెలియవు."

"అప్రాచ్యుడా! నోరుముయ్యి. నీ యీ పతనము చూడకూడదనే కాబోలు! తల్లి, తండ్రి చెరోరకంగా ఉన్మత్తులయ్యారు."

"అత్తయ్యా!"

"అత్తయ్యనేరా! బంగారంలాంటి రేణుజీవితంలో నిప్పులుపోశావు. పోనీ, నువ్వు బాగుపడి, బావుకున్నదేముంది? వెళ్ళిపోరా.... వెళ్ళు" సుశీలగొంతు ఏడ్వడానికి సిద్ధమైనట్లు వినిపించింది.

"అత్తయ్యా! తిట్టేకంటె ముందు ఒక్కసారి ఆలోచించ వెందుకు? నేను ఇలా తయారుకావటానికి అమ్మ నాన్నతోపాటు నీ భాగ ముంది."

"నాకు నీ ముఖం చూపించకు... వెళ్ళు." సుశీల తల బాదుకోవటం వినిపించింది.

"రేణూ!" చిగురుటాకులా కంపించిన విశాల మరుక్షణమే నేలగూలింది.



"అమ్మా! అమ్మా!" తల్లిని అటు ఇటు కదిపింది రేణు. రేణుపిలుపు గదిలోవారికి వినిపించిందేమో? ఇద్దరూ బయటికి వచ్చారు.

"ఆంటీ! అమ్మకు మళ్ళీ అటాక్ వచ్చినట్లుంది."

సుశీల అనుమానంగా వంగి విశాలను పరీక్ష చేసింది. ఆమెముఖంలో రంగులు మారాయి. తననే ఆత్రంగా చూస్తున్న రేణును దగ్గరకు తీసుకుంది.

"ధైర్యంగా ఉండు రేణూ!"

"ఆంటీ! అమ్మకు.... అమ్మ..."

"అమ్మ మనల్ని విడిచిపెట్టి వెళ్ళిపోయింది."

"కాదు, నిమిషంక్రితమే నన్ను పిలిచింది" సుశీలను వదిలించి, తల్లిని కదిపింది రేణు.

"రేణూ!" సుశీలగొంతు పూడుకుపోయింది. రేణు స్పృహతప్పినట్లు తల్లి శవముమీద పడిపోయింది.

# 31

ఇంట్లో యెటుచూసినా నిశ్శబ్దమే. రేణుకు పిచ్చి యెత్తినట్లుంది, ఒకమూల కూర్చుని శారదమ్మ తనలోతాను మాట్లాడుకుంటుంది-

"ఈ ఏడు పంట బాగాలేదు. వ్యాపారము బాగా లేదు. ఏమిటో గమ్మత్తు. వాసు శ్రద్ధగా ఐ. ఏ. ఎస్. కు చదువుతున్నాడు. ఆఁ! వచ్చేస్తున్నాడు. సుశీ! కాస్త నీ అల్లుడిని చూడనమ్మా....ఏమిటి? మా కోడలు అంకమై నదా! మరేనమ్మా!" ఆ ధోరణి చూడలేక కాసేపు పేక ఆడుదామని ప్రక్కగదిలోకి వెళ్ళింది. కుర్చీలో కూర్చుని బల్లపై ఒరిగి గురకలువేస్తున్నాడు మూర్తి. అతని ముందు పేకముక్కలు, సిగరెట్ పీకలు, నాటుసారాసీసాలు ఉన్నాయి.

"మామయ్యా!"

జవాబుగా గురక వినిపించింది. అది చూస్తుంటే అతను యెంతో కాలంగా కదలక నిదురపోతున్నాడేమోఅని పిస్తుంది. అది వినలేనట్టు పరిగెత్తినట్టు బయటికి వచ్చింది. నెమ్మదిగా సుశీలగదిలోకి వెళ్ళింది. గుమ్మములోనే ఆగి పోవాల్సివచ్చింది. ఆమె మేనల్లుడికి ఇంజక్షన్ యిస్తుంది. మెల్లగా వెనుతిరిగింది. ఆమెమనసు అశాంతిగా ఆవేదనగా ఉంది.

"ఆనంద్ మామయ్య వెంట వెళ్ళిపోవాల్సింది. అతను రమ్మంటే తనే రానంది- అనుకుంటూ బయటికి నడిచింది. ఆమెకు మిగతావిషయాలేం గుర్తులేవు. తల్లి పెద్దదినము నాడు వినిపించిన మధురగంభీరకంఠము ఒక్కటే గుర్తుంది.



"నేనిప్పుడు శాంతినగర్ కాలనీలో ఇల్లుకొన్నాను." అప్రసక్తంతా చెప్పాడు మూర్తికి. ఆ వ్యక్తే, ఆ కంఠమే బలంగా ఆకర్షించసాగింది.

రిక్షాదిగి తలుపు తట్టింది. 'ఎవరూ?' అన్నమాటతోనే లైటు వెలిగింది. తరువాత కొన్నిక్షణాలకు తలుపులు తెరుచుకున్నాయి. తలుపుతీసినవ్యక్తిని రేణు, రేణును అతడు అలాగే తైమరచిపోయినట్టు చూసుకోసాగేరు.

"అమ్మా...కిరాయి...." రిక్షావాడు గంట వాయించాడు. సత్యం ముందు తేరుకుని, లోపలికివెళ్ళి డబ్బులు తెచ్చి రిక్షావాడికి ఇచ్చిపంపాడు. అతనికి ఆశ్చర్యంగావుంది. దాదాపు రాత్రిపదిగంటలప్పుడు రేణు ఒంటరిగా రావటం యెందుకు?

"లోపలికి రా రేణూ!" దారి వదిలాడు.

"సత్యం! ఒక్కసారివస్తే వెళ్ళేప్రసక్తి ఉండదు. బాగా అలోచించుకో" అన్నది.

"రేణూ! నువ్విలా బయట నిలబడటం అన్యాయం. పద...." అన్నాడు.

"చెయ్యిపట్టి లోపలికి తీసుకునివెడితే అపవిత్రుడవంటు పోతావా?" .

సత్యం విశాలమ్మ పెద్దదినమునాడు సుశీలమ్మ

ద్వారానే రేణు విషయము విన్నాడు. అందుకే ఏ సంకో
చము లేకుండా ఆమెను చటుక్కున యెత్తుకుని, ఒకచేత్తో
బలంగా గుండెల కదుముకుని, రెండోచేత్తో తలుపు వేశాడు.
ఆమెను అలాగే తీసుకువెళ్ళి సోఫాలో పడుకోబెట్టాడు.

సత్యం మెడచుట్టూ వేసిన చేయి తీయలేదు.

"సత్యం! కాసేపు ఇలా కూర్చో" అన్నది అస్ప
ష్టంగా.

"నేను యెక్కడికీ వెళ్ళను" ఆమెను జరిపి కూర్చు
న్నాడు. రేణు ఉన్నట్టుండి చటుక్కున లేచింది.

"ఏమిటి రేణూ!"

"మీ అమ్మా, వాళ్ళు ఏమనుకుంటారు ?"

"ఇంట్లో యెవరూ లేరు. అమ్మా, నాన్నా విజయను
అత్తవారింట్లో వదలటానికి వెళ్లారు. విజయకు బాబు పుట్టాడు.
తెలుసా ?"

"అదృష్టవంతురాలు" అన్నది రేణు. సత్యం రేణు
ముఖం రెండు చేతులమధ్యకు తీసుకున్నాడు. ఎందుకో అతని
కళ్ళు నీటితో నిండిపోయాయి.

"ఏడుస్తున్నావా సత్తూ ?"



"రేణూ! మిలమిలలాడే ఆ కళ్ళు ఏమయ్యాయి ?
నిగనిగలాడే బుగ్గలు నా రేణువి...."

"అరే....మరణించేకంటె ముందు అమ్మకూడా
ఇలాగే అంది సత్యం!" రేణు నవ్వింది. ఆవేశంగా, ఆప్యా
యంగా, అనురాగంగా, అపురూపంగా ఆమెను హృదయా
నికి హత్తుకున్నాడు. అతని చేతులకు ఆమె యెముకలు కఱ్ఱల్లా
తగిలాయి.

"రేణూ!"

"సత్యం! అన్నిబంధాలు తెంపుకుని వచ్చేశాను....
కాదు, బంధాలన్నీ తెగిపోయాయి-అమ్మ మరణంతో. నాకు
నీ దగ్గరతప్ప మరెక్కడా చోటు లేదనిపించింది.
అందుకే వచ్చేశాను" అన్నది అతని హృదయముపై నిశ్చిం
తగా తలవాలుస్తూ.

"సత్తూ...సత్తూ!" పలవరింతలా పిలిచింది.

"చెప్పు రేణూ!" పలుచబడిపోయిన ఆమె జుట్టు
నిమురుతూ అడిగాడు.

"ఈ చుట్టుప్రక్కల యెవరికయినా ఫోన్ ఉందా?"

"యెందుకు మనింట్లోనే ఉంది. డ్రాయింగ్ రూమ్‌లో
అయితే అందరికీ డిస్టర్బ అవుతుందని, పడకగదిలో
పెట్టాను."

"ఒక్కసారి సుశీల ఆంటీకి ఫోన్ చెయ్యి, నేను ఇక్కడకు వచ్చేసినట్టు."

"అలాగే" ఆమె చేతులు విడిపించుకుని పడకగదిలోకి వెళ్ళి అయిదునిమిషా లనంతరము, తిరిగివచ్చాడు సత్యం. "నీ ముఖం అలా అయిందేమిటి? ఆంటీ అవమానకరంగా మాట్లాడిందా?"

"ఛ ! అలాంటిదేం లేదు. ఆ యింటిపరిస్థితి తలుచుకుంటే బాధగా ఉంది. నువ్వు భోజనము చెయ్యలేదట" అతను వంటింటివైపు వెళ్లాడు. కండ్లలో ఊరిననీరు ఒత్తుకున్నాడు. బ్రెడ్డు, వెన్న, పాలు తీసుకువచ్చాడు. రేణు వాటిని తీసుకుంది.

"చాలారోజుల తరువాత నిశ్చింతగా తింటున్నాను సత్యం!" అన్నది నవ్వుతూ. ఆమె ఆశించిన రియాక్షన్ కనిపించలేదు.

"సత్తూ! మీ ఊళ్ళో బావులున్నాయా? ఈతకొట్టాలనివుంది. మరిచేపోయాను. మీ అమ్మగారు బాధపడతారేమో?"

"అమ్మ మనసు నాల్గురోజులుపోతేకాని అర్థంకాదు" ఇలాగే సంభాషణ సాగింది. సత్యం హృదయపూర్వకంగా



మాట్లాడలేకపోయాడు. రేణు హృదయము చివుక్కుమంది. యెంతయినా మొగవాడే! తనను అంగీకరించటానికి సందేహిస్తున్నా డనుకుంది.

"నీకు అనుమానంగా ఉన్నట్టుంది. సత్యం నువ్వు మొగాడివి. పవిత్రతనే కోరుకుంటావు. ఒక్క విషయము. నేను... నేను...." ఆమెకంట నీరూరింది.

"రేణూ!" నిగ్రహించుకోలేనట్టు ఆమెను దగ్గరకు లాక్కున్నాడు. మరింత దగ్గరగా హత్తుకున్నాడు. అతనికళ్లు ఆమెతలపై వర్షిస్తున్నాయి. అలాగే కాలం మరిచిపోయి కూర్చుండిపోయారిద్దరూ. రేణు హృదయమంతా తేలికగా, ఇన్నాళ్ళుగా మనసులో పేరుకుపోయిన అశాంతి కరిగిపోయినట్టు అన్పించసాగింది. నిశ్చింతగా కళ్ళుమూసుకుంది.

వారంరోజులు విరామములేకుండా హాస్పత్రుల వెంట తిరిగాడు సత్యం రేణును తీసుకుని. తనకున్న పరపతికి సుశీల సహాయము జోడించి రేణుకు అనంతగిరి శానిటోరియమ్‌లో బెడ్ సంపాదించాడు. ఆ రోజు బయలుదేరి వెళ్లాలి. రేణు మాత్రం ప్రాణంలేని బొమ్మలా, స్తబ్ధురాలిగా కూర్చుండిపోయింది. ఏర్పాట్లన్నీ సత్యమే చేశాడు.

"రేణూ!"

"ఊఁ!" అన్నది బయటకు చూస్తూ.

"నువ్వు ఇలావుంటే జబ్బు నయముకావటానికి చాలా సమయము పడుతుంది. ఏదీ నాకోసం ఉత్సాహంగాఉండు" అన్నాడు, ఆమె ప్రక్కన కూర్చుంటూ.

"అలాగే-" నవ్వింది. ఆ నవ్వులో జీవం, ఉత్సాహము ఏమాత్రము లేవు.

"ప్లీజ్! రేణూ! నాకోసం నువ్వు త్వరగా నయము చేసుకోవాలి. వారం, వారం అమ్మా, నేను పిక్‌నిక్‌కువచ్చినట్లు వచ్చి నీదగ్గరుంటాము. అనంతగిరి చూచావా యెప్పుడయినా?"

"లేదు."

"అక్కడి ప్రదేశం అందం చూచితీరాలి. అక్కడ కూర్చుని గంటలు గంటలు గడిపేయవచ్చు" వర్ణిస్తున్నాడు. అతనిది నటన అని, తనను ఉల్లాసపరచడానికే అలా అంటున్నాడని రేణుకు తెలుసు. ఆ మాత్రం తనకొరకు చేయగలిగే ఆత్మీయులున్నప్పుడు, తను వారిని ఉత్సాహపరచాలి. జీవితంలో ఇంతవరకు సాధించింది ఏమిటన్నది జవాబులేని ప్రశ్న. 'ఒకరికొరకు నటించడం ఆత్మవంచన అంటారు- ఆధునికులు. ఒకరికోసం మరొకరు చేసే చిన్న చిన్న త్యాగాలలో ఆనందము వారికి తెలియదు. జీవితముపై సమగ్ర దృష్టిలేదు' అనుకుంది.



"ఏమిటీ రేణూ! ఆలోచిస్తున్నావ్?"

"ఏంలేదు. నాకు శానిటోరియమ్‌కు వెళ్ళేముందు ఏదయినా పిక్చర్ చూడాలని ఉంది."

"గుడ్! అలా ఉండాలి. కొన్నిసార్లు నాకు ఏం తోచదు. అలాంటప్పుడు చెబుతూవుండాలి" ఉత్సాహంగా ఆమె చెయ్యి నొక్కాడు.

"నువ్వు తయారవ్వమరి" అని తను బాత్‌రూమ్ వైపు వెళ్లాడు.

అతను తలుపువేసుకోగానే ప్రాణంలేనట్లు గోడకు చేరబడి కళ్ళుఒత్తుకుంది. టి. బి. ఈ కాలంలో ప్రమాదమయిన జబ్బేంకాదు, కాని రేణుకు తన అదృష్టంపై విశ్వాసము పూర్తిగా నశించింది.

---